RNI.No. APTEL/2014/57702
Estd.: 2000
www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం

Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal




సంపుటి : 11 | సంచిక : 273 | గుంటూరు | శనివారం, మార్చి 29, 2025 | VOODAYAM Telugu Daily | వెల : రూ. 1.00 | పేజీలు : 12



## ప్రపంచం చూపు భారత్ వైపే

ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్రంగా ఏపీని మార్చుతాం

ఏపీ తీసుకొచ్చిన ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శిగా ఉంది

ఐఐటీ మద్రాస్ భాగస్వామ్యంతో ఏపీలో 'క్వాంటమ్ వ్యాలీ'.

సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ఇండియన్స్ ముందుంటారు.

అమెరికా దేశంలోని ధనిక ప్రాంతాల్లో తెలుగు, తమిళులే అధికం

-ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్ కు ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు



**చెన్నై**

ఏపీ రాజధాని అమరావతిలో ఐఐటీ మద్రాస్ సహకారంతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తామని, 1995లో హైదరాబాద్ హైటెక్ సిటీని స్థాపించిన విధంగా ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌ను ఏఐ, డీప్ టెక్నాలజీకి కేంద్ర బిందువుగా మార్చుతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. భారతదేశంలో 65 శాతం మంది ఏఐ వినియోగిస్తున్నారని, ఇది ప్రపంచ సగటు 30 శాతం కన్నా అధికమన్నారు. ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి కొత్త సాంకేతికతలో విద్యార్థులు ముందుండాలని సూచించారు. చెన్నైలోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మద్రాస్‌లో జరిగిన ఆల్ ఇండియా రీసెర్చ్ స్కాలర్స్ సమ్మిట్-2025కు సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు సీఎం సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఎం ప్రసంగించారు. 1991లో వచ్చిన ఆర్థిక సంస్కరణలు దేశ ముఖ చిత్రాన్ని పూర్తిగా మార్చేశాయి. చైనా ఆర్థిక సంస్కరణలతో ప్రపంచంలో రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. బ్రిటిష్ పాలకులు మనం దేశం నుంచి వెళ్తూవెళ్తూ ఇంగ్లీష్ భాషను మనకు వదిలేసి పోయారు. ఏపీలోని కోహినూర్ వజ్రాన్ని కూడా తీసుకెళ్లారు. టెలికాం రంగంలో -

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర



47 మార్కెట్ కమిటీలకు సంబంధించి తెలుగు దేశం పార్టీ శుక్రవారం ఛైర్మన్లను ప్రకటన

47 మార్కెట్ కమిటీలకు గానూ.. సభ్యులతో కలిపి 705 నామినేటెడ్ పదవులు భర్తీ

37 టిడిపి, 8 జనసేన, 2 బీజేపీ కేటాయింపు



## మయన్మార్‌ను కుదిపేసిన భూకంపం

- మయన్మార్‌ను అన్ని విధాలుగా ఆదుకుంటాం : ప్రధాని మోదీ
- భూకంపంపై ప్రధాని మోదీ తీవ్ర దిగ్భ్రాంతి
- మయన్మార్, థాయ్‌లాండ్‌లను భూకంపం కుదిపేసింది
- భూకంపం ధాటికి భవనాలు ఊగాయి
- బహుళజాతి భవనాలు నేల మట్టమయ్యాయి.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

- స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయంపై వైఎస్ జగన్ హర్షం
- ఎల్లప్పుడూ పార్టీకి వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్
- పార్టీ కేడర్ అభినందనలు తెలిపిన వైఎస్ జగన్



**తాడేపల్లి**

స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేసిన ప్రతీ ఒక్కరికీ అభినందనలు తెలియజేశారు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ఈ మేరకు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా అకౌంట్'ఎక్స్' ద్వారా వైఎస్సార్‌సీపీ విజయంపై హర్షం వ్యక్తం చేశారు.'స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు పనిచేయటం హర్షించదగ్గ విషయం. స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో కూటమి పార్టీలకు ఎలాంటి బలం లేకపోయినా.. చంద్రబాబు గారు అదికార అహంకారాన్ని చూపి, పోలీసు యంత్రాంగాన్ని దుర్వినియోగం చేసినా..కేసులు పెట్టినా, ఆస్తులు ధ్వంసం చేస్తామని, బంధువుల ఉద్యోగాలు తీసేస్తామని..జీవనోపాధి దెబ్బతీస్తామని భయపెట్టినా, ఎన్ని ప్రలోభాలు పెట్టినా వాటన్నింటినీ బేఖాతరు చేస్తూ మన పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు

## పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

- నీతి ఆయోగ్ ప్రతినిధి బృందంకు వివరించిన సిఎస్ విజయానంద్
- సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పన
- 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యం
- రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు



**విజయవాడ**

రాష్ట్రంలో ఇంధన రంగంలో తీసుకురానున్న వ్యూహాత్మక రోడ్‌మ్యాప్‌పై నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం శుక్రవారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాలయం లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ తో భేటీ అయింది. ఈసమావేశంలో ముఖ్యంగా ఖర్చు - సమర్థవంతమైన ఇంధన పరివర్తన కోసం వ్యూహాత్మక రోడ్‌మ్యాప్ రూప కల్పనకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. ఈసందర్భంగా సిఎస్ విజయానంద్ మాట్లాడుతూ 2047 నాటికి రాష్ట్రంలో నికర సున్నా లక్ష్యాలను సాధించడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ ప్రతినిధి బృందానికి వివరించారు. ముఖ్యంగా 2024 ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద 160 గిగావాట్ల కు మించి పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని నెలకొల్పేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి పెద్దఎత్తున చర్యలు తీసుకుంటోందని

## కేంద్రం సంచలనం.. ఇక మీ మెసెజ్‌లు అన్నీ చదివేస్తారు

- మీ అకౌంట్ ఖాతాలకు వాట్సప్, ఈ మెయిల్‌తోపాటు టెలిగ్రాఫ్‌ను యాక్సెస్ చేసుకోవచ్చు
- ఆదాయపు పన్ను బిల్లు - 2025ను అనుసరించి ఈ తరహా చర్యలు ఉంటాయి
- క్రిప్టోకరెన్సీ వంటి వర్చువల్ ఆస్తులు విస్మరించబడకుండా చూసుకోవడానికి ఇది సహాయపడుతుంది



# సంపాదకీయం


## న్యాయవ్యవస్థకు తీరని కళంకాలు

న్యాయవ్యవస్థ లోని న్యాయమూర్తులంటే ధర్మరక్షకులు అన్న నమ్మకం ప్రజలకు ఉంటుంది. అయితే కొందరి న్యాయమూర్తుల తీరు వివాదాస్పదం కావడం న్యాయవ్యవస్థకే తీరని అప్రతిష్టలను తెచ్చిపెడుతుంది. ఢిల్లీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్‌వర్మ నివాసంలో జరిగిన అగ్నిప్రమాదంలో కరెన్సీ నోట్ల కట్టలు కాలి ఉన్నాయని వార్తలు రావడం పెద్ద దుమారం రేపుతోంది. సుప్రీం కోర్టు వెబ్‌సైట్‌లో కూడా ఈ వీడియో ఉండడం గమనార్హం. ఇదంతా అబద్ధమని, కొందరు పన్నిన కుట్ర అని సంబంధిత న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మ సంజాయిషీ ఇస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి కొన్ని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నెల 14 వ తేదీ అర్ధరాత్రిన వర్మ నివాసంలో అగ్నిప్రమాదం జరగ్గా కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి 21 వ తేదీ వరకు మీడియా బయటపెట్టే వరకు అధికారికంగా ఎందుకు వెల్లడించలేదో అర్థం కావడం లేదు. పోలీస్ విభాగం, అగ్నిమాపక అధికార యంత్రాంగం దీనిపై ఏం మాట్లాడడం లేదు.అసలు కరెన్సీ కట్టలు కాలిపోవడం గురించి చెప్పకుండా మరేదో కథనాలు వెల్లడిస్తున్నారు. ప్రాథమికంగా విచారణ చేపట్టిన ఢిల్లీ పోలీస్ కమిషనర్ సంజయ్ అరోరా మాత్రం జడ్జి ఇంటి ఆవరణలో సగం కాలిన నోట్లు, ఇతర శిథిలాలను తర్వాత రోజు తొలగిస్తున్న దృశ్యాలను ఆధారాలతో సహా చీఫ్ జస్టిస్ డికె ఉపాధ్యాయకు ఇచ్చిన నివేదికలో పేర్కొన్నారు. జస్టిస్ యశ్వంత్ వర్మపై అంతర్గత విచారణ నిర్వహిస్తున్నామని సుప్రీం కోర్టు మొదట చెప్పింది. తరువాత విధులకు దూరంగా ఆయన ఉంటారని పేర్కొంది. ఆ తరువాత అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేస్తున్నామని ప్రకటించింది. అలహాబాద్ హైకోర్టు బార్ అసోసియేషన్ దీనికి అభ్యంతరం లేవదీస్తోంది. జస్టిస్‌వర్మను తమ కోర్టుకు బదిలీ చేయరాదని ఆందోళన చేస్తోంది. వర్మ నివాసంలో లెక్కలేనన్ని కరెన్సీ నోట్లు బయటపడిన నేపథ్యంలో వర్మ గతంలో ఇచ్చిన తీర్పులన్నీ మరోసారి విచారించాలన్న వాదన ఎక్కువగా తెరమీదకు వస్తోంది. కరెన్సీ కట్టల ఉదంతంపై ఎఫ్ఐఆర్ నమోదు చేసేలా ఢిల్లీ పోలీసులను ఆదేశించాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై ఎలాంటి నేర విచారణ జరపకూడదన్న 1991 నాటి సుప్రీం కోర్టు తీర్పును సవాల్ చేస్తూ అడ్వకేట్ మాథ్యూస్ నెడుంపారా తదితరులు కేసు వేశారు. ఈ తీర్పు న్యాయవ్యవస్థ జవాబుదారీ తనాన్ని ప్రశ్నార్థకం చేస్తోందని వారు పిటిషన్‌లో పేర్కొన్నారు. హైకోర్టు, సుప్రీం కోర్టు న్యాయమూర్తులపై కేసు నమోదుకు సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ముందస్తు అనుమతి కావాలన్న నిబంధనను తొలగించాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. జస్టిస్ వర్మ కరెన్సీ నోట్ల ఉదంతం పార్లమెంట్ ఉభయ సభల్లోనూ ప్రకంపనలు సృష్టించింది. ఈ అంశంపై చర్చించాలని విపక్షాలు పట్టుబట్టాయి. ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రాధానం ఇచ్చే న్యాయవ్యవస్థలో ఇలాంటి అవినీతి ఆరోపణలు ముసురుకోవడం ప్రజలకు ఆందోళన కలిగిస్తోంది, సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తుల్లో 50 శాతం మంది అవినీతిపరులే అని సుప్రీం కోర్టు న్యాయమూర్తి మార్కండేయ కట్జూ గతంలో వ్యాఖ్యానించడం ఈ సందర్భంగా ప్రస్తావించవలసి ఉంది. అలహాబాద్ హైకోర్టులోని న్యాయమూర్తుల్లో అవినీతికి పాల్పడుతున్న వారి వివరాలను బయటపెట్టడానికి ఆయన చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జస్టిస్‌వర్మ కూడా అలహాబాద్ హైకోర్టులో పనిచేసినప్పుడు ఒక ప్రయివేట్ సుగర్ మిల్లు యాజమాన్యంతో కుమ్మక్కయి ఒక ప్రయివేట్ బ్యాంకు రుణాల భాగోతంలో పాలు పంచుకున్నారని ఆరోపణలు 2018 లో వచ్చాయి. ఆనాడు అలహాబాద్ హైకోర్టు కూడా జస్టిస్ వర్మపై విచారణకు పూనుకుంది. ఈ కారణం వల్లనేమో జస్టిస్ వర్మ భాగోతం తెలిసిన అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్‌వర్మను తమ వద్దకు బదిలీ చేయరాదన్న డిమాండ్‌తో ఆందోళన సాగిస్తున్నారు. ఈ సంఘటన తనను ఎంతగానో బాధపెట్టిందని ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్, జగ్‌దీప్ ధన్‌ఖడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అంశంపై చర్చించడానికి పార్టీల ఫ్లోర్‌లీడర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కొలీజియమ్ వ్యవస్థ లోని లోపాలను తీర్చిదిద్దడానికి జాతీయ న్యాయనియామకాల కమిషన్ (ఎన్‌జెఎసి)చట్టాన్ని తిరిగి అమలు లోకి తీసుకురావలసిన అవసరాన్నిప్రస్తావించారు. కార్య నిర్వాహక , న్యాయవ్యవస్థ, శాసనసభలు ఒకదానికొకటి వ్యతిరేకంగా పోటీ పడుతున్నట్టు భావించరాదని సూచించారు. న్యాయమూర్తుల నియామక ప్రక్రియలో కార్యనిర్వాహక వర్గానికి ఎక్కువ ప్రాధాన్యత కల్పించే ఈ చట్టాన్నిపార్లమెంట్ ఉభయ సభలూ 2014 లో దాదాపు ఏకగ్రీవంగా ఆమోదించినా 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది. న్యాయమూర్తుల నియామకంలో బంధుప్రీతి, పక్షపాతం వంటి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున ఎన్‌జెఎసి చట్టాన్ని ఇప్పుడు తెరపైకి తీసుకువస్తున్నారు. 2018 నుంచి గత ఏడేళ్లలో వివిధ హైకోర్టుల్లో నియామకమైన జడ్జీల్లో 78 శాతం ఉన్నత కులాలకు చెందినవారేనని గత వారం పార్లమెంట్ ఒక ప్రశ్నకు సమాధానం చెప్పడం గమనార్హం. న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తి, ప్రతిష్ఠ దెబ్బతినడానికి కొందరు న్యాయమూర్తుల తీరుతెన్నులే కారణమవుతోంది. పదవీ విరమణ తరువాత న్యాయమూర్తులు మరే పదవిని ఆశించరాదని 1958 లోనే లా కమిషన్ సూచించినప్పటికీ ఆ సూచనలు బేఖాతరు అవుతున్నాయి. జస్టిస్ రంజన్ గగోయ్ తన పదవీ విరమణ కాగానే రాజ్యసభ పదవి వరించింది. అలాగే జస్టిస్ అబ్దుల్ నజీర్ పదవీ విరమణ కాగానే గవర్నర్ అయ్యారు.

ఇలాంటి సంఘటనలు జరుగుతుంటే న్యాయవ్యవస్థ పై ప్రజల్లో , న్యాయార్థుల్లో ఎంతవరకు పారదర్శకత, నమ్మకం, గౌరవం కలుగుతుందో ఆలోచించాల్సిందే !

# బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన తొలి సైనికుడు మంగళ్ పాండే





బ్రిటిష్ రాచరిక నిరంకుశ పాలనను, పక్షపాత ధోరణిని, పంటి బిగువున భరిస్తూ, ఎదురించలేక, తలవంచుకుని బానిసలుగా బతుకుతున్న భారతీయుల నిస్సత్తువకు నూతన శక్తిని ప్రసాదించి, ఆలోచనలను స్వేచ్ఛాస్వాతంత్ర్యాల వైపుకు మళ్లించిన స్వేచ్ఛా ప్రియుడు మంగళ్ పాండే. మూడు పదుల వయసు చూడ కుండానే ప్రాణ త్యాగానికి సిద్ధపడి, ఉరి కంబాన్ని ముద్దాడిన యువ కిషోరం పాండే. 1857 నాటికి యావద్భారతాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్న బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించి . ఆ కొసలో సిపాయిల తిరుగుబాటుగా చరిత్ర పుటల్లో నిలిచిన. ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంకు బీజం వేసి, ధిక్కార స్వరాన్ని వినిపించి, సంగ్రామానికి మీసాన్ని మెలితిప్పి, చావు తప్పదని తెలిసి, మొక్కవోని ధైర్య సాహసాలను ప్రదర్శించి, భారత జాతికి మార్గదర్శకునిగా నిలిచిన మేరు నగ ధీరుడు మంగళ్ పాండే. 1857, మార్చి 29... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మరచి పోలేని దినం. ప్రాణాలను పణం గా పెట్టి, బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన తొలి సైనికుడుగా మంగళ్ పాండే చరిత్ర పుటల్లో చేరిన రోజు. బెంగాల్ నేటివ్ ఇన్ ఫాంట్రీ లో ఒక సాధారణ సిపాయిగా పనిచేసిన మంగళ్ పాండే 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటాని నాంది పలికాడు. 1827, జూలై 19న ఉత్తరప్రదేశ్ లోని బలియా జిల్లా నాగ్వ గ్రామంలో జన్మించి, 34 వ బ్రిటిష్ బెటాలియన్ లో పనిచేసిన అతిచిన్న వయస్సు గల బ్రాహ్మణ యువకుడు మంగళ్ పాండే, తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దూషణకు దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు. అలా 1857, మార్చి 29న కలకత్తాలో బ్రిటీష్ సార్జెంట్ పై మంగళ్ పాండే దాడిచేయడంతో సిపాయిల తిరుగుబాటుకు నాంది పలికింది. భారతీయుల్లో బానిసత్వ భావాన్ని పారద్రోలుతూ.. స్వాతంత్ర్య కాంక్షని ఉవ్వెత్తున రగిలించిన తొలి ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటు. అప్పటి వరకు బ్రిటీష్ పాలకుల అజమాయిషీని భరిస్తూ, సామాజిక వివక్ష, లెక్కలేనన్ని అవమానాలు, అంగీకరించలేని స్థాయిలో అసమానతలను సైతం పంటిబిగువన భరిస్తూ వచ్చిన భారతీయ సిపాయిలు.. చివరికి తమ మనోభావాలను దెబ్బతీసేందుకు బ్రిటీషర్లు ప్రయత్నించడంతో తిరగబడ్డారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య పోరాట గతి రీతినే సమూలంగా మార్చేసింది. బ్రిటీష్ పాలకుల పక్షపాతం సిపాయిల్లో తిరుగుబాటు జ్వాల రగిలించింది.

1856లో లార్డ్ కానింగ్ ప్రవేశపెట్టిన జనరల్ బ్రిటీష్ ఎన్‌లిస్ట్‌మెంట్ యాక్ట్ ప్రకారం సిపాయిలు బ్రిటీష్ పాలనలోని ఏ దేశంలోనైనా విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో కొంతమంది హిందువులు ఈ యాక్ట్‌పై నిరసన తెలిపారు. అలాగే 1856లోనే రాయల్ కంపెనీ ఎన్‌ఫీల్డ్ తుపాకుల్ని సైన్యంలోకి ప్రవేశ పెట్టింది. వీటిల్లో వినియోగించే తూటాలను సిపాయిలు నోటితో కొరికి అమర్చాల్సి ఉండేది. కానీ.. ఈ కొరకాల్సిన భాగంలో ఆవు, పంది కొవ్వుని పూశారనే వదంతి అంతటా వ్యాపించింది. దీంతో ఆవును పవిత్రంగా భావించే హిందువులతో పాటు.. పందిని అపవిత్రంగా భావించే ముస్లింలు ఈ తుపాకుల వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫిబ్రవరి 26, 1857న ప్రయోగాత్మకంగా తుపాకుల్ని పరీక్షించాలని బ్రిటీషర్లు ఆదేశించగా.. బారక్‌పూర్‌లోని 19వ దళం సిపాయిలు వ్యతిరేకించారు. దీంతో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.సిపాయిల తిరుగుబాటుఅనంతరం 1857, మార్చి 29న అదే బారక్‌పూర్‌లోని 34వ పటాలానికి చెందిన మంగళ పాండే తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దీంతో అతనిపై దూషణకి దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు. అనంతరం 19, 34 పటాలాలను రద్దు చేశారు. అయితే.. ఈ తిరుగుబాటు దావానంలా దేశం మొత్తం వ్యాపించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో సిపాయిలు ఆ తూటాలను వినియోగించేందుకు నిరాకరించారు. దీంతో వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి.. పదేళ్లు జైలు శిక్ష విధించారు.పాండే తిరుగుబాటు స్ఫూర్తితో.. ఢిల్లీ చేరిన సిపాయిలు భక్తఖాన్ ఆధ్వర్యంలో ఎర్రకోటలో ప్రవేశించి.. బహదూర్ షాని భారతదేశ చక్రవర్తిగా ప్రకటించి ఉద్యమానికి నాయకత్వం వహించమని కోరారు. కాన్పూర్‌లోనూ నానాసాహెబ్ నాయకత్వంలో తిరుగుబాటు ప్రారంభమైంది. కానీ.. సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో ఈ తిరుగుబాటు నీరు గారిపోయింది. బహదూర్ షాని బ్రిటీషర్లు అదుపులోకి తీసుకుని రంగూన్ జైలుకి తరలించడంతో ఉద్యమం గతి తప్పింది. నానాసాహెబ్ నేపాల్ పారిపోయాడు. బ్రిటీషర్లు అప్పట్లో పైచేయి సాధించినా.. ఈ సిపాయిల తిరుగుబాటు మాత్రం స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసిన తొలి పోరాటంగా భారతీయుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. ఆధునిక భారతదేశంలో పాండేను హీరోగా విస్తృతంగా పరిగణిస్తారు. ఆయనను గౌరవించటానికి 1984 సంవత్సరంలో భారత ప్రభుత్వం తపాలా బిళ్ళను జారీ చేసింది. హిందీ చిత్రం 'మంగల్ పాండే: ది రైజింగ్' మరియు 2005 లో 'ది రోటీ తిరుగుబాటు' అనే రంగస్థల నాటకంతో సహా అనేక సినిమాలు మరియు రంగస్థల నాటకాలు అతని జీవితంపై ఆధారపడి ఉన్నాయి.



రామ కిష్టయ్య సంగన భట్ల...

# తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ ప్రతీక

## జమలాపురం కేశవరావు



నిజాం నిరంకుశ పాలనలో బానిసలుగా బతుకుతున్న వారి స్వేచ్ఛకోసం, తమ జీవితాన్ని త్యజించిన వారిలో 'సర్దార్ జమలాపురం కేశవరావు' ముందు వరుసలో నిలుస్తారు.. కట్టెదుట జరుగుతున్న అన్యాయాలకు చూస్తూ, సహిస్తూ ఉండలేక ప్రజల్లో ధైర్య సాహసాలను నూరిపోయడవే ఏకైక లక్ష్యంగా జీవితాంతం ముందుకు సాగారు. హైదరాబాద్ రాజ్యంలో కాంగ్రెస్ పార్టీకి జీవంపోసి, ప్రజా శ్రేయస్సు కోసం సర్వస్వం త్యాగం చేసిన నిబద్ధత కలిగిన నేత, త్యాగశీలి సర్దార్ జమలాపురం కేశవరావు. సత్యాగ్రహిగా, క్విట్ ఇండియా ఉద్యమ కార్యకర్తగా, ఆంధ్రమహాసభ నిర్వాహకుడిగా, గ్రంథాలయోద్యమ నిర్మాతగా, ఆదివాసీ, దళిత జనోద్ధారకుడిగా, పత్రిక స్థాపకుడిగా ఇలా కొన్ని ఎన్నో కార్యకలాపాలు చేపట్టి హైదరాబాద్ రాజ్య ప్రజల్లో చైతన్యాన్ని, ధైర్యాన్ని నింపిన మహోన్నతుడు కేశవరావు. అందుకే ఆయన్ను అందరూ తెలంగాణ 'సర్దార్'గా పిలుచు కుంటారు. తెలంగాణ కేసరిగా, 'దక్కన్ సర్దార్'గా బిరుదులందుకున్న జమలాపురం కేశవరావు తనదైన శైలిలో ఉద్యమాలు నడిపి కాంగ్రెస్‌కు, తెలుగు వారి ముఖ్యంగా తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ఊపిరి పోశారు. దక్కన్ సర్దార్‌గా, ఉక్కు మనిషిగా ప్రజలు పిలుచుకునే కేశవరావు నిజాం సంస్థానంలో తూర్పు భాగాన ఉన్న ఖమ్మం (నాటి వరంగల్ జిల్లా)లోని ఎర్రుపాలెంలో 1908, సెప్టెంబర్ 3న జమలాపురం వెంకట రామారావు, వెంకట నరసమ్మలకు తొలి సంతానంగా జన్మించారు. సంపన్న జమీందారీ వంశంలో పుట్టినా, నాటి దేశ రాజకీయాలు అతనిని తీవ్రంగా కలవర పరచాయి. ఎర్రుపాలెం లో ప్రాథమిక విద్య అనంతరం, హైదరాబాదులోని నిజాం కళాశాలలో ఉన్నత విద్యను అభ్యసించారు. వందేమాతరం గీతాలాపనను నిషేధించినందుకు నిరసనగా, కళాశాల విద్యార్థులను కూడగట్టి, నిరసనోద్యమంలో కాలూనారు. గీతాన్ని ఆలాపించ నివ్వకపోతే తరగతులకు హాజరు కాబోమని హెచ్చరించారు. దీంతో చివరకు నిజాం పాలకవర్గం నిషేధాన్ని ఎత్తివేయక తప్పలేదు. ఈఘటన తర్వాత కేశవరావు ఆలోచనా పరిధి మరింత విస్తృతం అయింది. నిజాం పాలనలో కొనసాగుతున్న వెట్టి చాకిరితో అష్టకష్టాలకు గురవుతున్న ప్రజలను చూసిన కేశవరావు చలించి పోయారు. ప్రజలను విముక్తం చేయడానికి తెలంగాణ జిల్లాల్లో...ముఖ్యంగా వరంగల్, కరీంనగర్ జిల్లాల్లో కేశవరావు కాలినడకన విస్తృతంగా పర్యటించారు. ఆ క్రమంలోనే భారత స్వాతంత్ర్యోద్యమం పట్ల, గాంధీ సిద్ధాంతాల పట్ల కేశవరావు ఆకర్షితుడయ్యారు. 1923లో రాజమండ్రిలో మొదటిసారి మహాత్మా గాంధీ ఉపన్యాసాన్ని విన్న కేశవరావు, 1930లో విజయవాడలో జరిగిన సభలో గాంధీ పరిచయంతో మరింత ఉత్తేజితుడైనాడు. ఆంధ్రపితామహుడుగా మాడపాటి హనుమంతరావు ప్రారంభించిన గ్రంథాలయ ఉద్యమంను తెలంగాణలోని ప్రతి పల్లెలోనూ ప్రచారం గావించారు. వయోజన విద్యకై రాత్రి పాఠశాలలు నడపడంలో కేశవరావు కృషి చేశారు. అణగారిన వర్గాల్లో చైతన్యాన్ని నింపడానికి ప్రత్యేక శ్రద్ధను కనపరిచేవారు. 1938లో దీపావళి సందర్భంగా ఆవిర్భవించిన 'హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్' స్థాపనలో కేశవరావు కీలకపాత్ర వహించి, దానికి మొదటి అధ్యక్షుడయ్యారు. 1938 సెప్టెంబర్ 24 మధ్యాహ్నం మధిరలో గోవిందరావు నానక్, జనార్దనరావు దేశాయ్, రావి నారాయణరెడ్డిలతో కలిసి సత్యాగ్రహ దీక్షకు కేశవరావు సిద్ధమయ్యాడు. ఎట్టి పరిస్థితుల్లో సర్దార్‌ను దీక్ష చేయనివ్వొద్దని నిజాం ప్రభుత్వం అనుమతి నివ్వలేదు. మధిరలో అడుగడుగునా పోలీసులను మొహరించింది. అయినా భారీ సంఖ్యలో ప్రజలు దీక్ష వేదిక దగ్గరకు చేరుకున్నారు. అప్పుడే ఎవరూ ఊహించని విధంగా రైతు వేషంలో దీక్ష వేదిక దగ్గరకు వచ్చాడు కేశవరావు. వెంటనే మహాత్మాగాంధీకి జై, హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ జై అని దిక్కులు పెక్కటిల్లేలా నినాదించారు. అరెస్టు చేసి నిషేధాన్ని ఉల్లఘించి సత్యగ్రహ దీక్ష చేశారంటూ కేశవరావుకు 18 నెలలు జైలు శిక్ష విధించారు. వరంగల్ జైలులో ఎనిమిది నెలల శిక్షను అనుభవించిన తర్వాత కేశవరావుతో సహా రాజకీయ ఖైదీలందరినీ నిజామాబాద్ జైలుకు తరలించారు. జైలు నుంచి విడుదలయ్యాక కూడా అదే పోరాట పంథాను కేశవరావు కొనసాగించారు. అంటరానితనం నిర్మూలించేందుకు, ఆదివాసీల అభివృద్ధికి కూడా ఉద్యమం చేశారు. 1942లో కాంగ్రెస్ పిలుపు మేరకు 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని తెలంగాణలో ఊరూరా ప్రచారం చేసే బాధ్యత వహించారు. 1946లో మెదక్ జిల్లా కందిలో కేశవరావు అధ్యక్షతన జరిగిన 13వ ఆంధ్ర మహాసభ సందర్భంగా నిర్వహించిన బ్రహ్మాండమైన ఊరేగింపు అందరినీ ఆకట్టుకుంది. 1947 ఆగస్టు 7న మధిరలో స్టేట్ కాంగ్రెస్ చేపట్టిన సత్యాగ్రహం మరువలేనిది. దానికి బాధ్యుడైన కేశవరావుకు ప్రభుత్వం రెండు సంవత్సరాలు కారాగార శిక్ష విధించింది. యావత్ భారత దేశం స్వేచ్ఛా వాయువులు పీల్చు కోవడానికి ఉవ్విళ్లూరుతున్న సందర్భంలో కేశవరావు వంటి నాయకులు నిర్బంధానికి గురికావడం ఒక విషాదం. నిజాం సంస్థానం భారత దేశములో విలీనమైన తరువాత, 1952లో కేశవరావు రాజ్యసభకు ఎన్నికయ్యారు. హైదరాబాద్‌పై పోలీసు చర్య అనంతరం రాష్ట్రంలో జరుగుతున్న అకృత్యాలను తీవ్రంగా నిరసించిన మొట్టమొదటి కాంగ్రెస్ వ్యక్తి కేశవరావు. అప్పటి మిలిటరీ అధికారి నంజప్పను నిలదీసిన నిజమైన ప్రజానాయకుడు సర్దార్. కాంగ్రెస్ పార్టీలో ఉండి జాగీర్దార్లను, జమిందార్లను విమర్శించమంటే ఆనాడు నిజంగా ఒక సాహసమే. నంజప్ప నేతృత్వంలో మిలిటరీ వారు కమ్యూనిస్టుల ఏరివేత పేరిట జరిగిన హింసా కాండను, ముస్లిముల ఊచకోతను కేశవరావు ఖండించారు. ప్రజల పక్షాన నిలిచారు. "మనం ఏ ప్రభుత్వాన్ని అయినా సరే అది రాష్ట్ర, జాతీయ ప్రభుత్వం, కాంగ్రెసు ప్రభుత్వం అయినా, కాంగ్రెసు కాని ప్రభుత్వం అయినా అమాయక ప్రజలపై అత్యాచారాలు జరపడాన్ని సహించబోము. నంజప్ప మన ప్రభుత్వంలో ఒక అధికారి మాత్రమే. యింకా స్పష్టంగా చెప్పాలంటే ఆయన మన ప్రజలకు సేవకుడు. ఆయన యధేచ్ఛగా ప్రవర్తించడానికి, మేము అనుమతించడానికి సిద్ధముగా లేము. ఆయన చేస్తున్న అకృత్యాలు నిజాం తొత్తులైన జాగీర్దార్లను, నాజీ హిట్లరును తలదన్నిన నిజాంను మరిపిస్తున్నది. నంజప్ప తెలంగాణ రక్షకుడిగా కాక, భక్షకుడిగా వచ్చినట్లు అనిపిస్తున్నది." అని డోర్నకల్లులో జరిగిన సభలో కేశవరావు ఎలుగెత్తి చాటారు. సర్దార్ కేశవరావు భాషారాష్ట్ర సిద్ధాంతానికి పూర్తిగా వ్యతిరేకి. తెలంగాణ అస్తిత్వాన్ని స్థిరీకరించాలని కోరుకున్నారు. కన్నడ, మరాఠీ భాషా ప్రాంతాలతో కలిసి పోయిన హైదరాబాద్ రాష్ట్రం అలాగే ఉండాలని వాంచించారు. అలాగే జమిందారి, జాగిర్దారీ వ్యవస్థలతో అతలాకుతలమైన తెలంగాణను విశాలాంధ్రలో కలిపినట్లయితే ఏమాత్రం మేలు జరగదని నొక్కి చెప్పారు. విద్యాపరంగా, సామాజిక, ఆర్థిక రంగాల్లో తెలంగాణను అభివృద్ధి చేయకుండా విశాలాంధ్ర ఏర్పాటు వల్ల స్థానికులపై స్థానికేతరుల అజమాయిషీ ఆరంభ మవుతుందని ముందుగానే ఊహించిన అనుభవశాలి ఆయన. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ సభలు, సమావేశాలు జరిగినపుడు ఒక సామాన్య కార్యకర్త మాదిరిగా పందిళ్ళు వేయడానికి, కర్రలు కూడా నాటి నిరాడంబరతకు, పార్టీ పట్ల అంకితభావంకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచి, అంతలా పార్టీకి సేవ చేసిన ఆయనకు కాంగ్రెస్ అంతర్గత రాజకీయాల మూలంగా రావాల్సినంత పేరు,

దొరకాల్సిన గౌరవం రాలేదు. చేపట్టిన ప్రతి ఉద్యమం లోనూ విజయాల్ని సాధించిన ఆయన స్వాతంత్ర్యానంతర కాలంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయనకు ద్రోహం చేశారు. ఆయన ఎదుగుదలను అడ్డుకున్నారు. ఎన్నికల్లో ఓటమి చెందేలా పరిస్థితులు కల్పించారు. జైలు జీవితం, ఉద్యమ సమయంలో భోజనం లేకపోవడం, పార్టీలోని నాయకులు చేసిన మోసం, కలగలిసి తీవ్ర మానసిక ఒత్తిడికి గురి అయిన కేశవరావు1953, మార్చి 29న తన 46వ ఏట మరణించారు.

# అంపశయ్యపై తెలంగాణ తెలుగుదేశం...

## కొన ఊపిరితో కొట్టుమిట్టడుతున్న వైనం

తెలుగుదేశం పార్టీ (టీడీపీ) తెలుగు నేలపైనే కాదు, భారతదేశ రాజకీయ చరిత్ర లోనే ప్రత్యేకత సంతరించు కుంది. దేశంలోని ఏ ప్రాంతీయ పార్టీకి లేని ఎన్నో ప్రత్యేకతలు తెలుగుదేశంకు సొంతం. నట సార్వభౌముని రాజకీయ రంగ ప్రవేశంతో, ఒకనాడు తెలుగు సీమను ఏకఛత్రాధి పత్యంగా ఏలిన తెలుగు దేశం పార్టీ, 43 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో అనూహ్య ఆటుపోట్లు ఎదుర్కొని, విభక్త ఆంధ్రావనిలో తెలంగాణలో నేడు కరుడుగట్టి కునికి పోవడానికి సిద్ధమైంది. 1978లో ఆంధ్ర ప్రదేశ్లో అధికారానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటల వల్ల తరచూ ఐదు సంవత్స రాల కాలంలో నలుగురు ముఖ్య మంత్రులు మారారు. ముఖ్య మంత్రిని ఢిల్లీలో నిర్ణయించి, రాష్ట్రంలో శాసన సభ్యుల చేత నామకార్థం ఎన్నిక చేయించేవారు. ఈ పరిస్థితి కారణంగా ప్రభుత్వం కాంగ్రెస్ అంటే వెగటు పుట్టే పరిస్థితి ఏర్పడింది. 1981లో ఊటీలో సర్దార్ పాపారాయుడు చిత్రం షూటింగు విరామ సమయంలో ఎన్టీఆర్ ను ఒక విలేఖరి, మీకు ఇంకో 6 నెలల్లో 60 సంవత్సరాలు నిండు తున్నాయి కదా, మరి మీ జీవితానికి సంబంధించి ఏదైనా నిర్ణయం తీసుకుంటున్నారా? అన్న ప్రశ్నలు జవాబుగా తెలుగు ప్రజలు నన్ను ఎంతగానో ఆదరించారు. వారికి నేనెంతో రుణపడి ఉన్నాను. కాబట్టి నా తరువాతి పుట్టిన రోజునుంచి నా వంతుగా ప్రతీనెలలో 15 రోజులు తెలుగు ప్రజల సేవకోసం కేటాయిస్తాను అని చెప్పారు. ఎన్టీఆర్ తన మనసులో మాట బహిర్గతం చేయకుండా, తాను నటించ వలసిన సినిమాలు త్వర త్వరగా పూర్తి చేసారు. 1982 మార్చి 21 న హైదరాబాదు రావడం జరిగింది. 1982 మార్చి 29 నాటి మధ్యాహ్నం 2:30లకు కొత్త పార్టీ పెడుతున్నట్లు ప్రకటించారు. ఆ సమయం లోనే తన పార్టీ పేరు తెలుగు దేశంగా నిర్ణయించి, పార్టీ ప్రచారానికై తన పాత చెవ్రోలెటు వ్యానును బాగు చేయించి, దానిని ఒక కదిలే వేదికగా (చైతన్య రథం) తయారు చేయించారు. దానిపై నుండే ప్రచారం నిర్వహించారు. ఆ రథంపై రాజకీయాల్లో ఎన్నో రథాలకు ఈ చైతన్య రథమే స్ఫూర్తిగా నిలిచింది. ఎన్టీఆర్ ప్రజలను చైతన్య పరుస్తూ చైతన్య రథంపై ఆంధ్ర ప్రదేశ్ నలు మూలలకూ ప్రచార యాత్రను సాగించారు. చైతన్య రథమే ప్రచార వేదికగా, నివాసంగా మారి పోయింది. నిరంతరం ప్రయాణిస్తూ, ఉపన్యాసాలిస్తూ ప్రజల హృదయాలను దోచు కున్నారు. ఆంధ్రుల ఆత్మగౌరవ పరిరక్షణ అనే ఒక ఉద్వేగ భరితమైన అంశాన్ని తీసుకుని ప్రజల మనోభావాలను తీవ్రంగా ప్రభావితం చేసారు. ఎన్టీఆర్ ప్రసంగాలు ఉద్వేగ భరితంగా, ఉద్రేక పూరితంగా ఉండి, ముఖ్య మంత్రులను తరచూ మార్చడం... అదీ ఢిల్లీ పెద్దల నిర్ణయం ప్రకారమే తప్ప, శాసన సభ్యుల మాటకు విలువ లేక పోవడం వంటి వాటిని లక్ష్యంగా చేసుకుని తన ప్రసంగాలను మలచు కున్నారు. కాంగ్రెసు నాయకులు అధిష్టానం చేతిలో కీలుబొమ్మలనీ తీవ్ర పదజాలం తో విమర్శించారు. కాంగ్రెసు పార్టీ కారణంగా తెలుగువారి ఆత్మగౌరవం దెబ్బతిన్నదని, దాన్ని ఢిల్లీలో తాకట్టు పెట్టారని విమర్శిస్తూ, సదరు ఆత్మగౌర పరిరక్షణకే తాను రాజకీయాల లోకి వచ్చానని చెప్పారు. కాంగ్రెసు నిర్వాకానికి అప్పటికే విసుగు చెందిన, ప్రజలు ఆయన నినాదం పట్ల ఆకర్షితులయ్యారు. 1983 జనవరి 7 న మధ్యాహ్నం ఎన్నికల ఫలితాల ను ప్రకటించారు. తెలుగుదేశం 199, కాంగ్రెసు 60, సిపిఐ 4, సిపిఎం 5, బిజెపి 3 సీట్లు గెలుచుకున్నాయి. 97 ఎళ్ళ సుదీర్ఘ చరిత్ర ఉన్న కాంగ్రెసు పార్టీ 9 నెలలు తెలుగుదేశం పార్టీ చేతుల్లో ఓడి పోయింది. జాతీయ స్థాయిలో లోక్ సభలో ప్రతిపక్షంగా ఉన్న మొదటి ప్రాంతీయ పార్టీగా టీడీపీ చరిత్రలో నిలిచింది. రామారావు మూడు మార్లు ముఖ్యమంత్రిగా 8 సంవత్స రాల పాటు పనిచేశారు. నాదెండ్ల భాస్కరరావు 1983 ఆగస్టులో దొడ్డి దారిన ఎన్టీఆర్ పదవిని ఇందిరాగాంధీ సాయంతో లాక్కున్నారు. ఆరోగ్య కారణలతో అమెరికా వెళ్లి తిరిగి వచ్చిన ఎన్టీఆర్ తీవ్ర ఆగ్రహంతో తన ఎమ్మెల్యేలతో ఢిల్లీలో నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. ఇందిరా గాంధీ చేసేది లేక తిరిగి ఎన్టీఆర్ ను ముఖ్యమంత్రి గా చూడక తప్పలేదు. ఎన్టీఆర్ 1984 లో మధ్యంతర ఎన్నికలకు వెళ్లి 200 పైగా అసెంబ్లీ సీట్లు సాధించి రెండవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1989లో జరిగిన ఎన్నికల్లో ఓడిపోయి తెలుగుదేశం పార్టీ అధికారం నుండి తప్పుకుంది. ఆ 1989 లోక్సభ ఎన్నికల్లో కేవలం రెండు స్థానాలకే టీడీపీ పరిమితం అయిపోయింది. ఎన్టీఆర్ సారథ్యంలో టీడీపీ మొదటి నుంచీ జాతీయ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసింది. 1989లో నేషనల్ ఫ్రంట్ తరపున వీపీ సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, 1996లో యునైటెడ్ ఫ్రంట్ తరపున దేవెగౌడ ప్రభుత్వం ఏర్పాటు చేయడంలో, తరువాత ఎన్డీఎలో కీలక పాత్ర పోషించింది. కాంగ్రెస్ కు వ్యతిరేకంగా ఉన్న ప్రాంతీయ పార్టీలను చిన్న చిన్న జాతీయ పార్టీలను ఒక తాటి పైకి తెచ్చి జాతీయ స్థాయిలో కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా "నేషనల్ ఫ్రంట్" కూటమిని స్థాపించి కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుని వి.పి.సింగ్ ని ప్రధానిని చేశారు. ఎన్టీఆర్ "నేషనల్ ఫ్రంట్"కు చైర్మన్ గా వ్యవహరించారు. 1994లో తెలుగుదేశం పార్టీ తిరిగి అధికారం లోకి వచ్చింది. రామా రావు మూడవ సారి ఆంధ్రపదేశ్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసారు. లక్ష్మీ పార్వతి పాలనా వ్యవహారాలలో రాజ్యాంగేతర శక్తిగా కలుగజేసుకుంటున్న ఆరోపణలతో 1995లో, అప్పటి రెవిన్యూ మంత్రి అయిన నారా చంద్రబాబు నాయుడు, రామారావు నుండి అధికారాన్ని చేజిక్కించుకున్నారు. అత్యధిక మంది ఎమ్మెల్యేలు చంద్రబాబుకు మద్దతు ప్రకటించడంతో, ఎన్టీఆర్ అధికారం కోల్పో వలసి వచ్చింది. 1995వ సంవత్సరంలో తెలుగుదేశం పార్టీలో సంభవించిన పరిణామాల నేపథ్యంలో చంద్రబాబు నాయుడు అధికారాన్ని చేజిక్కించు కున్నారు. అప్పటి నుండి 2004వ సంవత్సరం వరకు ముఖ్యమంత్రిగా కొనసాగి, అత్యధిక కాలం ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన రాజకీయ నాయకునిగా చరిత్ర సృష్టించారు చంద్రబాబు నాయుడు.

# బీ.ఎస్.పి మండల అధ్యక్షునిగా పుల్యాల యాకుబ్ ఏకగ్రీవ ఎన్నిక.

**బహుజనలంతా ఏకం కావాలి. బీ.ఎస్.పి జిల్లా అధ్యక్షులు పొన్నం .బిక్షపతి గౌడ్.**



భూపాలపల్లి మార్చి28(వుదయం ప్రతినిధి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కొత్తపల్లి గోరి మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ కొట్లాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు రాజ్యంలో అధికారంలో వాటా దక్కకుండా కుట్రలు చేస్తున్న అగ్రవర్ణ పార్టీలైన బిజెపి కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీలను ఓటు అనే ఆయుధంతో రాబోయే రోజులలో గద్దె దింపుతామని మా ఓటు మా పార్టీ(బి.ఎస్.పి)కే అనే నినాదంతో ముందుకు వెళ్తున్నామని రాబోయే స్థానిక సంస్థాగత ఎన్నికలలో జిల్లాలోని అన్ని స్థానాలలో చేయబోతున్నామని పార్టీ నిర్మాణాలు చేపడుతూ కొత్తపల్లి గోరి మండల కేంద్రానికి చెందిన పుల్యాల యాకుబ్ ని మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్ నియోజకవర్గ ఇన్చార్జ్ వేల్పుగొండ మహేందర్ పాల్గొన్నారు

# డబ్ల్యూ జే ఐ ఉగాది పంచాంగాన్ని ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రులు





హైదరాబాద్,మార్చి28వుదయం (ప్రతినిధి): హైదరాబాద్: వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా ( డబ్ల్యూ జే ఐ ) రూపొందించిన శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పంచాంగం/దైనందినిని రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు శుక్రవారం ఆవిష్కరించారు. హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో డబ్ల్యూ జే ఐ ప్రతినిధులు వారిని కలిసి జర్నలిస్టుల సంక్షేమానికి యూనియన్ చేపట్టిన, చేపట్టనున్న కార్యక్రమాలను వివరించారు. సమస్యల పరిష్కారానికి సహకరించాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా మంత్రులు పాత్రికేయులకు, ప్రజలకు తెలుగు వత్సర శుభాభినందనలు తెలిపారు. సమస్యలపై పోరాటంలో తాము జర్నలిస్టుల వెంట కలిసి నడుస్తామని వర్కింగ్ జర్నలిస్ట్స్ ఆఫ్ ఇండియా జాతీయ కార్య నిర్వాహక అధ్యక్షుడు సంజయ్ ఉపాధ్యాయ, ప్రధాన కార్యదర్శి నరేంద్ర భండారి, సీనియర్ ఉపాధ్యక్షుడు సంజయ్ సక్సేనాలు తమ సందేశాల్లో పేర్కొన్నారు. తెలుగు ప్రజలకు , పాత్రికేయులకు వారు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పంచాంగం/దైనందిని ఆవిష్కరణ కార్యక్రమంలో డబ్ల్యూ జే ఐ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు నందనం కృపాకర్, అధ్యక్షుడు రాణాప్రతాప్ రజ్జాభయ్యా , ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్, కార్యదర్శి క్రాంతి ముదిరాజ్, నగర అధ్యక్షుడు బాలకృష్ణ పాల్గొన్నారు.


# ఎన్నికల హామీలను విస్మరిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజేపి, బిజేఎంసీ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేల్**



చంద్రుగొండ, మార్చి28: (వుదయం ప్రతినిధి )ఎన్నికల్లో గెలవటం కోసం ప్రజలకు ఇచ్చిన హామీలను అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని బిజేపి, బిజేఎంసీ రాష్ట్ర అధ్యక్షులు మద్దిశెట్టి సామేల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దామరచర్లలోని ఎస్ఆర్ పంక్షన్హాల్లో .ఈ నెల 29న (శనివారం) జరిగే సమావేశానికి జాతీయ యూత్ ప్రెసిడెంట్ (ఎన్సీపీ) ధీరజ్శర్మ, తెలంగాణ స్టేట్ సెక్రటరీ యాస్పవర్, స్టేట్ ఇన్చార్జ్ నరేష్కుమార్లు ముఖ్య అతిథిగా హాజరవుతారన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం అడ్డగోలుగా హామీలు ఇవ్వటం జరిగిందని, నేడు ప్రజల ఇబ్బందుల్ని పట్టించుకోవడం లేదన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# చరిత్రకారులు సయ్యద్ నశీర్ అహమ్మద్ కు "కళారత్న" పురస్కారం



హైదరాబాద్,మార్చి28వుదయం (ప్రతినిధి): ప్రముఖ చరిత్రకారులు, బహుగ్రంథ రచయిత ప్రస్తుత పిడుగురాళ్ల నివాసి సయ్యద్ నశీర్ అహమ్మద్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏడాది ఉగాది సందర్భంగా ప్రకటిస్తున్న "కళారత్న" పురస్కారానికి ఎంపికయ్యారు. ఈమేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక , సంస్కృతి సమితి ముఖ్య కార్యనిర్వహణాధికారి శ్రీ మల్లికార్జునరావు నుండి నశీర్ అహమ్మద్ వర్తమానం అందుకున్నారు

భారత స్వాతంత్ర్యోద్యమంలో భారతీయ ముస్లిం జనసముదాయాలు నిర్వహించిన పాత్రను వివరిస్తూ గత మూడు దశాబ్దాలుగా కృషి చేస్తున్న నశీర్ తెలుగులో 25 పరిశోధనాత్మక చరిత్ర గ్రంథాలను రచించి వెలువరించారు. ఈ గ్రంథాలు ఆంగ్లం, ఉర్దూ, హిందీ, తమిళం, కన్నడం, గుజరాతి భాషలలో అనువదించబడి వెలువడ్డాయి. చరిత్ర గ్రంథ రచనలో సరిపెట్టుకోకుండా మన స్వాతంత్ర్య సమర యోధుల త్యాగమయ, సాహసోపేత పాత్రను ప్రజలకు, ముఖ్యంగా యువత, విద్యార్థులకు తెలియపర్చుతూ పాలు ప్రచార కార్యక్రమాలను ఆయన దేశంలోనే కాకుండా విదేశాలలో కూడా అవిశ్రాంతంగా నిర్వహిస్తున్నారు. చరిత్ర గ్రంథాల రచన, ప్రచురణను వ్యాపార దృష్టితో కాకుండా సేవా దృష్టితో నిర్వహిస్తున్న నశీర్ అహమ్మద్ తన కుటుంబం, మిత్రుల ఆర్థిక సహకారంతో ప్రచురించిన గ్రంథాలను ఎంపిక చేసిన వందలాది గ్రంథాలయాలను, చరిత్రకారులకు, జర్నలిస్టులకు తమ వదాన్యుల చిరుగానుకగా అందిస్తున్నారు. ఈ గ్రంథాల పీడీఎఫ్ ఫైళ్ళను ప్రత్యేకంగా తయారుచేయించి కోరినవారికి అంతర్జాలం ద్వారా లక్షలాది పాఠకులకు అందజేస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠకుల సౌకర్యార్థం తన గ్రంథాలన్నిటిని అంతర్జాలం మాధ్యమాల ద్వారా అందుబాటులో ఉంచారు. ఈ విధంగా సుమారు మూడు దశాబ్దాలుగా సయ్యద్ నశీర్ అహమ్మద్ అవిశ్రాంతంగా సాగిస్తున్న కృషికి గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆయనకు ఉగాది పర్వదినం సందర్భంగా ప్రతిష్టాత్మక "కళారత్న" పురస్కారం ప్రకటించింది. ఈ పురస్కారం క్రింద 50,000 రూపాయలు నగదు, జ్ఞాపికతో రాష్ట్ర ప్రభుత్వం సయ్యద్ నశీర్ అహమ్మద్ ను మార్చి 30న రాష్ట్ర రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు సత్కరించనున్నారు.

# పది పరీక్ష కేంద్రం తనిఖీ చేసిన డీఈవో రమేష్ కుమార్

**మిగిలిన రెండు పరీక్షలు ప్రశాంతంగా కొనసాగించాలి**



నాగర్ కర్నూల్ మార్చి 28(వుదయం ప్రతినిధి) జిల్లాలోని వంగూరు, చారకొండ మండలాల్లోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలల్లో కొనసాగుతున్న పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తనిఖీ చేశారు. పరీక్ష నిర్వహణ తీరు, విద్యార్థుల హాజరు వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నపత్రాల రికార్డులను పరిశీలించారు. కేంద్రాల్లో ఏర్పాటు చేసిన మౌలిక వసతులను పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్షల నిర్వహణ తీరుపై సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈనెల 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పదో తరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయని, నేడు జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షను కూడా జిల్లాలో ప్రశాంతంగా వహించడం జరిగిందని డిఇఓ తెలిపారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని 60 పరీక్ష కేంద్రాలలో 10,584 మంది విద్యార్థులకు గాను 10,556 మంది విద్యార్థులు హాజరయ్యారు. 28 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ తెలిపారు. ఉదయం 8 గంటలకు చారకొండ పోలీస్ స్టేషన్ నుంచి జిల్లాలోని 60 పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు డిపార్ట్మెంట్ అధికారులతో నేటి పరీక్షల నిర్వహణపై సెట్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. చీఫ్ సూపరింటెండెంట్లు తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల్లోని రూములను సందర్శించి సిబ్బందికి రోజువారి సూచనలు అందించాలని సూచించారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్లను అనుమతించారాదని ఆయన స్పష్టం చేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయని, జిల్లాలో మిగిలిన రెండు పరీక్షల నిర్వహణ సజావుగా నిర్వహించాలని అధికారులకు సూచించారు.

అనంతరం చారకొండ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట జిల్లా టెస్ట్ బుక్ మేనేజర్ నరసింహులు ఆయా మండలాల మండల విద్యాధికారులు ఉన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై రైతుల దృష్టి సారించాలి.....

**జిల్లా వ్యవసాయశాఖాధికారి వి.బాబురావు..**



చంద్రుగొండ, మార్చి28: (వుదయం ప్రతినిధి ) రైతులు ఆయిల్ఫామ్ సాగుపై దృష్టి సారించాలని జిల్లా వ్యవసాయశాఖాధికారి వి.బాబురావు సూచించారు. శుక్రవారం చంద్రుగొండ మండలంలోని పలు విత్తన, ఎరువుల విక్రయ దుకణాల్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... యాసంగిలో 83వేల ఎకరాల్లో వరిని రైతులు సాగు చేస్తున్నారన్నారు. యూరియా కొరత ఎక్కడా లేదని, రైతులకు అవసరం ఎంత ఉన్నా యూరియా స్టాక్ ఉందన్నారు. ఆయిల్ఫామ్ సాగులో ఎస్సీ, ఎస్టీ రైతులకు నూరుశాతం సబ్సీడిపై మొక్కలు, డ్రిప్ సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఎరువుల, విత్తన దుకణాల్లో స్టాక్ బోర్డులు మెయింటెన్ చేయాలన్నారు. అన్ని రకాల రికార్డులను దుకాణందారులు మెయింటెన్ చేయాలన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయశాఖాధికారి వినయ్, డీలర్లు పాల్గొన్నారు.

# కరాటే విద్యార్థులకు పండ్లు మిఠాయిల పంపిణీ



నారాయణపేట టౌన్ మార్చ్ 28(వుదయం ప్రతినిధి) మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు పండ్లు,మిఠాయిలు పంపిణి కార్యక్రమాన్ని శుక్రవారం రవి కుమార్ గౌడ్ నిర్వహించారు. లయన్ రవి కుమార్ గౌడ్ జన్మదిన వేడుకల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అకాడమీ నిర్వాహకులు తెలిపారు. ఆల్ ఇండియా మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్ లయన్ రవి కుమార్ గౌడ్ కి శాలువాతో సన్మానించి కేక్ కటింగ్ చేయించారు. అనంతరం రవి కుమార్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోజు ఉదయం 5 గంటలకు లేచి వ్యాయామం చేస్తుండాలని, నేటి బాలలే రేపటి పౌరులు కనుక, ప్రతీ ఒక్క విద్యార్థిని, విద్యార్థులు విధిగా కరాటే నేర్చుకోవాలని అప్పుడే మనిషి దృఢంగా,ఆరోగ్యంగా ఉంటాడని సూచించారు. చదువుకొని గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. కరాటే ( కతాస్) విన్యాసాలు తిలకించి విద్యార్థులకు పండ్లు,మిఠాయిలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ మహేశ్వరి,మాస్టర్ అక్షర,పేరెంట్స్ బాలరాజు,రాకేష్,అశోక్,వెంకటేశ్, విద్యార్థులు అఖిల్,స్రవంతి,బృందా,కార్తిక్,అమూల్య, భావేష్, శివ శంకర్,రీత్విక్, రాజేశ్వరి,ఆనంద్ తదితరులు

# నవజాత శిశువులలో దృష్టిలోపాలను వెంటనే గుర్తించాలి

**జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి**



నాగర్ కర్నూల్ మార్చి 28(వుదయం ప్రతినిధి)శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి వారి సహకారంతో , జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కె.వి స్వరాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో నవజాత శిశువుల్లో కలిగే అంధత్వముపై చిన్నపిల్లల వైద్యులకు, వైద్యాధికారులకు, స్టాఫ్ నర్స్ లకు, నేత్రాధికారులకు పునఃశ్చరణ శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిణి మాట్లాడుతూ –సర్వేంద్రియానాం నయనం ప్రధానం– కావున నవజాత శిశువుల్లో కలిగి దృష్టిలోపాలను వెంటనే గుర్తించి, తగిన చికిత్స చేయాలన్నారు. ఈ రెటినో పతి సమస్య 37 వారాల కంటే ముందే ప్రసవించిన శిశువులలో, శిశువు బరువు రెండు కిలో గ్రాముల కన్నా తక్కువ ఉన్న వారిలో కలుగుతుందని తెలియజేశారు. పిల్లల్లో రెటినోపతి సమస్యను వెంటనే గుర్తించి తగిన చికిత్స చేయడం వల్ల అంధత్వాన్ని నివారించవచ్చని తెలియజేశారు నివారించ అంతత్వం హైదరాబాద్ పుష్పగిరి కంటి ఆసుపత్రి రెటీనా స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ సాయి కిరణ్మయి మాట్లాడుతూ ఈ రెటినోపతి కంటి సమస్యను వెంటనే గుర్తించి తగిన చికిత్స చేయడం వలన అంధత్వాన్ని నివారించవచ్చు అన్నారు. 37 వారాల కంటే ముందే ప్రసవించిన మరియు తక్కువ బరువు నవజాత శిశువులలో మాత్రమే ఈ రెటినోపతి ( కంటి రెటీనాలో సమస్య) సమస్య వస్తుంది .కావున వీరిపై ప్రత్యేక దృష్టి సారించాలని వైద్యులకు, స్టాఫ్ నర్స్ లకు, క్షేత్ర సాయి సిబ్బందికి సూచించారు. రెటినోపతి లోపం ఉన్న శిశువులకు మందులు లేదా లేజర్ చికిత్స చాలా సులభంగా నయం చేయవచ్చు అని తెలియజేశారు. డాక్టర్ బాల మాట్లాడుతూ ప్రతినెలకు ఒకసారి నాగర్ కర్నూల్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో ఈ రెటినోపతి సమస్యలున్న శిశువుల కొరకు ప్రత్యేక క్యాంపు నిర్వహిస్తామని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిశువుల్లో అంధత్వాన్ని నివారించడంలో సహకరించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రవి కుమార్, చిన్నపిల్లల వైద్యులు డాక్టర్ ఉమాదేవి డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ పాండురంగ, ఆర్ బి ఎస్ కే వైద్యులు, నేత్రాధికారులు వెంకటస్వామి, వెంకటేష్, కోట్ర బాలాజీ, ఎం పి హెచ్ ఈ ఓ విజయ్ కుమార్, స్టాఫ్ నర్సులు, ఫార్మసిస్టులు, ఎ ఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'జై బాపు జై భీమ్ జై సంవిధాన్' కార్యక్రమం



నడికూడ, మార్చి 28 (వుదయం ప్రతినిధి) ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని గడపగడపకు తీసుకెళ్లాలని న డికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఏఐసిసి, పీసీసీ, డిసిసి, ఆదేశాల మేరకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశానుసారం నడికుడ మండలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సన్నహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం తీసుకొచ్చా రని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో ప్రతి నియోజకవర్గం పరిధిలోని మండల, గ్రామ స్థాయి వరకు ఈ కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి కేంద్ర ప్రభుత్వ వైఖరిస్వాతంత్ర సమరయో ధులను, భారత రాజ్యాంగాన్ని, మానవ హక్కులను అవమానపరిచే విధంగా ఉందని అన్నారు. జై బాపూ జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రతి గడపగడపకు తీసుకెళ్లాలని పిలుపుని చ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ మలహాల్ రావు, నడికుడ మండల మాజీ జడ్పీటీసి కోడెపాక సుమలత కర్ణాకర్, పాడి కల్పనా దేవి ప్రతాప్ రెడ్డి, సమన్వయ కమిటీ సభ్యులు పర్నెం మలా రెడ్డి, పెద్దబోయిన రవీందర్ యాదవ్, తిరుపతి రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, గ్రామ కమిటీ అధ్యక్షులు, వివిధ కమిటీ సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగికి ఘనంగా సన్మానం



జయశంకర్ భూపాలపల్లి మార్చి 28(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ పంచాయతీరాజ్ శాఖలో డ్రైవర్గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన తాజొద్దీన్ కి మహాదేవపూర్ మండలం ముస్లిం హక్కుల పోరాట సమితి కలిమా మజీద్ కమిటీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు శుక్రవారం మండల కేంద్రంలోని కలిమా మజీద్ ఆవరణలో ముస్లిం మైనార్టీ నాయకులు రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి తాజుద్దీన్ కు శాలువాలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో అటవీ మండలాలైన మహాదేవపూర్, కాటారం,మాహముత్తారం, మల్హర్, మండలాల్లోని అటవీ గ్రామాల్లో నిబద్ధ చిత్తశుద్ధితో విధులు నిర్వహించారని పంచాయతీరాజ్ శాఖలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు అజ్మత్, ముజాహిద్ ఖాన్, ఖమర్, అమిన్, హస్మత్, ఆరిఫ్, సీనియర్ జర్నలిస్టు మీర్జా ముబీన్ అహ్మద్ బేగ్, తోపాటు ముస్లిం ప్రజలు జుబేర్, ఇమ్రాన్, మాజ్, మునావర్, ఇబ్రహీం ఖాన్,తోపాటు పలువురు పాల్గొన్నారు

# బెల్లంపల్లి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా నాలుగోసారి ఎన్నికైన శివకుమార్



బెల్లంపల్లి, మార్చి28 (వుదయం ప్రతినిధి)బెల్లంపల్లి బార్ అసోసియేషన్ కు గురువారం ఎన్నికల నిర్వహించారు. కాగా, అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది అంకేం శివకుమార్ నాలోగోసారి ఎన్నిక కావడం పట్ల న్యాయవాది జాడి రాజేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. అందరితో కలివిడిగా ఉంటూ బడుగు బలహీన వర్గాలకు తన వంతు కృషి చేస్తూ న్యాయం చేయడం అభినందనియం అన్నారు. సీనియర్ న్యాయవాది శివన్నకు ప్రత్యేక ఆర్థిక శుభాకాంక్షలు తెలిపారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ. ఎన్నికకు సహకరించిన వారందరికీ పాలకవర్గ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యల పట్ల పోరాడుతామని నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పేర్కొన్నారు.

# వ్యవసాయ యాంత్రికరణ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నడికూడ, మార్చి 28 (వుదయం ప్రతినిధి): వ్యవసాయ యాంత్రికరణ పథకం క్రింద సబ్సిడీ వ్యవసాయ యంత్ర పరికరాల కోసం మహిళా రైతులు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి పోరిక జై సింగ్ తెలిపారు. పట్టా పాస్ పుస్తకాలు కలిగిన మహిళా రైతులకు మాత్రమే 50% సబ్సిడీపై వ్యవసాయ యంత్ర పరికరాలు అందించబడుతుందని, ఈ పథకం కింద మన నడికుడ మండలానికి 5-బ్యాటరీ స్ప్రేయర్లు జనరల్-3, ఎస్టి -2,5-పవర్ స్ప్రేయర్లు జనరల్ 4, ఎస్టీ -1, 2 రోటవేటర్లు జనరల్ -1, ఎస్సీ -1,3-ట్రాక్టర్ కు సంబంధించిన యంత్ర పరి కరాలు జనరల్కు కేటాయించారని తెలిపారు. జిల్లా పరిధిలో 1-డ్రోన్ జనరల్, నియోజకవర్గ పరిధిలో పవర్ టిల్లర్-1 ఎస్టి, ట్రాక్టర్ -1జనరల్, బండ్ ఫార్మర్-1 జనరల్-, పవర్ విడర్-1జనరల్, బ్రష్ కట్టర్-1జనరల్, స్ట్రా బేలర్-1జనరల్ కేటాయించినట్లు తెలిపారు. అర్హత గల మహిళా రైతులు దరఖాస్తు తో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం,పాస్ పోర్ట్ సైజ్ ఫోటో, ట్రాక్టర్ కు సంబంధించిన యంత్ర పరికరాలకు రిజిస్ట్రేషన్ పేపర్ తో సహా దరఖాస్తును నడికుడ మండలంలోని వ్యవసాయ అధికారి కార్యాలయం,రైతు వేదిక నందు ఈనెల 29వ తేదీలోగా అందజేయాలని తెలిపారు.

# డిజిటల్ మార్కెటింగ్ పైన చేనేతలకు అవగాహన సదస్సు



నారాయణపేట టౌన్ మార్చ్ 28(వుదయం ప్రతినిధి నారాయణపేట కలెక్టర్ కార్యాలయం లో డిజిటల్ మార్కెటింగ్ పైనా చేనేత కార్మికులకు, చేనేత సహకార సంఘాల అధ్యక్షులకు, మాస్టర్ వీవర్ లకు డిజిటల్ మార్కెటింగ్ పైన అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. హైదరాబాద్ నుండి వచ్చిన చేనేత జోడి శాఖ అధికారి దీప్తి టీం ఆధ్వర్యంలో డిజిటల్ మార్కెటింగ్లో సేల్స్ ఏవిధంగా చేయాలో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఇందుమతి జెడి, పద్మ ఆర్. డి.డి, హైదరాబాద్, రాతన్ కుమార్ ఓ.ఎస్. డి , టెస్కో వారి టీం, సహాయ సంచాలకు, చేనేత జౌళి శాఖ, రాజేష్ సహాయ అభివృద్ధి అధికారి లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా ముప్పిరితోట గ్రామంలో పరువు హత్య



పెద్దపల్లి మార్చి28(వుదయం ప్రతినిధి): పెద్దపల్లి జిల్లాలోని ఎలిగేడు మండలం ముప్పిరితోట గ్రామంలో పరువు హత్య జరిగింది. కూతురుని ప్రేమించాడని ఓ యువకుడిని ఆమె తండ్రి హత్య చేశాడు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం ముప్పిరితోట గ్రామంలో పూరెల్ల సాయి కుమార్ అనే యువకుడు, అదే గ్రామానికి చెందిన యువతిని ప్రేమిస్తున్నాడు. యువతి, యువకుడు గాఢంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం యువతి తండ్రికి తెలియడంతో సాయి కుమార్‌ను హెచ్చరించాడు. ఐనా కూడా సాయి కుమార్ సదరు యువతితో మాట్లాడుతుండడంతో ఆమె తండ్రి కోపంతో రగిలిపోయాడు. గురువారం రాత్రి పది గంటల సమయంలో సాయి కుమార్ తన స్నేహితులతో కలిసి శ్రీ వెంకటేశ్వర దేవాలయం వెనుక కూర్చొని మాట్లాడుతున్నాడు. అదే సమయంలో అమ్మాయి తండ్రి గొడ్డలితో అక్కడికి చేరుకొని సాయిపై విచాక్షణ రహితంగా దాడి చేశాడు. మిగితా స్నేహితులు పారిపోయి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. వెంటనే సాయిని సుల్తానాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సాయి కుమార్ చనిపోయాడు. గ్రామస్థుల సమాచారం మేరకు పోలీసులు ముప్పిరితోట గ్రామానికి చేరుకున్నారు. గ్రామంలో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# రైతు నేతలను జైలుకు పంపడం ప్రజాస్వామీకం




నారాయణపేట టౌన్ మార్చ్ 28(వుదయం ప్రతినిధి) కేంద్ర ప్రభుత్వ బలగాలు, పంజాబ్ రాష్ట్ర పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపిన రైతు నాయకులను విడుదల చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన రాతపూర్వక హామీలు అమలు చేయాలని, రైతులు పండించిన పంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం చేయాలని, నూతన జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం బిల్లును రద్దు చేయాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వారు తెలిపారు. కాగా అరెస్టు చేసిన రైతు నాయకులను వెంటనే విడుదల చేయాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. అఖిల భారత ఐక్య రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండ నర్సిములు అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి జి వెంకటరామిరెడ్డి, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్,అఖిలభారత ఐక్య రైతు సంఘం( ఏఐయు కె ఎస్ ) సహాయ కార్యదర్శి నారాయణ, రైతు సంఘం అధ్యక్షులు అశోక్, సిఐటియు జిల్లా కార్యదర్శి బలరాం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, చెన్నప్ప, అరుణోదయ జిల్లా కార్యదర్శి అంజి, నాయకులు జోషి, పి డి ఎస్ యు జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, కాశన్న తదితరులు

# నకిలీ విత్తనాలు కొని మోసపోవద్దు

## తాండూర్ ఎస్సై కిరణ్ కుమార్



బెల్లంపల్లి, మార్చి28 వుదయం ప్రతినిధి నకిలీ పత్తి విత్తనాలు కొని రైతులు మోసపోవద్దని తాండూరు ఎస్ ఐ కిరణ్ కుమార్, ఏవో సుస్మా రైతులకు సూచించారు. మండలంలోని గోపాల్ నగర్ గ్రామంలో శుక్రవారం నకిలీ పత్తి విత్తనాలపై పోలీసు, వ్యవసాయ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. నకిలీ విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి రానున్న రోజుల్లో పంట యొక్క దిగుబడి తగ్గుతుంది. అదేవిధంగా పర్యావరణం పై కూడా ప్రభావం చూపే అవకాశం ఉంది. కౌలు రైతులు కూడా ఈ నకిలీ విత్తనాలను వాడడం వల్ల భూసారం దెబ్బతింటుందని ఈ నకిలీ విత్తనాలు వాడటం వల్ల రెండు మూడు క్వింటాళ్లు అధిక లాభం వస్తుందని ఆశపడితే పంట నష్టపోయిన తర్వాత కూడా మీకు ప్రభుత్వం నుండి ఎలాంటి నష్టపరిహారం వాటిల్లదు. నకిలీ పత్తి విత్తనాలు ఎట్టి పరిస్థితుల్లో వాడకూడదని ఒకవేళ గుట్టుచప్పుడు కాకుండా దొంగ చాటున వీటిని పంట పొలాల్లో విత్తనాలు నాటుతున్నారని సమాచారం అందిన వెంటనే అక్కడికి వచ్చి పట్టుకొని చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. రైతులు ఫెర్టిలైజర్ దుకాణాల్లో వ్యవసాయానికి సంబంధించిన ఏ విత్తనాలు తీసుకున్న తప్పనిసరిగా రసీదును తీసుకోవాలని అదేవిధంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వారు చెప్పే సూచనలు పాటిస్తే మీకు అధిక దిగుబడి రావడంతో పాటు లాభాలు వస్తాయని పేర్కొన్నారు. గ్రామాల్లో నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియపరచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదారం ఎస్సై సౌజన్య ,భీమిని ఎస్సై విజయ్ కుమార్, ఏఈఓ శంకర్ రైతులు పాల్గొన్నారు

# అత్యవసర సర్వసభ్య సమావేశం ఏర్పాటుపై ఆంతర్యమేమిటో.?



జయశంకర్ భూపాలపల్లి మార్చి 28(వుదయం ప్రతినిధి) ఏటునాగారం ఐటిడిఏ పరిధిలోని మహాదేవపూర్ గిరిజన సహకార సంస్థలో అత్యవసర సర్వసభ్య సమావేశ నిర్వహణపై ఆంతర్యమేమిటోనని ప్రజల్లో పలు రకాలుగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత నెల గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో సహకార సంఘం డైరెక్టర్లకు ఎన్నికలు నిర్వహించారు. అనంతరం ఇప్పటివరకు ఏలాంటి సమావేశం నిర్వహించని గిరిజన సహకార సంఘం అధికారులు గురువారం ఎలాంటి ప్రకటన లేకుండా గుట్టు చప్పుడు కాకుండా అత్యవసర సమావేశం నిర్వహించినట్లు ప్రజల్లో చర్చలు జరుగుతున్నాయి. ఈ మేరకు నూతనంగా ఎన్నికైన డైరెక్టర్లకు సమావేశానికి హాజరు అవ్వాలని గంట ముందు అధికారులు సమాచారం అందించడం పట్ల డైరెక్టర్లు,గిరిజన ప్రజలు అసహనం వ్యక్తం చేస్తూ పలు రకాలుగా చర్చించుకుంటున్నట్లు సమాచారం.ఏదేమైనా గుట్టు చప్పుడు కాకుండా నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో గత కొన్ని దశాబ్దాలుగా ఎటునగరం ఐటీడీఏ పరిధిలో మహాదేవపూర్ గిరిజన సహకార సంఘం గిరిజనులకు సేవలందిస్తుందని సొంత భావన కార్యాలయం లేకపోవడం శోచనీయమని గిరిజన సహకార సంఘం కార్యాలయానికి నూతన భవన నిర్మాణం, గ్యాస్ గోదాం ప్రహరీ గోడతో పాటు పెట్రోల్ బంక్ ఏర్పాటు చేయాలనీ పలు కార్యక్రమాలకు తీర్మానాలు చేసినట్లు, గత కొన్ని సంవత్సరాలుగా ఓ ఉద్యోగి గిరిజన సహకార సంఘం కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ కుటుంబాని పోషించుకుంటున్నాడని ఇటీవల విధుల నుండి తొలగించడంతో అతని కుటుంబం ఉపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని,మరి కొంతమంది ఉద్యోగిలను తొలగించడానికి ప్రయత్నం జరుగుతుందని అలా కాకుండా వారికి ఉపాధి కల్పించి ఆదుకోవాలని సమావేశంలో డైరెక్టర్లు కోరినట్లు సమాచారం. దశాబ్దాల కాలంగా గిరిజనుల అభివృద్ధికి ఏర్పాటైన సహకార సంఘం అధికారులు సర్వసభ్య సమావేషం ఉందంటూ ముందస్తు సమాచారం అందించకుండా డైరెక్టర్లను మచ్చిక చేసుకోవడానికి సమావేశం ఏర్పాటు చేసినట్లు అర్థమవుతుంది పేద గిరిజనుల అభివృద్ధికి తోడ్పాటు అందించాల్సిన అధికారులు గుట్టుచప్పుడు కాకుండా సమావేశం నిర్వహించాల్సిన ఆంతర్యం ఏమిటోనంటూ ముందస్తుగా సమాచారం అందిస్తే డైరెక్టర్లతో తమ సమస్యలను వివరించడానికి అవకాశం ఉండేదని గిరిజనుల్లో అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. ఇదిలా ఉంటే గత కొన్ని దశాబ్దాలుగా గిరిజన సహకార సంఘం ఈ ప్రాంత గిరిజనులకు అటవీ ఉత్పత్తులపై అనేక రకాలుగా అవగాహన కల్పిస్తూ అభివృద్ధికి తోడ్పాటునందించింది. ఈ నేపథ్యంలో గత కొన్ని సంవత్సరాలుగా గిరిజన సహకార సంఘం కార్యాలయంలో విధులు నిర్వహించడం తో పాటు గోడౌన్ లో కూలీలుగా పనిచేస్తున్నారు. ఇటీవల గిరిజనులకు మాత్రమే పనిచేయడానికి అవకాశం ఉంటుందంటూ అధికారులు ఓ కార్యాలయ సిబ్బంది ని తొలగించినట్లు అలాగే హమాలీలుగా పనిచేస్తున్న వారితోపాటు కొంతమంది కార్యాలయ సిబ్బందిని తొలగించే ప్రయత్నం జరుగుతున్నట్లు సమాచారం. దశాబ్దాల కాలంగా ఏర్పాటైన గిరిజన సహకార సంస్థ కార్యాలయంలో వివిధ వర్గాలకు సంబంధించిన వారు విధులు నిర్వహిస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని గిరిజనులే విధులు నిర్వహించాలంటూ తమ స్వార్థ ప్రయోజనాల కోసం కొత్త కొత్త నిబంధనలకు తెరలేపుతూ తమకిష్టమైన వారిని ఓలా లేని వారిని మరోలా చూస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అత్యవసర సమావేశానికి ఆంతర్యమేమిటో స్పష్టం చేస్తూ గిరిజనుల అభివృద్ధికి చేతన అందించాలని ప్రజలు కోరుకుంటున్నారు.? ఈ విషయంపై వుదయం ప్రతినిధి జిసిసి మేనేజర్ ను వివరణ కోరడానికి ప్రయత్నించగా అందుబాటులోకి రాలేదు?

# లంబాడిలకు మంత్రి పదవి ఇవ్వాలి



జయశంకర్ భూపాలపల్లి మార్చి 28(వుదయం ప్రతినిధి) తెలంగాణా రాష్ట్రంలో 35 లక్షల జనాబా కలిగిన లంబాడి ఎమ్మెల్యే లకు రెండు మంత్రి పదవి ఇచ్చి లంబాడీల ఆత్మగౌరవన్ని కాపాడాలని లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అజ్మీరా పూల్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని లంబాడి తాండలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ప్రభుత్వాలు లంబాడీలకు మొదటి విడతలోనే మంత్రి పదవులు ఇచ్చి గౌరవించాయాని,కానీ ఈ ప్రభుత్వం లంబాడి ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే విధంగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు వచ్చే మంత్రివర్గ విస్తరణలో లంబాడీలకు రెండు మంత్రిపదవులు ఇవ్వాలని కోరారు. రాష్ట్రంలో కులాల వారీగా ఎన్ని మంత్రి పదవులు కేటాయించారో పరిశీలించాలని, అగ్రవర్ణ కులాలకు మంత్రి పదవుల వరద కురిపించారని ఆరోపించారు సామాజికంగా చైతన్యం లేని కులాల వారికి ఎన్ని పదవులు ఇస్తారో పరిశీలించాలని తెలిపారు. సమస్యలు ఉన్న, ప్రాంతాలను, అభివృద్ధి పరచాలని ఉద్యమించే ఉద్యమ నాయకులు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు కేటాయించాలని ఉద్యమాలు చెసే దుస్థితి విడ్డూరంగా ఉందని ఈ విధంగా రాజ్యాంగాన్ని అవమానపరుస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వద్దనే అన్ని మంత్రి పదవులు పెట్టుకుంటే సమాజానికి ఏమి లాభామో ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో లంబాడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణలో పూర్తి మద్దతు పలికి ఎమ్మెల్యేలను గెలిపిస్తే మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానపాలు చేస్తున్నారని పూల్ సింగ్ నాయక్ వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లంబాడీలకు రెండు మంత్రి పదవులు ఇచ్చి తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని కోరారు . ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు బానోత్ శ్రీనివాస్ నాయక్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రాజకుమార్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు డెంగీ కుమార్ తదితరు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్ తో వృద్ధుల కేసులు పరిష్కారం...



జగిత్యాల మార్చి 28 (వుదయం ప్రతినిధి) కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం వెల్ముల ప్రకాష్ రావు రాధ తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ బాగోగులు చుసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు శుక్రవారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రం కు జిల్లాలోని మల్యాల పెగడపల్లి ధర్మపురి కోరుట్ల మేడిపల్లి మండలాలకు చెందిన ఆ కొడుకులు కూతుర్లను కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్థన పై పిలిపించి వయోవృద్ధుల చట్టం పై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు తల్లిదండ్రులను పోషించక నిరాదరణకు గురి చేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయోవృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని మాయ మాటలతో బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్ కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లిదండ్రులను తమ వెంట తీసుకెళ్లారు

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

## ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన గిరిజన నేతలు



వెల్దండ మార్చి 28 ( వు దయం ప్రతినిధి) లంబాడీలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని రాష్ట్ర శాసనసభలో ఆమోదానికి కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఎంపీ మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చిత్ర పటాలకు శుక్రవారం మండల కేంద్రంలోని శ్రీశైలం హైదరాబాద్ ప్రధాన రహదారిపై గిరిజన సంఘం నాయకులు పాలాభిషేకం నిర్వహించా రు. ఈ సందర్భంగా గిరిజన సంఘం నాయకులు మోతిలాల్ నాయక్ మూడవత్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు బాణా వత్ శంకర్ నాయక్ లు మాట్లాడారు..లంబాడి భాషను రాజ్యాంగంలోని 8 వ షెడ్యూల్లో చేర్చాలని శాసనసభలో ఏకగ్రీవ తీర్మానం చేసిన ముఖ్యమంత్రి కి జీవితాంతం లంబాడ బిడ్డలు రుణపడి ఉంటారని అన్నారు. శాసనసభలో చేసిన తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి గోర్ బోలి భాషను 8 వ షెడ్యూ ల్లో చేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కార్డు రామ్ అరుణ్ నాయ క్ నర్సింగ్ నాయక్ గోపాల్ నాయక్ భక్యా నాయక్ సుధీర్ నాయక్ రఘునాయక్ రవి నాయక్ లాలూ నాయక్ జయరాం నాయక్ సాల్య నాయక్ ఛంద్యా నాయక్ పంతు నాయక్ మణిపాల్ నాయక్ కీమ్య నాయక్ గోపాల్ నాయక్ చందు నాయక్ సీత్య నాయక్ విజయ్ నాయక్ లక్ష్మణ్ నాయక్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# చక్కెర ఫ్యాక్టరీ గురించి మాట్లాడే అర్హత కోరుట్ల ఎమ్మెల్యేకు లేదు..

**షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కట్టుబడి ఉంది...**
**షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది...**
**180 కోట్ల బ్యాంకు బకాయిలు కూడా చెల్లించడం జరిగింది...**
**దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఎమ్మెల్యే సంజయ్ షుగర్ ఫ్యాక్టరీ కోసం అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉంది...**
**పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్**



కోరుట్ల మార్చి 28 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో గల ఏకైక రైతు ఆధారిత పరిశ్రమ అయినటువంటి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ అన్నారు గురువారం కోరుట్ల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గురువారం షుగర్ ఫ్యాక్టరీ గురించి అసెంబ్లీలో ప్రస్తావించడం విడురంగా ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అట్టి కమిటీ షుగర్ ఫ్యాక్టరీని సందర్శించిన విషయం అందరికీ తెలిసిందేనన్నారు కాంగ్రెస్ పార్టీ షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణ కోసం ఇప్పటివరకు 180 కోట్ల బ్యాంకు బకాయిలను కూడా చెల్లించడం జరిగిందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీ పునరుద్ధరణను కమిటీ ఆధ్వర్యంలో ఫ్యాక్టరీ పున ప్రారంభం చేపట్టబోతున్నామని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దయ్యాలు వేదాలు వల్లించినట్లు ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ విషయమై అసెంబ్లీలో ప్రస్తావించడం విడ్డూరంగా ఉందన్నారు గత ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీ కోసం చేసిన అప్పు బకాయిలను కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చెల్లించడం జరిగిందన్న విషయాన్ని గుర్తు చేశారు గత ప్రభుత్వ హయాంలో నడుస్తున్న ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని మూసి వేయించిన ఘనత కల్వకుంట్ల కుటుంబానికే దక్కుతుందన్నారు గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే 100 రోజుల్లోగా ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారంభింపజేస్తానని లేకుంటే ఆ గేటు కే ఉరి వేసుకుంటానని మాట ఇచ్చి తప్పడం జరిగిందన్నారు కేవలం కల్వకుంట్ల కుటుంబం రాజకీయ లబ్ధి కోసమే ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ ప్రస్తావన తీసుకొస్తున్నారే తప్ప వారు చేసింది ఏమీ లేదన్నారు ఇప్పటికైనా రైతులను ప్రజలను పక్కదో పట్టించడం మానుకోవాలన్నారు అంతేకానీ లేనిపోని అపోహాలను ప్రజల్లో రైతుల్లో సృష్టించి సమస్యను పక్కదోవ పట్టించకుండా అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేయాలని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ హితవు పలికారు

## సీఎం రేవంత్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలసిన ఎమ్మెల్యే జారె



మార్చి 28 దమ్మపేట, (వుదయం ప్రతినిధి): తెలంగాణ సెక్రటేరియట్ ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణం సమాచార పౌరసంబందాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి అశ్వారావుపేట నియోజకవర్గంలో శాంతిభద్రతలు మరింత మెరుగుపరచడం కొరకు ఐదు మండలాలను కలిపి నియోజకవర్గ పరిధిలో డి.ఎస్.పి కార్యాలయం ఏర్పాటు చేయాలని ప్రస్తుతమున్న అశ్వారావుపేట దమ్మపేట మండలాల సి, ఐ, కార్యాలయం కొనసాగించాలని అదేవిధంగా నూతనంగా చంద్రుగొండ ములకలపల్లి అన్నపురెడ్డిపల్లి మండలాల పరిధిలో సి, ఐ, కార్యాలయం ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కి వినతిపత్రం అందించిన అశ్వరావుపేట శాసనసభ్యులుజారె ఆదినారాయణ

# మహిళలకు ఆర్ధిక స్వావలంబన కూటమి లక్ష్యం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వు దయం ప్రతినిధి (బోడపాటి వరప్రసాద్ )మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తెలిపారు. శుక్రవారం ఆయన రామచంద్రపురం పట్టణం ఆర్డీవో కార్యాలయం లోని శ్రీ శక్తి భవనం, శివాలయం వీధిలోని ఎంఈఓ ఆఫీస్ నందు ఏర్పాటుచేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 6 ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని.. ఈరోజు 2 కేంద్రాలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఒక్కో కేంద్రంలో 120 మంది 18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు 3 నెలలపాటు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచల వారీగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 వరకు, మరలా మధ్యాహ్నం 1 నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ప్రత్యేక ట్రైనర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు తప్పకుండా హాజరైన నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని.. కనీసం 75 శాతం హాజరు కలిగిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు.



సమాజంలో మహిళలపై సానుభూతి ఉందని.. మహిళలు మాత్రమే బట్టలు కుడతారని తెలిస్తే వారికి ఉపాధి కల్పించాలని మహిళలకే బట్టలు కుట్టమని ఆర్డర్లు వచ్చే అవకాశం ఉందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి కుట్టడానికి బట్టల ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన 40 సంవత్సరాల లోపు వితంతువులకు ఎంబ్రాయిడరీ కోర్స్ ఉచితం గా నేర్పిస్తూ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రోజుకు 300 రూపాయలు వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. త్వరలో రామచంద్రపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాలలో నియోజకవర్గంలోని 10, ఇంటర్ చదువుకున్న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఏడాదికి సుమారు 1,75,000 మంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్డిఓ డి అఖిల, బీసీ కార్పొరేషన్ కోఆర్డినేటర్ కే ఈశ్వర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు మహిళలు పాల్గొన్నారు

## ఎనిమిది మంది విద్యార్థులు అగ్ని వీర్ కు ఎంపిక.

సైనిక్ స్కూల్ ప్రిన్సిపల్ గట్ల సురేందర్.



ఖానాపురం మార్చి 28 వుదయం ప్రతినిధి. మండలంలోని అశోక్ నగర్ శివారులోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ లో చదువుకుంటున్న 8 మంది విద్యార్థులు అగ్ని వీర్ కు ఎంపిక అవ్వడం సైనిక్ స్కూల్ కే గర్వకారణమని ప్రిన్సిపల్ గట్ల సురేందర్ తెలిపారు. అగ్ని వీర్ కు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపాల్ తోసహా అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థులను అభినందించారు. అగ్ని వీర్ కు ఎంపికైన డిగ్రీ విద్యార్థులు జె అభిలాష్, డి రాజేందర్, కె సాయికుమార్, కే ఆనంద్, కె అంజి, ఆర్ ఆకాష్, బి శ్రావణ్, వై ఈశ్వర్ లు ఎంపిక అవ్వడం సంతోషంగా ఉందని తెలిపారు. 8 మంది విద్యార్థులు అగ్ని వీర్ కు ఎంపికవడానికి సహకరించిన వరంగల్, కరీంనగర్ జిల్లా రీజినల్ కోఆర్డినేటర్కు సైనిక్ స్కూల్ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ స్వామి, స్కూల్ ప్రిన్సిపాల్ ఉప్పలయ్య, డిగ్రీ వైస్ ప్రిన్సిపల్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిర్మాణానికి 10 వేల ఆర్థిక సహాయం

మాజీ సర్పంచ్ మొక్తాల శేఖర్



వెల్దండ మార్చ్ 28 (వు దయం ప్రతినిధి) మండల పరిధిలోని మర్రి గుంత తండాలో నూతనంగా నిర్మిస్తున్న ముత్యాలమ్మ ఆలయ నిర్మాణానికి కుప్పగండ్ల మాజీ సర్పంచ్ సింగల్ విండో డైరెక్టర్ మోక్తాల శేఖర్ 10 వేల రూపా యల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భం గా శేఖర్ మాట్లాడారు.. ఉమ్మడి కుప్పగండ్ల గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందు బాటలో ఉండి సహాయ సహకారాలు అందజే స్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు మెంబర్లు చందులాల్ చందర్ గోపి నాయక్ బొజ్జ నాయక్ జయేందర్ పంతు రామ్ సింగ్ రవి మణిపాల్ తావురియా నాయక్ తండవాసులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి కామ్రేడ్ రావి వీర వెంకయ్య 33వ వర్ధంతి

మార్చి 28 దమ్మపేట, (వుదయం ప్రతినిధి) దమ్మపేట మండలం ముష్టి బండ, గ్రామంలో శుక్రవారంసిపిఎం పార్టీ నాయకులు అమరజీవి కామ్రేడ్ రావి వీర వెంకయ్య గారి. 33. వ. వర్ధంతి మండల కమిటీ సభ్యులు ముష్టిబండ గ్రామ శాఖ కార్యదర్శి కొలిక్కిపోగు శ్రీనివాసరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెర పార్టీ పుల్లయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ముందుగా వీర వెంకయ్య స్మారక స్థూపం వద్ద పార్టీ జెండాను పుల్లయ్య ఎగరవేశారు చిత్రపటానికి సీనియర్ నాయకులు ఎండ్రాతి అప్పారావు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు తదనంతరం జరిగిన వర్ధంతి సభలో జిల్లా సెక్రటేరియట్ మెంబర్ కొక్కిరపాటి పుల్లయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే మహత్తరమైన మార్క్సిస్టు సిద్ధాంతాన్ని నమ్మి ఎర్రజెండా చేతబట్టి తన ప్రాణం ఉన్నంతవరకు పేద ప్రజలు కష్టజీవులు కార్మికులు రైతులు వివిధ వర్గాల పేద ప్రజల కోసం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించారని ఆయన అన్నారుఆనాటి సత్తుపల్లి డివిజన్ కార్యదర్శిగా జిల్లా రాష్ట్ర నాయకులుగా రావి, వీర వెంకయ్య పనిచేశారని ఆనాటి జమీందార్ జాకీర్ భూస్వాములకు వారి ఆగడాలకు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పేద ప్రజల తరఫున పనిచేశారని ఆదర్శనీయుడని మహానుభావుడని ఘనంగా నివాళు లర్పించారు ఈ వర్ధంతి సభలో జిల్లా కమిటీ సభ్యులు పిట్టల అర్జున్



రావు మాజీ జిల్లా కమిటీ సభ్యులు దొడ్డ లక్ష్మీనారాయణ మండల కార్యదర్శి మరియు జిల్లా కమిటీ సభ్యులు మొరంపూడి శ్రీనివాస్ రావు వక్తలుగా మాట్లాడారు కోకోలకుంట్ల చిట్యారావు. కొలికి పోగు జగపతిరావు మోరంపూడి కేశవరావు రావి వీర వెంకట కుమార్, జోనె బోయిన శ్రీనివాస్ రావు, ఆరు కుట్ట రాంప్రసాద్, కొలికి పోగు లక్ష్మీనారాయణ, కే లచ్చన్న,తంగెళ్ళమూడి రమేష్, నాగు, చీకటి వెంకట లక్ష్మీనారాయణ, జగన్నాథపు శ్రీనివాసరావు, నారపోగు అనిల్ కుమార్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు

## సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న



ఆలంపూర్ మార్చి 28 (వుదయం ప్రతినిధి)అయిజ మండలం ఉప్పల గ్రామంలో నూతన సీసీ రోడ్డు పనులను శుక్రవారం మండల అధ్యక్షుడు ఉత్తనూర్ జయన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిసి రోడ్డు పనులను నాణ్యతతో వేసి ప్రజలకు త్వరలో అందుబాటులోకి తేవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు భాస్కర్ గౌడ్, లక్ష్మన్న, మాజీ ఎంపిటిసి కృపానందం, ఉప్పల్ క్యాంప్ మహేష్, తిమ్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు అండగా ఉంటాం

**దెందుకూరు సహకార సంఘం అభివృద్ధి లక్ష్యం**

**సహకార సంఘం మహాజన సభలో దెందుకూరు సొసైటీ ఛైర్మన్ కోట వెంకటకృష్ణ**




మధిర మార్చి 28 (వుదయం ప్రతినిధి)ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకట కృష్ణ అన్నారు. శుక్రవారం మండల పరిధి దెందుకూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం మహాజన సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న కోట వెంకటకృష్ణ మాట్లాడుతూ,ప్రభుత్వ సహకారంతో సంఘం అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు సకాలంలో రుణాలు అందించడంతోపాటు సబ్సిడీ ఎరువులు,విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రుణమాఫీ కింద రూ. 3,50,00,000/ – రుణమాఫీ అయిందని తెలిపారు. సంఘం ఖాతాదారులు సంఘంలో తీసుకున్న రుణాలు క్రమం తప్పకుండా చెల్లించి సంఘం ఆర్థిక ఎదుగుదలకు తమ తోడ్పాటు అందించాలని కోరారు. సంఘం అభివృద్ధి లక్ష్యంగా సంఘం పాలకవర్గంతో పాటు సిబ్బంది పని చేస్తున్నారని అందుకు సంఘం లాభాల బాటలో ఉందని అన్నారు. సమావేశంలో ఖాతాదారులు అడిగిన పలు ప్రశ్నలకు అధ్యక్షులు వెంకటకృష్ణ సమాధానాలు చెప్పారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ సబ్ రిజిస్టర్ ఏడుకొండలు,సంఘం సెక్రెటరీ నెలకుదుటి వెంకటేశ్వరరావు,ఏ ఎస్ ఎస్ ఇ సెక్రెటరీ అయితం శ్రీనివాసరావు,సంఘం డైరెక్టర్లు,సంఘం సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలి...

**భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి**



కోరుట్ల మార్చి 28 (వుదయం ప్రతినిధి) ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఆకల వర్షాలతో నష్ట పోయిన పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్ కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం శుక్రవారం నిర్వహించగా ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కిషన్ మోర్చ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చ లేదని ఆరోపిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఫసల్ బీమా ను తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంప్లిమెంట్ చెస్తే తెలంగాణ రైతులకు నష్ట పరిహారం వచ్చేదని ఆరోపించారు ఈఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభక్క రాజన్న సిరిసిల్ల జిల్ల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గోపి భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి అన్నాడి జలపతి రెడ్డి బీజేపీ సీనియర్ నాయకులు బద్దం రాఘవ రెడ్డి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు ఆరే భుమేశ్ భారతీయ జనతా పార్టీ వివిధ హొదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్ధరాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం...

**అర్ధరాత్రి సమయంలో జిల్లా ఆకస్మిక తనిఖీ...**

**జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్**

జగిత్యాల మార్చి 28 (వుదయం ప్రతినిధి) శాంతి భద్రతల పరిరక్షణకు గస్తీని మరింత ముమ్మరం చేసి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా బ్లూ కోల్ట్స్ పెట్రోకార్ వాహనాలతో నిరంతర గస్తీ నిర్వహిస్తూ అదనంగా నైట్ బీట్ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పెట్రోలింగ్ నిర్వహిస్తున్నట్లు జిల్లా సుపరెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ తెలిపారు గురువారం రాత్రి ఒంటి గంట సమయంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని జగిత్యాల కోరుట్ల మెట్పల్లి ప్రాంతాల్లో పెట్రోలింగ్ వ్యవస్థను స్వయంగా





పరిశీలించి పలు సూచనలు చేశారు ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్ధరాత్రి సమయంలో సమర్థవంతమైన పెట్రోలింగ్ ద్వారా ప్రజలో భద్రత భావాన్ని పెంపొందించడం జిల్లా పోలీసుల లక్ష్యమని రాత్రి సమయంలో నిఘా మరింత పటిష్టం చేస్తూ సమయానుకూల చర్యలు తీసుకోవడం ద్వారా చాలా వరకు నేరాలను నియంత్రించవచ్చునన్నారు చట్ట వ్యతిరేక కార్యకలాపాలు దొంగతనాల నివారణ గురించి పెట్రోలింగ్ వ్యవస్థను మరింత పటిష్ట పరచడం జరిగిందని దీని ద్వారా జిల్లాలోని ప్రజలు ప్రశాంతంగా ఉండేందుకు అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు

# గల్ఫ్ కార్మికుడికి ఆపన్న హస్తం...

**కిడ్నీ మార్పిడి ఆపరేషన్ కొరకై 5 లక్షల ఎల్ఓసి మంజూరు..**

**ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

కోరుట్ల మార్చి 28 (వుదయం ప్రతినిధి) జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలోని భీమారం మండలంలోని మన్నెగూడెం గ్రామానికి చెందిన జమ్మికుంట మహేందర్ గత కొంతకాలంగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు సంబంధిత సమస్యపై వైద్యులను సంప్రదించగా కిడ్నీ మార్పిడి చేయవలసిందిగా వైద్యులు తెలుపగా అనారోగ్య సమస్యల వలన అత్యవసర చికిత్స అవసరం ఉన్నదని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు తెలియజేయగానే తక్షణమే స్పందించి హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలోని వైద్య సిబ్బందితో చర్చలు జరిపి ప్రత్యేకమైన చికిత్స అందించవలసిందిగా ఆదేశిస్తూ ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయంగా వెంటనే వైద్య ఖర్చులకు 5 లక్షల రూపాయల ఎల్ఓసి మంజూరు చేపించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అత్యవసర ఆరోగ్య చికిత్స నిమిత్తం ఎల్ఓసి మంజూరు చేయించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు

# అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడిటేషన్ అందేలా కృషి చేస్తాం,

**-టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్.**

**-ప్రతి ఒక్క జర్నలిస్టుకు యూనియన్ అండగా ఉంటుంది.**

వనపర్తి జిల్లా న్యూస్ మార్చి 28 ( వుదయం ప్రతినిధి): జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత వనపర్తి జిల్లాదే. యూనియన్ ఏ పార్టీకి అనుబంధం కాదు... ఏ పార్టీకి వ్యతిరేకం కాదు. జర్నలిస్టు ముసుగులో బ్లాక్ మెయిల్ చేస్తే సహించేది లేదు.

జిల్లా కేంద్రంలో భారీ సంఖ్యలో సభ్యత్వ నమోదు కార్యక్రమం. అర్హులైన జర్నలిస్టుల అందరికీ కచ్చితంగా అక్రిడిటేషన్ కార్డులు అందించేలా కృషి చేస్తామని టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి గుండ్రాతి మధు గౌడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో టీయూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమం మన్యం, అరుణ్ రాజ్, కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మధు గౌడ్ మాట్లాడుతూ..... జర్నలిజం వృత్తిలో ఉంటూ నిజమైన వార్త కథనాలను రాస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉంటున్న వారందరికీ యూనియన్ ఎప్పుడు అండగా ఉంటుందని అన్నారు.



అక్రిడిటేషన్ కార్డులను కొన్ని శక్తులు అంగట్లో సరుకుగా మార్చాయని, జర్నలిజం పరువు ప్రతిష్టలను దిగజార్చుతున్న అలాంటి శక్తులకు తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో వెలువడిన అక్రిడిటేషన్ జీవో అప్రాజస్వామికంగా ఉందని కొందరు కోర్టును ఆశ్రయించడం వల్ల అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఆలస్యమవుతుందన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సీనియర్ పాత్రికేయులతో కూడిన కమిటీ సమావేశమై కొత్త నియమ నిబంధనలు రూపొందించి ప్రభుత్వం ముందు ఉంచడం జరిగిందన్నారు. ఈ నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వర్క్ చేస్తున్న ప్రతి ఒక్క జర్నలిస్టుకు తప్పకుండా అక్రిడిటేషన్ కార్డులు ఇప్పించేందుకు యూనియన్ ముందు వరుసలో ఉంటుందన్నారు. ఇటీవల కాలంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఫైనాన్స్ మినిస్టర్, అదేవిధంగా హెల్త్ మినిస్టర్ లను కలిసి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు (%జీనూ% )మంజూరు చేయాలని కోరగా మంత్రులు సానుకూలంగా స్పందించిన విషయాన్ని మధు గౌడ్ గుర్తు చేశారు. అంతేకాకుండా జర్నలిస్టు పిల్లలకు ఉచిత విద్య అందించిన ఘనత కూడా వనపర్తి జిల్లాకే దక్కిందన్నారు. ఇటీవల జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల కుటుంబాల కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం కావడమే కాకుండా ఇతర జిల్లాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఐజేయు యూనియన్ ఏ రాజకీయ పార్టీకి అనుబంధం కాదని, అలాగే వ్యతిరేకం కూడా కాదన్నారు. నిజాలను నిర్భయంగా వార్త కథనాలు రాయడం తప్పు కాదు కానీ, వార్తలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేస్తే మాత్రం సహించేది లేదని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలో మండలాల వారీగా సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసుకున్నామని, తాజాగా జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ కార్యక్రమానికి భారీ సంఖ్యలో జర్నలిస్టులు హాజరు కావడం యూనియన్ పై ఉన్న నమ్మకాన్ని మరింత చాటి చెప్పిందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఇంత గొప్పగా ఏర్పాటుచేసిన నిర్వాహకులు లక్ష్మణ్, మన్యం, అరుణ్ రాజ్, కుమార్ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డి మాధవరావు, సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి, పోలిశెట్టి బాలకృష్ణ, ఉషన్న, పొర్ణారెడ్డి, శ్రీనివాసరావు, కొంతం ప్రశాంత్, రాజు, భాస్కర్, దినేష్, విజయ్, యాదిరెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు శివ, అంజి, నరసింహ రాజు, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫాస్టర్ ప్రవీణ్ కుమార్ మృతిపై అనుమానాలు నివృత్తి చేయాలి

**ఎమ్మార్వో జ్యోతికి వినతిపత్రం అందజేసిన క్రైస్తవ సంఘాలు**



అలంపూర్ మార్చి 28 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో ఎం.బి చర్చి రెవరెండ్ పాస్టర్ సీమోను, సంఘ పెద్దల ఆధ్వర్యంలో మండలంలోని అన్ని చర్చిల పాస్టర్ లతో కలిసి శుక్రవారం పగడాల ప్రవీణ్ కుమార్ మృతిపై ఎన్నో అనుమానాలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయాలంటూ ఎం బి చర్చి నుండి మండల తహసిల్దార్ కార్యాలయం వరకు నిరసన తెలుపుతూ క్రైస్తవ సంఘాల నాయకులు, క్రైస్తవులు, ప్రజా సంఘాల నాయకులు, పెద్ద ఎత్తున ర్యాలీ చేపట్టారు. అనంతరం మండల తహసిల్దార్ ఎన్ జ్యోతికి క్రైస్తవ సంఘాల నాయకులు వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పగడాల ప్రవీణ్ కుమార్ గత నెలలోనే మతోన్మాదుల నుండి ప్రాణహాని ఉందని బహిరంగ గానే వీడియో ద్వారా తెలపాడని అన్నారు. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని వారు మండిపడ్డారు. మతోన్మాది రాధాకృష్ణ అలియాస్ మోహన్ దాస్ క్రైస్తవులపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు గాను రెండు తెలుగు రాష్ట్రాల క్రైస్తవులు, పాస్టర్లు ఆయనపై పోలీస్ స్టేషన్లో కేసు వేయడానికని రాజమండ్రి నుండి విశాఖపట్నంకి వెళుతున్న సమయంలో యాక్సిడెంట్ అయ్యి చనిపోయాడు అంటూ వార్తలు వచ్చాయి. ఈ విషయమై వెనువెంటనే యాక్సిడెంట్ అయిన సంఘటన స్థలాన్ని అనేక మంది పాస్టర్లు నిపుణులు అక్కడికి వెళ్లి చూడగా అది యాక్సిడెంట్లా అనిపించలేదని అన్నారు.ఆయన మృతి పై ఎన్నో అనుమానాలు ఉన్నాయి. కాబట్టి మాకు నివృత్తి చేయవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఇది ముమ్మాటికి మతోన్మాదుల పని అయి ఉంటుందని అనుమానాలు ఉన్నాయి. క్రైస్తవులపై దాడులు చేయడం చర్చిలపై దాడులు చేయడం పాస్టర్ పై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని అన్నారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసి నిందితులను కఠినంగా శిక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు కమిటీ పెద్దలు, వివిధ గ్రామాల పాస్టర్లు, ప్రజాసంఘాల నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గొంతేత్తే కళాకారుల బాధలను గొంతు విప్పి చెప్పిన నాయకులకు రుణపడి ఉంటాం



జన్నారం, మార్చ్ 28 (వుదయం విలేఖరి ) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్,ఎమ్మెల్యే శేరి సుభాష్ రెడ్డి లకు రుణపడి ఉంటామని నిరుద్యోగ ఉద్యమ కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు లింగంపెల్లి రాజలింగం, కొండుకూరి రాజు లు అన్నారు.తెలంగాణ నిరుద్యోగ ఉద్యమ కళాకారుల యాక్షన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారంరోజున జన్నారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ శాశన మండలి శాసనసభలో సాంస్కృతిక సారధిలో నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ నిండు సభలో మాట్లాడిన సిర్పూర్ కాగజ్ నగర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ అదేవిధంగా మెదక్ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి లకు మంచిర్యాల జిల్లా నిరుద్యోగ ఉద్యమ కళాకారుల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ ఏర్పడి12 ఏండ్లు గడిచిన గత ప్రభుత్వం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగ కళాకారులను మభ్యపెడుతూ ఏండ్లు గడుపుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం వైఖరి మార్చుకొని తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగ ఉద్యమ కళాకారులకు ఉద్యోగాలిచ్చి ఆదుకోవాలని లేని పక్షంలో తెలంగాణ వ్యాప్తంగా ధర్నాలు-రాస్తా రోకోలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కళాకారులు ఆవునూరి సత్యం,గూడ రాజేందర్, కొల్లూరి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల మైదానాన్ని శుభ్రం చేసిన ఎన్ఎస్ఎస్ విద్యార్థులు.



యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 28 వుదయం ప్రతినిధి: ఎన్. ఎస్. ఎస్. ప్రత్యేక శిబిరం లో భాగంగా మూడవ రోజు శుక్రవారం రఘునాథపురం ప్రాథమిక పాఠశాల హలో మైదానాన్ని శుభ్రం చేశారు. కంప చెట్లను తొలగించి పాఠశాల మైదానంను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్తి రెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రోగ్రామ్ ఆఫీసర్ అనిల్ కుమార్ లు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, కరెస్పాండంట్ కమటం రమేశ్ వివరాలు చెప్పారు.

# తహసిల్దార్ ఇంద్రకర్ అనితను సత్కరించిన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు .



యాదాద్రి భువనగిరి/రాజాపేట, మార్చి 28 వుదయం ప్రతినిధి: రాజపేట తహసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన ఇంద్రకర్ అనిత ను శుక్రవారం బిజెపి, టిఆర్ఎస్ పార్టీలవారు వేరువేరుగా సత్కరించారు. రాజపేట భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నూతనంగా వచ్చిన రాజపేట మండల తహసీల్దార్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేకల రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గాండ్ల నర్సింగరావు, దాచేపల్లి శ్రీనివాస్, రేణిగుంట తాజా మాజీ ఉపసర్పంచ్ బూర్గు శేకర్ రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర నాయకులు భూక్య శ్రీను నాయక్, సాదన బోయిన శెంకర్, మెండు భగవాన్ రెడ్డి, మార్క శివ, బొంగోని నర్సయ్య, పుప్పాల నరేష్, శాపురం శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు. టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు ఎర్రగోకుల జస్వంత్, ముదిరాజ్ సంఘం మండల శాఖ అధ్యక్షులు పులి చంద్రమౌళి తదితరులు ఉన్నారు.

# యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి



గద్వాల మార్చి 28 (వుదయం ప్రతినిధి)యువత స్వయం ఉపాధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీ, ఈబిసి, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కలిపించనున్నట్లు కలెక్టర్ తెలిపారు. అర్హులైన అభ్యర్థులు 2025 ఏప్రిల్ 5 లోపు ఓబీఎమ్ఎమ్ఎస్ పోర్టల్ ( https://tgobmms.cgg.gov.in ) ద్వారా తమకు వర్తించే సంబంధిత కార్పొరేషన్‌లో ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్పొరేషన్ల వారీగా పథకాల వివరాలు పోర్టల్‌లో పొందుపర్చబడినందున, దరఖాస్తు దారులు జాగ్రత్తగా పరిశీలించి తమ అర్హతకు అనుగుణంగా పథకాన్ని ఎంచుకోవాలన్నారు. ఈ పథకానికి గ్రామీణ ప్రాంతాల్లో ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ, మున్సిపాలిటీ, నగర పంచాయతీల్లో రూ.2 లక్షల లోపు ఉండాలన్నారు. వ్యవసాయేతర పథకాలకు 21-55 సంవత్సరాలు, వ్యవసాయ సంబంధిత పథకాలకు 21-60 సంవత్సరాలు వయస్సు పరిమితిగా ఉండగా, ఒక రేషన్ కార్డు కలిగిన కుటుంబంలో ఒక్కరికి మాత్రమే దరఖాస్తు చేసే అర్హత ఉంటుందని తెలిపారు. ఒంటరి మహిళలు, వితంతువులు, వికలాంగులకు ఈ పథకం అమలులో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వబడుతుందని అన్నారు. దరఖాస్తుదారులు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, పాన్ కార్డు, పాస్‌పోర్ట్ సైజు ఫోటో, వ్యవసాయ సంబంధిత పథకాల కోసం పట్టా పాసు పుస్తకం, దివ్యాంగుల కోసం సదరం, దరఖాస్తుదారుని మొబైల్ నంబర్ వంటి అవసరమైన ధృవపత్రాలు ఉండాలని సూచించారు. స్వయం ఉపాధికి ప్రభుత్వ రాయితీతో పాటు బ్యాంకు రుణం అందుబాటులో ఉంటుందని తెలిపారు. యూనిట్ ధర రూ.50,000/- లోపు ఉంటే 100% రాయితీ, రూ.50,001-రూ.1,00,000 వరకు 90% రాయితీ, 10% బ్యాంకు రుణం, రూ.1,00,000-రూ.2,00,000 వరకు 80% రాయితీ,20% బ్యాంకు రుణం, రూ.2,00,000-రూ.4,00,000 వరకు 70% రాయితీ, 30% బ్యాంకు రుణం లభిస్తుందని తెలిపారు. మైనర్ ఇరిగేషన్ పథకాల కోసం బ్యాంకు రుణం లేకుండా 100% రాయితీ అందుబాటులో ఉంటుందని తెలిపారు. దరఖాస్తును ఓ బి ఎమ్ ఎమ్ ఎస్ పోర్టల్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని అవసరమైన ధృవపత్రాలతో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారికి లేదా మున్సిపల్ కమిషనర్ కు సమర్పించాలన్నారు. అభ్యర్థులు ఏవైనా సందేహాల నివృత్తి కోసం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం లేదా ఎస్సీ కార్పొరేషన్ కార్యాలయంను సంప్రదించాలని సూచించారు.

# కాల్వల కోసం అందించిన భూమిని తిరిగి ఇవ్వాలంటూ ధర్నా.

**సిపిఐ ఆధ్వర్యంలో కార్యక్రమం.. మద్దతిచ్చిన బిఆర్ఎస్.**




యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 28 వుదయం ప్రతినిధి:రాజపేట మండలం బేగంపేట గ్రామం రైతులు రాజపేట ఎమ్మార్వో ఆఫీసు ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు కింద కాలువల కోసం దాదాపు 80 ఎకరాల భూమి 70 మంది రైతులు ఇచ్చారని, కాళేశ్వరం కాల్వ భూ సేకరణ చేసి భూమిని దరణి నుండి తొలగించినట్లు చెప్పారు. ఆరు సంవత్సరాల నుండి రైతుల భూమి ప్రభుత్వ ఖాతాలోకి వెళ్లిపోయిందని, రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా రైతుల భూమిని ప్రభుత్వం ఆధీనంలోకి వెళ్లిపోయిందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ మండల కార్యదర్శి చిగుళ్ల లింగం మాట్లాడుతూ రైతుల నుండి తీసుకున్న భూమిని వెంటనే రైతులకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పార్టీ చేస్తున్న ధర్నాకు టిఆర్ఎస్ పార్టీ పూర్తి మద్దతు తెలిపిందన్నారు. అనంతరం తహసిల్దార్ ఇంద్రాకర్ అనితకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమానికి మద్ద తెచ్చిన టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్, ఎస్సీ సెల్ నాయకులు ఎర్రగోకుల జస్వంత్, రైతు అంకతి సుదర్శన్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల కార్యదర్శి మూల పోచయ్య, టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేశ

జస్వంత్, ఒగ్గు కరుణాకరు పాల్గొన్నారు. రైతులు ప్రభాకర్, ఉప్పలయ్య, లచ్చులు, పద్మ, గోనె బాలయ్య, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

**ఉచిత పాలిటెక్నిక్ ఉచిత పాలిటెక్నిక్,టీఎస్ ఆర్జెసి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి:మాగి. గురవయ్య,పందిరి నాగిరెడ్డి.**



కోదాడ,మార్చి 28(వుదయం) అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం (ఏఏఎస్ కే ), కోదాడ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెస్ కళాశాల లో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్,టీఎస్ ఆర్ జెసి శిక్షణ కార్యక్రమ కరపత్ర ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చిలుకూరు మండల విద్యాధికారి మాగి గురువయ్య,ఎమ్మెస్ కళాశాల కరస్పాండెంట్ పందిరి.నాగిరెడ్డిలు పాల్గొని కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు.గత 15 సంవత్సరాల నుండి అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇస్తూ,రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధిస్తున్న అంబేద్కర్ ఆశయ సాధన కేంద్రం( ఆస్క)ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పాలిటెక్నిక్ టీఎస్ ఆర్ జెసి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆస్క అధ్యక్షురాలు బల్గూరి స్నేహ దుర్గయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆస్క ప్రధాన కార్యదర్శి మాతంగి ప్రభాకర్ రావు,కోర్స్ డైరెక్టర్ యలమర్తి శౌరి,కోర్స్ కో ఆర్డినేటర్ గంధం బుచ్చారావు, పిడమర్తి వెంకటేశ్వర్లు, నందిపాటి సైదులు, కుడుముల స్వామి దాసు,అమరబోయిన వెంకటరత్నం,మేళ్లచెరువు వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న డిఏలు పిఆర్సి ని వెంటనే ప్రకటించాలి,

**పి ఆర్ టి యు దమ్మపేట మండల శాఖ,**

మార్చి 28 దమ్మపేట ఉదయం ప్రతినిధి, పి,ఆర్, టి,యు దమ్మపేట మండల శాఖ ఆధ్వర్యంలో దమ్మపేట మండలం శుక్రవారం రోజు ఉదయం 12 గంటలకు స్థానిక డిప్యూటీ తాసిల్దార్ వాణి కి, మెమోరాండం ఇవ్వటం జరిగింది ఈ సందర్భంగా పి ఆర్ టి యు సభ్యులు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న డి ఏలు పి. ఆర్ .సి .ని వెంటనే ప్రకటించాలని జిపిఎఫ్ పార్ట్ ఫైనల్ మరియు లోన్లు దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్నందున వెంటనే రిలీజ్ చేయాలని ఇటీవల పాల్వంచ ఉపాధ్యాయులు పోదిలీ సత్యనారాయణ శ్రీమతి అకాల మరణానికి కారణం సంవత్సరం క్రితం అప్లై చేసిన జిపిఎఫ్ లోను మరియు ఎస్ ఎల్ శాంక్షన్ కాక మెరుగైన వైద్యం కోసం డబ్బులు అందక ఆమె మరణించడం జరిగింది ఇలాంటి సంఘటనలు పునారవతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం దేనిని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి ఎస్ ఎస్వీ ప్రసాద్, ఏ . వెంకటేశ్వరరావు , జిల్లా కార్యదర్శి బండి



శ్రీనివాసరెడ్డి, పిడి శ్రీనివాసరెడ్డి, బజ్జూరివెంకటేశ్వరరావు, స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ బాబురావు, రమణ, రమణాచారి, కృష్ణ మోహన్ నాగా చారి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్స్ సేవలు అభినందనీయం.

**-కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి.**

కోదాడ టౌన్ మార్చి 28(వుదయం) బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్స్ పేదల కొరకు అందిస్తున్న సేవలు అభినందనీయమని కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్ష కేంద్రాన్ని డి ఎం హెచ్ ఓ కోటాచలంతో కలిసి ఆమె సందర్శించి మాట్లాడారు. పేదలు వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం ఖర్చులు భరించలేని వారికి అత్యాధునిక సౌకర్యాలతో మొబైల్ వాహనం ద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ ఆరోగ్య సేవలు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. అనంతరం పరీక్షల గురించి అక్కడ



ఉన్న డాక్టర్లను సాంకేతిక సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మన శరీరంలో జరిగే మార్పులను గమనించుకుంటూ తరచూ డాక్టర్లను సంప్రదించి పరీక్షలు చేపించుకోవాలన్నారు. కాగా ఈ వ్యాధి నిర్ధారణ పరీక్ష కేంద్రంలో 300 మంది వరకు క్యాన్సర్ పరీక్షలు చేయించుకున్నట్లు డి ఎం హెచ్ వో కోటా చలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, డి సి హెచ్ ఎస్ వెంకటేశ్వర్లు,హాస్పిటల్ సూపరెండెంట్ డాక్టర్ దశరథ, డిప్యూటీ డి ఎం హెచ్ వో జయ మనోరి, బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ ఆదిత్య, డాక్టర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కమల్ రాజు



మధిర,మార్చి28(వుదయం ప్రతినిధి) అన్నప్రాసన కార్యక్రమానికి హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు. ఖమ్మంపాడు గ్రామ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు కుర్ర అప్పారావు మనవరాలు అన్నప్రాసన వేడుకలకు హాజరై ఆశీర్వదించిన ఖమ్మం మాజీ జడ్పీ చైర్మన్ బిఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్చార్జ్ లింగాల కమల్ రాజు. ఈ కార్యక్రమములో కమల్ రాజు గారితో పాటుగా బిఆర్ఎస్ నాయకులు చిత్తారు నాగేశ్వరరావు, చావా వేణుబాబు, అరిగే శ్రీనివాసరావు, వంకాయలపాటి నాగేశ్వరరావు, యన్నంశెట్టి వెంకట అప్పారావు, బొగ్గుల భాస్కర్ రెడ్డి, ఐలూరి ఉమామహేశ్వర్ రెడ్డి, కోన నరేందర్ రెడ్డి, పల్లపాటి కోటేశ్వరరావు, పుచ్చకాయల సీతారామయ్య, పరిశ శ్రీనివాసరావు తదితరులు పాల్గొని ఆశీర్వాదం తెలిపినారు.

# కిష్టాపూర్ పాఠశాలలో అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన



జన్నారం,మార్చ్ 28(వుదయం విలేఖరి) అగ్ని ప్రమాదాల నివారణ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని జన్నారం మండల అగ్నిమాపక శాఖ అధికారి డి.శ్రీనివాస్ అన్నారు.శుక్రవారం రోజున కిష్టాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వివిధ రకాల విపత్తులలో జరిగే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు.జాతీయ విపత్తు నిర్వహణ కార్యక్రమంలో భాగంగా వేసవికాలం దృష్ట్యా అధికంగా అగ్ని ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉంటుందని అలా జరిగినప్పుడు ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ఎలా ఎదుర్కోవాలో అటువంటి మెలకువలు చెప్పారు.అనంతరం అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శించిన విన్యాసాలు చూసి విద్యార్థులు విపత్తుల నుండి ఏ విధంగా తమకు తాము లేదా ఇతరులను రక్షించాలో తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు దాముక కమలాకర్, అగ్నిమాపక సిబ్బంది శివకుమార్,ఉదయ్ కిరణ్, ప్రశాంత్,శ్రీనివాన్,రమేష్, ఉపాధ్యాయులు గోవర్ధనచారి, రాజన్న, బుచ్చి లింగయ్య, ప్రకాష్ బానావత్, జ్యోతిశీల మణెమ్మ, నరహరి శర్మ, శ్రీనివాస్, రజితారాణి, కాంతయ్య, శ్రీనివాస్, అజీమ్, సుస్మిత, స్వప్న, విద్యార్థులు పాల్గొన్నారు.

# 66 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.3.3 కోట్లు ఎక్స్ గ్రేషియా విడుదల

**రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి**



హైదరాబాద్ మార్చి 28 ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 66 మంది గల్ఫ్ మృతుల వారసులకు రూ.5 లక్షల చొప్పున ప్రభుత్వం శుక్రవారం రూ.3 కోట్ల 30 లక్షల ఎక్స్ గ్రేషియాను వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా జమ చేశారని మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ అనిల్ ఈరవత్రి ఒక ప్రకటనలో తెలిపారు. సీఎం సూచన మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి (ఆర్థిక, ప్రణాళిక) కె. రామక్రిష్ణా రావుతో సమన్వయము చేసి నిధులు విడుదల చేయించానని అనిల్ తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 28 మంది, జగిత్యాల 19, కామారెడ్డి 9, నిర్మల్ 7, మెదక్, రంగారెడ్డి, సంగారెడ్డి జిల్లాలలో ఒక్కొక్కటి చొప్పున 66 మంది ఖాతాల్లో డబ్బులు జమ అయినవని వివరించారు. గతంలో 103 మందికి రూ.5 కోట్ల 15 లక్షలు విడుదల చేశారని తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 169 మందికి రూ.8 కోట్ల 45 లక్షలు చెల్లింపు జరిగిందని అనిల్ వివరించారు.

# శ్రీ భీమన్న మైదానంలో వేణుగోపాల్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్

బెల్లంపల్లి, మార్చి28 (వుదయం ప్రతినిధి) ఏప్రిల్ 03( గురువారం ) నుండి 05 (శనివారం) వరకు గోలేటి లోని శ్రీ భీమన్న మైదానంలో 36వ శ్రీ వేణుగోపాల్ స్మారక వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు బెల్లంపల్లి ఏరియా జిఎం ఎం విజయ బాస్కర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీల లో రాష్ట్రం లోని జట్ల తో పాటు కోల్ బెల్ట్ జట్లు పాల్గొననున్నాయని అయన తెలిపారు. 5న విజేతలకు బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. బెల్లంపల్లి ఏరియా లోని క్రీడాకారులు, క్రీడా అభిమానులు కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని జిఎం కోరారు.

# ఇప్ప వెంకటయ్య సేవలు ఆదర్శం అభినందనీయం.



యాదాద్రి భువనగిరి/ రాజాపేట మార్చి 28 వుదయం ప్రతినిధి: రాజపేట మండలం బొందుగుల ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఇప్ప. వెంకటయ్య సేవలు అభినందనీయం ఆదర్శమని పలువురు కొనియాడారు. ఆయన ఉద్యోగ విరమణ సందర్భంగా ఏర్పాటుచేసిన అభినందన సత్కార కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాలు ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు నాయకులు పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు బంధువులు పాల్గొని మాట్లాడారు. ఇప్ప వెంకటయ్య పద్మ దంపతుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ మాట్లాడుతూ నిరంబరుడు శ్రేయోభిలాషి బొందుగుల గ్రామంలో ప్రాథమిక పాఠశాల ఆదర్శంగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయుడు ఇప్ప వెంకటయ్య అన్నారు. తన 25 సంవత్సరాల పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని నుండి పదవి విరమణ పొందడం బాధాకరమని డీఈవో అన్నారు. విశ్రాంత పాధ్యాయుగా ఉండి పలు సామాజిక సేవా కార్యక్రమంలో పాల్గొనాలని డీఈవో సత్యనారాయణ చెప్పారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి గడసందుల మధుసూదన్, జిల్లా పిఆర్టి యు. ఎస్ అధ్యక్షులు కుంట్ల అమరేందర్ రెడ్డి, రాజపేట ఎంఈఓ చంద రమేష్, ఎంపీడీవో కె. నాగవేణి, నాయబ్ తహసీల్దార్ ఎస్. వెంకట్ రెడ్డి. బొందుగుల సంధ్యారాణి, ఉపాధ్యాయులు కే. రాజేశ్వరి ఆర్. అఖిల, విద్యా వాలంటరీ సువర్ణ, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానం చేశారు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, జంగిటి కృష్ణ, రఘునాథపురం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొంపెల్లి మనోజ్ కుమార్ బంధువుల ప్రధానోపాధ్యాయులు జే. ప్రభాకర్, పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శివకుమార్, రాజపేట స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు సట్టు జయంతి, రిటైర్డ్ ఎంఈఓ బల్ల దామోదర్, వంచ ఉపేందర్ రెడ్డి, జంగిటి కృష్ణ, బొమ్మ కంటి బాలరాజ్, పెంటపర్తి మాదవ రేడ్డి, మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్, మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి, బిజెపి మండల కన్వీనర్ షాపురం శ్రీశైలం గౌడ్, గ్రామ ప్రజలు ప్రముఖులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని ఇప్ప వెంకటేశ్వర్లు పద్మ దంపతులను గజమాలతో శాలువలతో మెమెంటులతో సన్మానం చేశారు.

# దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న వారందరికీ ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తాం

## – మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి



కోదాడ సూర్యాపేట మార్చి 28(వుదయం) హుజూర్నగర్ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో ఉగాది నాడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించబోయే సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుందని రాష్ట్ర నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమ ప్రారంభం హుజూర్నగర్ కేంద్రంగా జరగటం ప్రజల అదృష్టంగా భావిస్తున్నారన్నారు. రాజీవ్ గాంధీ ప్రాంగణ వేదిక బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్, ఐజి సత్యనారాయణ, ఎస్పి నరసింహ లతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ లీడర్లతో సభా ఏర్పాట్లపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మేరకు ఉగాది నుండి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం హుజూర్నగర్ నుండి ప్రారంభించటం ఓ అద్భుతమైన ఘట్టాన్ని ఆవిష్కరించ బోతుందన్నారు. రాష్ట్ర జనాభాలో 84 శాతానికి సన్న బియ్యాన్ని అందించబోతున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తరలిరావాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, కాంగ్రెస్ నాయకులు శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు లో మధిర సీనియర్ కళాకరులకు ఘన సన్మానం





మధిర మార్చి 28 (వుదయం ప్రతినిధి) రంగ స్థల దినోత్సవ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా తిరువూరులో మధిర కు చెందినసీనియర్ కళాకారులు పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, గడ్డం సుబ్బారావు లను ఘనంగా సన్మానించిన తిరువూరు కళాకారు లు కళా రంగంలో చేసిన సేవలకు గుర్తుగా సన్మానం జరిగింది. శ్రీ సీతారామాంజనేయ కళాపరిషత్తు స్థాపించి గడ్డం సుబ్బారావు ప్రతి సంవత్సరం రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక నాటక పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీయమని తిరువూరు కళాకారులు కొనియాడారు. కృష్ణ ప్రసాద్ , సుబ్బారావు గార్లను శాలువ లు తో కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి మెమోంటో లతో ఘన సన్మానం చేశారు.

# నవోదయ లో సత్తా చాటిన శ్రీ బాలాజీ అకాడమీ విద్యార్థులు.



కోదాడ టౌన్ మార్చి 38(వుదయం) పట్టణంలోని శ్రీ బాలాజీ అకాడమీ విద్యార్థులు నవోదయ పరీక్ష ఫలితాలలో సత్తా చాటారు. శుక్రవారం ప్రతిభ చాటిన విద్యార్థులను శాలువా బొకే లతో అభినందించారు. అనంతరం డైరెక్టర్ విజయ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన విడుదలైన నవోదయ ఫలితాలలో షేక్ జాస్మిన్ 6వ తరగతి కి, సత్యసాయి పవన్ సాక్షాత్ 9వ తరగతికి సీటు సాధించారని తెలిపారు. 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు సైతం నవోదయ సాధించిన ఏకైక సంస్థ బాలాజీ అకాడమీ అని అన్నారు. బాలాజీ అకాడమీ స్థాపించిన అనతి కాలంలోనే అనేక ర్యాంకులు నవోదయ సైనిక్ లలో సీట్లు సాధించినట్లు తెలిపారు. సహకరిస్తున్న తల్లి దండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# బి ఆర్ టి యు రాష్ట్ర నాయకులకు సమస్యలు వివరించిన జిల్లా అధ్యక్షులు గోనే యువరాజు.



నర్సంపేట మార్చి28(వుదయం ప్రతినిధి): హైదరాబాద్ తెలంగాణ భవన్ లో జరిగిన బి ఆర్ టి యు రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో బి ఆర్ టి యు రాష్ట్ర గైడ్ %ഥ% ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి, మాజీ మంత్రి, తెలంగాణ భవన్ ఇంచార్జీ రావుల చంద్రశేఖరరెడ్డి లతో అంగన్ వాడి యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు నల్లా భారతి, బి ఆర్ టి యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, హమాలీ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి కొల్లూరి లక్ష్మి నారాయణ, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, ఆశా కార్యకర్తల సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.లలిత పాల్గొని కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యక్రమాలకు సమాలోచనలు చేసినట్టు జిల్లా అధ్యక్షులు గోన యువరాజు తెలిపారు.

# భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలి

## (పివైఎల్) రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడు మనోహర్



బెల్లంపల్లి, మార్చి28 (వుదయం ప్రతినిధి) భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ ల 94వ వర్ధంతి జరిపి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యుడు పాల్గొని మాట్లాడారు. దేశంలో విద్యార్థులు, యువకులు భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన తిరుగుబాట్లు రావాలన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా నిరుద్యోగ యువతీ యువకులు పోరాడాలన్నారు.

ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు ప్రణయ్, అశోక్,లోకేష్,సౌజన్య, భారతి,మౌనిక,శ్రీదేవి,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎంసి లో కాంగ్రెస్ సన్నాహక సమావేశం...



కుత్బుల్లాపూర్, మార్చి 28,(వుదయం ప్రతినిధి ),ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సూచనల మేరకు ప్రజాస్వామ్య పరిరక్షణ, మహాత్మా గాంధీ, బాబా సాహెబ్ అంబేడ్కర్ ఆలోచనా విధానాలను ప్రజలకు చేరవేసేందుకు నిర్వహిస్తున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హన్మంత్ రెడ్డి అధ్యక్షతన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి, కోలన్ వీరేందర్ రెడ్డి, జగన్ యాదవ్, ం జగదీష్ యాదవ్, మహిళా నాయకులు, యువ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# మధిర లో నిరసన వ్యక్తం చేసిన ముస్లిం సోదరులు



మధిర,మార్చి28(వుదయం ప్రతినిధి)ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ సెంట్రల్ కమిటీ మధిర వారి ఆధ్వర్యంలో ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డ్ ఆదేశాల మేరకు ఇటీవల కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లు 2024 వ్యతిరేకంగా శుక్రవారం నాడు మధిర జామియా మస్జిద్ నందు జుమాతుల్-విదా రోజున ముస్లిం సోదరులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి మస్జిద్ కు హాజరై తమ నిరసనను వ్యక్తపరిచినారు. ఈ సందర్భంగా ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు మౌలానా షేక్ ముజాహిద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ఇటీవల తీసుకువచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2024 ను తక్షణమే ఉపసంహరించుకోవాలని దీనిని ముస్లిం సమాజం ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించదని దీనిని ప్రభుత్వం ఉపసంహరించే వరకు పోరాడుతామని ఇది ముస్లిం సమాజానికి వ్యతిరేకమైన బిల్లని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ముస్లిం ఐక్య సంఘం సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు జనాబ్ షేక్ హుస్సేన్ (కాంట్రాక్టర్), ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మహమ్మద్ గౌసుద్దీన్, ముస్లిం పెద్దలు జనాబ్ సయ్యద్ రషీద్ సాబ్, జనాబ్ షేక్ సొందు సాబ్, జనాబ్ షేక్ వాలే బాజీ , జనాబ్ సయ్యద్ మక్బూల్ జానీ , జనాబ్ షేక్ రబ్బాని, జనాబ్ షేక్ వలి, జనాబ్ షేక్ మహబూబ్ సుభాని, జనాబ్ సయ్యద్ అజీముద్దీన్, జనాబ్ సయ్యద్ బుడన్ ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడ్డం లింగారెడ్డి కి సన్మానం



ధర్మపురి మార్చి28(వుదయం విలేకరి):నంది మేడారం బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా సీనియర్ న్యాయవాది గడ్డం లింగారెడ్డి నూతనంగా ఎన్నికై ధర్మపురి కోర్టు కి విచ్చేసిన సంధర్భంగా ధర్మపురి బార్ అసోసియేషన్ న్యాయవాదులు శ్రీ లక్ష్మి నరసింహా స్వామి వారి చిత్ర పటం, ప్రసాదం అందించి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో రౌతు రాజేష్ , అలుక వినోద్ ,బందేల రమేష్, మామిడాల శ్రీకాంత్, గూడ జితేందర్ రెడ్డి , జాజాల రమేష్ , బత్తిని ఇంద్రకరణ్, కస్తూరి శరత్, సుంకె రాజు,కలమడుగు కీర్తి, పుల్లూరి. సాయి శ్రీరమ్య,ప్రవలిక అడ్వకేట్ క్లర్క్ రాజారపు నాగేందర్ పాల్గొన్నారు

# ప్రజా సమస్యల పరిష్కారమే మా లక్ష్యం...

## : బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



కుత్బుల్లాపూర్, మార్చి 28,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టి అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గాగిల్లాపూర్ తాండా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొర్ర రవీందర్ నాయక్ జన్మదిన సందర్భంగా వారిని శాలువాతో ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్, బి అర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చింతగూడ శ్రీలక్ష్మి దేవాలయంలో చోరీ



జన్నారం,మార్చ్ 28(వుదయం విలేకరి) మండలంలోని చింతగూడ శ్రీలక్ష్మి దేవి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేసినట్లు ఆలయ ఈఓ ముక్త రవి తెలిపారు. గురువారం అర్చకుడు ఆలయానికి వచ్చే సమయానికి దేవాలయ గేటు తాళాలు పగలగొట్టి ఉన్నాయని, అమ్మవారి ముక్కుపుడక కనిపించకపోవడంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామన్నారు. అలాగే గ్రామంలోని మహంకాళి అమ్మవారి ఆలయంలో,మరొక దుకాణంలో కూడా చోరీ జరిగినట్లు స్థానికులు పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వివరించారు.

# ప్రయాణికుల సౌకర్యాల దినోత్సవం...



కోరుట్ల మార్చి 28 (వుదయం ప్రతినిధి) ప్రతి నెలలో నాలుగో శుక్రవారం రోజును పురస్కరించుకొని ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు కోరుట్ల డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో ప్రయాణికుల సౌకర్యార్థం కొరకు బస్టాండ్ లో ఫ్యాన్లు కుర్చీలను టాయిలెట్లను త్రాగు నీరును బస్టాండ్ పరిసరాలను పరిశీలించడం జరిగింది అలాగే ప్రయాణికులతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది ఇట్టికార్యక్రమంలో ఆఫీస్ డిప్యూటీ సూపరెండెంట్ గంగారం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ విజయ సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ సాగర్ పాల్గొన్నారు

# రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ



కోదాడ రూరల్ మార్చి 28(వుదయం) కోదాడ మండల పరిధిలోని కాపుగల్లు గ్రామ ప్రముఖ వ్యాపారవేత్త టిఆర్ఎస్ నాయకులు దొంతగాని అప్పారావు రంజాన్ పర్వదినం సందర్భంగా పేద ముస్లిం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మీ జీవితాలలో వెలుగులు నింపాలని అల్లా అనుగ్రహం అందరి పై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు హుస్సేన్, సైదా తదితరులు పాల్గొన్నారు.

# రాజపేటలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం.

యాదాద్రి భువనగిరి/రాజపేట, మార్చి 28 వుదయం ప్రతినిధి: రాజపేట మండల కేంద్రంలోని అతిథి గృహంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన జై బాపు, జై భీమ్, జై స0విధాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సెలవేరు బాలరాజు గౌడ్, మాలోత్ విఠల్ నాయక్, నమిల కేదారి గౌడ్, పాండవుల బసవరాజు గౌడ్, రఘునాథపురం అధ్యక్షులు రమేష్, బత్తిని సుధాకర్ గౌడ్, అత్తవెల్లి శ్రీకాంత్, తిరుపతి, చెన్నయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు, బాధ్యులు, పార్టీ ప్రముఖులు, నాయకులు పాల్గొన్నారు.

# తెలంగాణలో తొలగించబడిన 26 కులాలను కలిపేటట్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురండి

*కేంద్ర మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడును కోరిన ఆళ్ల రామకృష్ణ*

న్యూ ఢిల్లీ మార్చి 28: మన ఉత్తరాంధ్ర బీసీ నాయకులు ఢిల్లీ వచ్చిన సందర్భంగా కేంద్ర పౌర విమానయాన మంత్రివర్యులు కింజరపు రామ్మోహన్ నాయుడు డిన్నర్ పార్టీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారిని 26 కులాల పోరాట సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ మరియు ఆర్గనైజింగ్ సెక్రటరీ తుమ్మరాడ శ్రీనివాసరావు కలిసి తెలంగాణలో తొలగించబడిన 26 కులాలను వెంటనే కలిపేటట్టు రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. అలాగే కేంద్రంలో తెలంగాణ బీసి లకు 42 శాతం రిజర్వేషన్స్ మరియు తెలంగాణ బీసీ రిజర్వేషన్లను రాజ్యాంగం 9వ షెడ్యూల్లో పెట్టేటట్టు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని వారిని కోరినట్లు ఆళ్ల రామకృష్ణ తెలిపారు. అందుకు మంత్రి సమ్మతి తెలియజేస్తూ పై సమస్యలు తమ దృష్టికి వచ్చాయని వాటిని వెంటనే పరిష్కరించే దిశలో ఉన్నామని చెప్పినట్లు రామకృష్ణ తెలిపారు.

# బిజినెస్

# కుబేర భారతం

### కొత్తగా మరో 45 మంది బిలియనీర్లు
### 284 మంది చేతిలో రూ.98 లక్షల కోట్లు
### మరో లక్ష కోట్లు పెరిగిన అదానీ సంపద

ముంబయి : నింగినంటుతున్న ధరలు, పెచ్చుమీరుతున్న నిరుద్యోగం లాంటి సమస్యలతో పేదలు, సామాన్యులు రోడ్డునపడుతుంటే%ూ% కుబేరుల సంపద అమాంతం పెరుగుతోంది. గతేడాదితో పోల్చితే భారత్‌లో కొత్తగా 45 మంది బిలియనీర్లు పెరిగి 284కు చేరారు. ఆ 284 మంది వద్ద రూ.98 లక్షల కోట్ల సంపద పోగుపడిందని హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ 2025 నివేదిక గురువారం వెల్లడించింది. ఇది భారత జిడిపిలో దాదాపు మూడింట ఒక వంతు. సౌదీ అరేబియా మొత్తం జిడిపి కంటే అధికం. హురున్ గ్లోబల్ నివేదిక ప్రకారం.. ముంబయి నుంచే అత్యధికంగా 90 మంది బిలియనీర్లు ఉన్నారు. గుజరాతీ పారిశ్రామిక వేత్త, ప్రధాని అనుంగు మిత్రుడు గౌతం అదానీ కుటుంబం సంపద 13 శాతం లేదా రూ.1 లక్ష కోట్లు పెరిగి, రూ.8.4 లక్షల కోట్లకు చేరింది. దేశంలో అత్యధిక సంపద పోగు చేసుకున్న వ్యక్తిగా అదానీ నిలిచారు. ముకేష్ అంబానీ రూ.8.6 లక్షల కోట్లతో ఆసియాలోనే అత్యంత సంపన్నుడి హోదాలో కొనసాగుతున్నారు. గతేడాది అప్పులు పెరగడంతో ఆయన సంపద 13 శాతం లేదా రూ.లక్ష కోట్లు తగ్గి, గ్లోబల్ టాప్-10లో స్థానాన్ని కోల్పోయారు. హెచ్‌సిఎల్ ఛైర్‌పర్సన్ రోష్నీ నాడార్ రూ.3.5 లక్షల కోట్ల సంపదతో ఇండియా సంపన్నుల్లో మూడో స్థానంలోనూ, ప్రపంచ సంపన్న మహిళల జాబితాలో ఐదోస్థానంలోనూ ఉన్నారు. తండ్రి శివ్‌నాడార్ నుంచి వారసత్వంగా హెచ్‌సిఎల్ సంస్థలో 47 శాతం వాటా ఆమెకు లభించింది. ఆ తర్వాత స్థానాల్లో రోష్నీ నాడార్ కుటుంబం (రూ.3.5లక్షల కోట్లు), దిలీప్ సంఘ్వీ కుటుంబం (రూ.2.5 లక్షల కోట్లు), అజీమ్ ప్రేమ్‌జీ కుటుంబం (రూ.2.2 లక్షల కోట్లు), కుమార మంగళం బిర్లా, సైరస్ పూనావాలా కుటుంబాలు చెరో రూ.2 లక్షల కోట్లు, నీరజ్ బజాజ్ కుటుంబం (రూ.1.6 లక్షల కోట్లు), రవి జైపురియా, రాధా కిషన్ దమానీ కుటుంబాలు చెరో రూ.1.4లక్షల కోట్లతో టాప్‌లో ఉన్నారు.ప్రపంచ కుబేరులు ప్రపంచ జాబితాలో టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ సంపద 82శాతం పెరిగి 420 బిలియన్ డాలర్లకు చేరడంతో అగ్రస్థానంలో ఉన్నారు. అమెజాన్ అధిపతి జెఫ్‌బెజోస్ 266 బిలియన్ డాలర్లతో రెండో స్థానంలోనూ, మెటా సిఇఒ జుకర్‌బర్గ్ 242 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలోనూ ఉన్నారు.

ఆ తర్వాత ఒరాకిల్ సిఇఒ లారీ ఎల్లిసన్, ఇన్వెస్టర్ వారెన్ బఫెట్, గూగుల్ సహ వ్యవస్థాపకుడు లారీ పేజ్ ఉన్నారు.



## ఇన్ఫోసిస్‌లో మరోమారు ట్రైనీల తొలగింపు..!




బెంగళూరు : దేశంలోనే రెండో అతిపెద్ద ఐటి దిగ్గజం ఇన్ఫోసిస్ మరోమారు తమ ట్రైనీ ఉద్యోగులపై వేటు వేసిందని సమాచారం. తుది ఇంటర్నల్ అసెస్‌మెంట్ ప్రోగ్రాంలో విఫలమైన కారణంగా 40-45 మంది ట్రైనీలను తొలగిస్తూ ఈమెయిల్స్ పంపినట్లు రిపోర్టులు వస్తోన్నాయి. ఫైనల్ అసెస్‌మెంట్‌లో రాణించలేకపోయినందున ఫౌండేషన్ స్కిల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కింద అర్హతను సాధించలేకపోయారని ఆ సంస్థ ట్రైనీలకు పంపిన మెయిల్‌లో పేర్కొంది. లేఆఫ్ ఎదుర్కొన్న ట్రైనీలకు రిలీవింగ్ లెటర్‌తో పాటూ ఒక నెల ఎక్స్‌గ్రేషియో ఇవ్వనుంది. కాగా.. ఈ విషయాన్ని ఆ కంపెనీ ధృవీకరించలేదు. గత నెలలోనూ మైసూరు క్యాంపస్‌లో దాదాపు 400 మంది ట్రైనీ ఉద్యోగులను బలవంతంగా బయటికి పంపించి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్న విషయం తెలిసిందే. ఈ విషయమై ట్రైనీలు ఏకంగా ప్రధాన మంత్రి కార్యాలయానికి ఫిర్యాదు చేశారు.




## రూ.7,410 కోట్లతో మారుతి సుజుకి కొత్త ప్లాంట్

న్యూఢిల్లీ : దేశంలోనే అతిపెద్ద కార్ల తయారీ మారుతి సుజుకి భారత్‌లో తన మూడో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఏడాదికి 2.50 లక్షల యూనిట్ల సామర్థ్యంతో హర్యానాలోని ఖరో?డాలో దీన్ని అందుబాటులోకి తేనుంది. ఇందుకోసం రూ.7,410 కోట్ల పెట్టుబడులను ఆ కంపెనీ బోర్డు ఆమోదించింది. ఇదే విషయాన్ని బుధవారం రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా మూడవ ప్లాంట్ నిర్మాణం చేయనున్నామని పేర్కొంది. 2024లో ఈ కంపెనీ 20 లక్షల పైగా వాహనాలను తయారు చేసి నూతన మైలురాయిని దాటింది. ఇందులో దాదాపు 60 శాతం హర్యానాలోని ప్లాంట్లలో తయారయితే, మిగిలిన 40 శాతం గుజరాత్ ప్లాంట్ నుంచి వచ్చాయని కంపెనీ తెలిపింది.

## మణిపాల్ సిగ్నాలో ఎల్‌ఐసి వాటాల కొనుగోలు..!

### తద్వారా వైద్య బీమా రంగంలోకి ప్రవేశం

న్యూఢిల్లీ : వైద్య బీమా రంగంలోకి ప్రవేశించడానికి ప్రభుత్వ జీవిత బీమా దిగ్గజం ఎల్‌ఐసి చేస్తోన్న ప్రయత్నాలు చివరి దశకు చేరుకున్నాయని తెలుస్తోంది. ఇందుకోసం మణిపాల్ సిగ్నా హెల్త్ ఇన్సూరెన్స్‌లో మైనారిటీ వాటా కొనుగోలుకు తుది కసరత్తు చేస్తోందని ఆంగ్ల మీడియాలో రిపోర్టులు వస్తోన్నాయి. మణిపాల్ సిగ్నాలో 40- 49 శాతం వాటాను కొనుగోలు చేయనుందని సంబంధిత అధికారులు వెల్లడించారు.

దీని విలువ రూ.3,500-3,750 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. వైద్య బీమాలోకి ప్రవేశించనున్నట్లు ఇటీవలే ఎల్‌ఐసి ఛైర్మన్ సిద్దార్థ మోహంతి వెల్లడించారు. ఈ నెలాఖరు కల్లా స్పష్టత ఇవ్వనున్నామని చెప్పారు. మణిపాల్ సిగ్నాలో మైనారిటీ వాటా కొనుగోలుకు ఎల్‌ఐసి ఇప్పటికే సూత్రప్రాయంగా బోర్డు ఆమోదం పొందిందని తెలుస్తోంది. ఎల్‌ఐసి విలువ, బోర్డు నిర్ణయాలు ఇతరత్రా అవకాశాల్ని పరిగణనలోకి తీసుకొని వైద్య బీమా సంస్థలో వాటా కొనుగోలు ఉంటుందని మోహంతి తెలిపారు. బీమా రంగంలోకి ప్రవేశించడం ద్వారా తన ఉనికిని మరింత విస్తరించుకోవాలని ఎల్‌ఐసి లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో ఎల్‌ఐసి నికర లాభాలు 17 శాతం పెరిగి రూ.11,056 కోట్లకు చేరాయి. గురువారం బిఎస్ఇలో ఎల్‌ఐసి షేర్ విలువ 1.79 శాతం పెరిగి రూ.800.65 వద్ద ముగిసింది.

## చిల్లిగవ్వ కూడా కేంద్రం విదల్చలేదు

ఇచ్చిందల్లా రుణంగానే

### కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్

### వయనాడ్ విపత్తు బాధితుల కోసం టౌన్‌షిప్‌కు శంకుస్థాపన

వయనాడ్: కేరళలోని వయనాడ్ జిల్లాలో గతేడాది కొండ చరియలు విరిగిపడి భారీగా ఆస్తి, ప్రాణనష్టం వాటిల్లిన ఘటన పెను విషాదం నింపిన విషయం తెలిసిందే. ఈ విపత్తు బాధితులను ఆదుకునేందుకు ప్రపంచ నలుమూలల నుంచి ప్రజలు వివిధ రూపాల్లో సాయం అందించగా..కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మాత్రం ఇప్పటి వరకు చిల్లిగవ్వ సాయం కూడా అందించింది లేదని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ విమర్శించారు. బాధిత కుటుంబాల పునరావాసం కోసం ఎల్‌స్టోన్ టీ ఎస్టేట్ వద్ద నిర్మించనున్న మోడల్ టౌన్‌షిప్‌నకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి కె రాజన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయన్ మాట్లాడుతూ.. వయనాడ్ కొండచరియలు విరిగి పడిన ఘటనలో బాధితులకు పునరావాసం కోసం కేంద్రం నుంచి ఇప్పటివరకు ఆర్థిక సాయం అందలేదని వెల్లడించారు. పునరావాస పనులకు కేవలం రుణం మాత్రం అందిందని.. అదీ తగినంతగా రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పునరావాసం కోసం కేంద్రం తన మూలధన పెట్టుబడి పథకం నుంచి దాదాపు రూ.529.50 కోట్ల రుణం మంజూరు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా విజయన్ ప్రస్తావించారు. కేంద్రంతో తమకు ఉన్న గత అనుభవాల నుంచి ఇంకేమీ ఆశించలేమని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. మహా విపత్తులో బాధితులైన వారి కోసం పెద్ద ఎత్తున కొనసాగుతున్న పునరావస పనులు కేరళ ప్రజల ఐక్యతకు గొప్ప ఉదాహరణ అని తెలిపారు. ప్రజా చైతన్య స్ఫూర్తిని ఏ ప్రకృతి విపత్తూ ఓడించజాలదని ఆయన అన్నారు. 'ప్రజలు మనతో ఉంటే అసాధ్యమంటూ ఏదీ ఉండదు. మనం మనుగడ సాగించగలం. ఇక్కడ కొనసాగుతున్న పునరావస పనులు ఇచ్చే సందేశమిదే' అని విజయన్ అన్నారు. వరదలు, కోవిడ్ ఇలా ఒకదాని వెంబడి ఒకటి వరుసగా ఇబ్బందులు రావడంతో ఆర్థిక సంక్షోభాన్ని అధిగమిచ్చేందుకు రాష్ట్రం పోరాడుతున్న సమయంలో ఈ ప్రకృతి విపత్తు సంభవించిందని, అయితే ఎన్ని కడగండ్లు ఎదురైనా ప్రజలంతా ఐక్యంగా నిలబడటంతో రాష్ట్రం ధీరోదాత్తంగా నిలబడిందని ఆయన పేర్కొన్నారు. వరుస కష్టాలతో తల్లడిల్లుతున్న రాష్ట్రంలో మరో విపత్తు సంభవిస్తే ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం తిరిగి చెల్లించే రుణం మినహా చిలిగవ్వ కూడా సాయం అందించలేకపోయిందని ఆయన విమర్శించారు. 'గత అనుభవాలు చూస్తే కేంద్రం నుంచి ఇంతకు మించి ఆశించలేం. ఇన్నీ రకాల ఇబ్బందుల్లోనూ పునరావస చర్యలు నిరాటకంగా కొనసాగిస్తున్నాం' అని ఆయన చెప్పారు. కాగా ఈ సందర్భంగా పునరావ పనుల్లో సహాయ సహకారాలు అందించేందుకు వీలుగా ఒక స్పాన్సర్‌షిప్ పోర్టల్‌ను ్ర్ష్‌జూర://

ష%ఖుఖు%అ%ఖు%స్‌శీషఅరష్ట్రఅజూ.సవతీ%ఖు%శ్రీ%ఖు%.ర్ష్‌శీ.ఱఅ కూడా ఆయన ప్రారంభించారు. పునరావాస బాధితుల కోసం 100 ఇళ నిర్మాణానికి గాను కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య రూ.20 కోట్లు, అలాగే భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) మరో 100 ఇళ్ల నిర్మాణానికి అవసరమ్యే నిధులను అందజేసినట్లు విజయన్ ప్రకటించారు. నేషనల్ సర్వీస్ స్కీమ్ కింద పాఠశాల, కళాశాల విద్యార్థులు సేకరించిన రూ.10 కోట్ల మొత్తాన్ని కూడా పునరావస నిధికి అందజేసినట్లు వెల్లడించారు. కేంద్రం ఆదుకోక పోయిన ఇలా ప్రజలంతా ఐక్యంగా మానవతతో అందిస్తున్న సహాయ, సహకారాలే పునరావస చర్యలను కొనసాగించడంలో తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నాయని తెలిపారు. నిరు పేదలు మొదలు సంపన్న వ్యాపారుల వరకు ప్రతి ఒక్కరూ ప్రభుత్వానికి అండగా నిలుస్తున్నారని తెలిపారు. చిన్నారులు సైతం తాము దాచుకున్న చిన్న చిన్న మొత్తాలను విపత్తు బాధితుల సహాయర్థం అందించి గొప్ప మానవత్వాన్ని ప్రదర్శించారని, కానీ కేంద్రానికే స్పందించే హృదయం లేకపోయిందని, రాష్ట్ర హైకోర్టు ఆదేశాలు జారీ చేసినా కేంద్రంలోని మోడీ సర్కార్ స్పందించలేదని విజయన్ అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి కె రాజన్ మాట్లాడుతూ ఏ ఒక్క బాధితుడు ఒంటరిననే బాధతో ఉండరాదని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకునేందుకు కృషి చేస్తోందని చెప్పారు. కోల్పోయిన ఆప్తులనైతే తిరిగి తీసుకురాలేం కానీ వారిని అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

**కేంద్రం పట్టించుకోవడం లేదు : ప్రియాంకగాంధీ**

బాధితుల పునరావాసం కోసం సహాయం అందించాలని ఎంతమంది ఎన్ని విధాలుగా విజ్ఞప్తి చేసినా కేంద్ర ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదని వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. రాబోయే కాలంనూ కేంద్రం నుంచి సాయం అందుతున్న ఆశ లేదన్నారు. బాధితులను ఆదుకునే దిశగా ఈ టౌన్‌షిప్ మొదటి అడుగు అని ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం భవితపై బాధితులందరికీ గొప్ప ఆశను కలిగిస్తోందని ఆమె కొనియాడారు. ప్రతిపక్ష నేత విడి సతీషన్ మాట్లాడుతూ నిర్దిష్ట కాల వ్యవధిలో పునరావస పనులు పూర్తి చేయాలని కోరారు. విపత్తు సయమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ ప్రాంతాన్ని సందర్శించినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఆర్థిక సాయం అందకపోవడం దురదృష్టకరమన్నారు.కేరళలోని గతేడాది జులై 30న మండక్కై, చూరాల్‌మల సహా పలు ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది గల్లంతైన విషయం తెలిసిందే. ఈ విలయానికి సర్వం కోల్పోయిన బాధితుల కోసం కాల్పెట్టలోని ఎల్‌స్టన్ ఎస్టేట్‌లో ప్రభుత్వం సేకరించిన స్థలంలో ప్రభుత్వం టౌన్‌షిప్ నిర్మిస్తోంది. దాదాపు 402 మంది లబ్ధిదారులకు ఇళ్లను లేదా పరిహారాన్ని అందించనున్నారు. మొదటి దశలో 242 లబ్ధిదారులు ఉండగా..వీరిలో 175 మంది ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. మిగిలిన వారు ఆర్థిక సాయాన్ని అందుకోనున్నారు. దాదాపు 64 హెక్టార్ల విస్తీర్ణంలో ఈ టౌన్‌షిప్‌లో ఇళ్లు నిర్మిస్తున్నారు. ఒక్కో ప్లాటుకు ఏడు సెంట్లు చొప్పున వెయ్యి చదరపు అడుగుల విస్తీర్ణంతో రెండు పడక గదులు, అటాచ్డ్ బాత్ రూం, లివింగ్ రూమ్, డైనింగ్ ఏరియా, వర్క్ ఏరియా, సిట్ అవుట్, స్టడీ రూంతో నిర్మించనున్నారు.

## భారత వాయుసేనతో బంధన్ బ్యాంక్ ఒప్పందం




న్యూఢిల్లీ : ప్రయివేటు రంగంలోని బంధన్ బ్యాంక్ భారత వాయు సేనతో కీలక ఒప్పందం కుదుర్చుకుంది.

ఈ రంగంలో పని చేసే రక్షణ సిబ్బంది వేతనాల ఖాతాలను 'బంధన్ బ్యాంక్ శౌర్య సాలరీ ఎకౌంట్' పేరుతో నిర్వహించడానికి భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు ఆ బ్యాంక్ పేర్కొంది. జీరో బ్యాలెన్స్ సేవింగ్స్ ఎకౌంట్ సహా సిబ్బంది, వారి కుటుంబానికి భద్రత, ఆకర్షణీయ వడ్డీ రేట్లను అందించనున్నట్లు బంధన్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజిందర్ బబ్బర్ తెలిపారు. ఈ సంస్థకు ప్రస్తుతం 6,300 శాఖలున్నాయి.

# జాతీయం – అంతర్జాతీయం



## వచ్చేనెలలో థాయ్ లాండ్, శ్రీలంకలకు మోడీ పర్యటన

న్యూఢిల్లీ : ప్రధాని నరేంద్ర మోడీ వచ్చేనెల (ఏప్రిల్)లో విదేశీ పర్యటనకు థాయ్ లాండ్, శ్రీలంక దేశాలకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 3–4 తేదీల్లో థారులాండ్ ఆతిథ్యం ఇస్తున్న ఆరవ బిఐఎంఎస్‌టిఇసి (బేఆఫ్ బెంగాల్ ఇన్షియేటివ్ ఫర్ మల్టి సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకానమిక్ కో ఆపరేషన్) శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగడానికి బ్యాంకాక్‌లో పర్యటించనున్నట్లు భారత విదేశాంగ మంత్రిత్వశాఖ శుక్రవారం వెల్లడించింది. అనంతరం మోడీ ఏప్రిల్ 4–6 వరకు శ్రీలంకలో పర్యటించనున్నారు. మూడురోజుల పర్యటనలో భాగంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై కొలంబోలో శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకతో మోడీ చర్చలు జరపున్నట్లు భారత విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ తెలిపింది.

## నల్లటి బ్యాండ్లతో నిరసనకు పిలుపునిచ్చిన ముస్లిం బోర్డు




న్యూఢిల్లీ : వక్ఫ్ సవరణ బిల్లు 2024కి నిరసనగా రంజాన్ చివరి శుక్రవారం అల్విదా జుమా నాడు దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు చేతికి నల్లటి బ్యాండ్లు ధరించాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు (ఎఐఎంపిఎల్‌బి) పిలుపునిచ్చింది. ఈ బిల్లుపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ఎఐఎంపిఎల్‌బి శుక్రవారం ఎక్స్‌లో ఒక లేఖను పోస్ట్ చేసింది. ఈ బిల్లు ముస్లింల మసీదులు, ఈద్గాలు, మదర్సాలు, దర్గాలు,
ఖానా?లు, స్మశానవాటికలు మరియు ధార్మిక సంస్థలను లాక్కునేందుకు ఉద్దేశించిన కపటకుట్రగా పేర్కొంది. ఈ బిల్లుని వ్యతిరేకించడం దేశంలోని ప్రతి ముస్లిం బాధ్యత అని, జుముఅతుల్ విదా నాడు మసీదుకు వచ్చే సమయంలో ముస్లింలందరూ చేతికి నల్లటి బ్యాండ్ ధరించాలని, శాంతియుతంగా మరియు మౌనంగా నిరసన తెలపాలని ఎఐఎంపిఎల్‌బి విజ్ఞప్తి చేసినట్లు లేఖలో పేర్కొంది. ఇప్పటికే ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో, పాట్నాలోని ధర్నాస్థల్‌లో ముస్లింలు చేపట్టిన నిరసనలు బిజెపిలో కలకలం రేపాయని పేర్కొంది. మార్చి 29న విజయవాడలో భారీ నిరసన చేపట్టనున్నట్లు ప్రకటించింది.
ఈ బిల్లుకి వ్యతిరేకంగా ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ తమిళనాడు అసెంబ్లీలో తీర్మానాన్ని ఆమోదించిన సంగతి తెలిసిందే.

## కుటుంబం అనే భావన దెబ్బతింటోంది

**సుప్రీంకోర్టు ఆవేదన**

న్యూఢిల్లీ : ప్రపంచాన్నే ఒక కుటుంబం (వసుధైక కుటుంబం)గా భావించే మనం కుటుంబంలోనే సొంతవారితోనే కలిసి ఉండలేకపోతున్నామని సుప్రీంకోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. క్రమేపి కుటుంబం అనే భావన దెబ్బతింటోందని, ఇది కాస్త 'ఒక వ్యక్తి– ఒక కుటుంబం' అనే వ్యవస్థకు దారితీస్తోందని ఆందోళన వ్యక్తం చేసింది. తన పెద్ద కుమారుడిని ఇంటి నుంచి బయటకు పంపించాలని కోరుతూ ఓ మహిళ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది. ఉత్తర్‌ప్రదేశ్‌లోని సుల్తాన్‌పుర్ జిల్లాకు చెందిన కల్లూ మాల్, సంతోలా దేవీ దంపతులకు ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు. కుమారులకు, తల్లిదండ్రులకు మధ్య సత్సంబంధాల్లేవు. తమ కుమారుల నుంచి జీవనభతి ఇప్పించాలంటూ 2017లో స్థానిక ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించగా.. తల్లిదండ్రులకు నెలకు రూ.8వేలు చెల్లించాలంటూ ఆదేశించింది. ఈ క్రమంలోనే పెద్ద కుమారుడికి, తల్లిదండ్రులకు మధ్య ఆస్తి వివాదం చెలరేగింది. ఇది కొనసాగుతుండగానే.. కల్లూ మాల్ మృతి చెందారు. తదనంతర పరిణామాల నేపథ్యంలో తన పెద్ద కుమారుడిని ఇంటి నుంచి బయటకు పంపించాలని తల్లి సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జస్టిస్ పంకజ్ మిత్తల్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టిలతో కూడిన ధర్మాసనం దీన్ని విచారించింది. కుమారుడు తన తల్లిదండ్రులను, ముఖ్యంగా తల్లిని అవమానించాడని, ఆమె జీవితంలో జోక్యం చేసుకున్నాడని చెప్పేందుకు ఎటువంటి ఫిర్యాదులు, ఆధారాల్లేవని తెలిపింది. ఆస్తికి తండ్రే యజమాని అని చెప్పలేమని, కుమారుడికీ అందులో వాటా ఉంటుందని పేర్కొంది. కొడుకును ఇంటి నుంచి పంపించేంత తీవ్రమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం లేదని పేర్కొంది. ఈ క్రమంలోనే కుటుంబ వ్యవస్థపై కీలక వ్యాఖ్యలు చేసింది
. "మనమంతా 'ప్రపంచం ఒక కుటుంబం' అనే భావనను విశ్వసిస్తాం. అయితే, నేడు కుటుంబ ఐక్యతనే కాపాడుకోలేకపోతున్నాం. అలాంటిది.. 'ప్రపంచమంతా ఒకే కుటుంబం (వసుధైవ కుటుంబకం)' గురించి ఇంకేం మాట్లాడగలం? 'కుటుంబం' అనే భావనే తుడిచిపెట్టుకుపోతోంది. 'వన్ పర్సన్, వన్ ఫ్యామిలీ' (ఒక వ్యక్తి.. ఒకే కుటుంబం) అనే వ్యవస్థకు చేరువలో ఉన్నాం" అని సుప్రీం కోర్టు ధర్మాసనం పేర్కొంది.

## యెమెన్‌లో హౌతీలపై బాంబుల దాడి



యెమెన్ : యెమెన్‌లో హౌతీల ప్రాంతాలపై బాంబుల వర్షం కురిసింది. రాజధాని సనాతో సహా పొరుగు ప్రాంతాలపై కూడా బాంబుల దాడి జరిగింది. ఈ దాడుల వల్ల ఎంత ప్రాణ నష్టం జరిగిందనేది తెలియాల్సి ఉంది. అమెరికానే ఈ దాడులు చేస్తున్నట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

## భావప్రకటనా స్వేచ్ఛ హక్కుని గౌరవించాలి : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : కవిత్వం, నాటకం, స్టేజీ ప్రదర్శనలు, వ్యంగ్యం మరియు కళల ద్వారా భావాన్ని స్వేచ్ఛగా వ్యక్తీకరించే ప్రాథమిక హక్కుని గౌరవించాలని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. 'ఏ ఖూన్ కే ప్యాసె బాత్ సునో ' అనే కవితను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసినందుకు కాంగ్రెస్ ఎంపి ఇమ్రాన్ ప్రతాప్‌గర్హిపై గుజరాత్ పోలీసులు నమోదు చేసిన కేసును శుక్రవారం కొట్టివేసింది. వాక్‌స్వేచ్ఛ మరియు భావ ప్రకటనా స్వేచ్ఛను కాపాడటానికి కోర్టులు ముందంజలో ఉండాలని పేర్కొంది. ఉదారవాద, రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైన హక్కులైన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వేచ్ఛ, ప్రతి విమర్శ లేదా అసమ్మతిని తమ అధికారం మరియు స్థానానికి ముప్పుగా భావించే అభద్రతా భావంతో బలహీనం చేయకూడదని జస్టిస్ ఎస్.ఓకా, జస్టిస్ ఉజ్వల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. వాక్ స్వాతంత్ర్యంపై సహేతుకమైన ఆంక్షలు సహేతుకంగానే ఉండాలని జస్టిస్ భుయాన్ వివరించారు. ఆంక్షలు హానికరం లేదా అణచివేతగా ఉండకూడదని, స్వేచ్ఛగా మాట్లాడే ప్రాథమిక హక్కుని ఆంక్షలు కప్పివేయలేవని జస్టిస్ భుయాన్ సూటిగా పేర్కొన్నారు. ఒక వ్యక్తి వాక్ మరియు భావ ప్రకటనా హక్కుని కాపాడటం , గౌరవించడం పోలీసుల, ప్రభుత్వాల భాద్యత అని ధర్మాసనం ఉద్ఘాటించింది. కవిత్వం, నాటకం, సినిమాలు, రంగస్థల ప్రదర్శనలు, వ్యంగ్యం, కళలు సహా సాహిత్యం జీవితాన్ని మరింత అర్థవంతం చేస్తుందని, వ్యక్తులు తమ అభిప్రాయాలను, ఆలోచనలను వ్యక్తీకరించే హక్కులను గౌరవించాలని జస్టిస్ ఓకా ఉద్ఘాటించారు. ఆరోగ్యకరమైన మరియు నాగరిక సమాజంలో వాక్ స్వాతంత్ర్యం అంతర్భాగమని, మెజారిటీ వ్యక్తులు అభిమానిస్తున్నారనే కారణంతో ఒక వ్యక్తి అభిప్రాయాలను అణచివేయలేమని కోర్టు వ్యాఖ్యానించింది. పోలీసులు కూడా భిన్నాభిప్రాయాలను కాపాడాలని, అవి కూడా ప్రజాస్వామ్య విధుల్లో ఒక భాగమని కోర్టు పేర్కొంది. ఆలోచనా స్వేచ్ఛ లేకుండా భావప్రకటన లేకుండా రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 హామీ ఇచ్చిన గౌరవప్రదమైన జీవితాన్ని గడపడం అసాధ్యం అని జస్టిస్ ఓకా పేర్కొన్నారు. పోలీసులు మరియు ప్రభుత్వం వాక్ స్వాతంత్ర్యాన్ని కాపాడటంలో విఫలమైతే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకోవాలని, పౌరుల ప్రాథమిక హక్కులను కాలరాయకుండా చూసుకోవడం కోర్టుల విధి అని పేర్కొన్నారు. కులం మతం ఆధారంగా వివిధ వర్గాల ప్రజల మధ్య శత్రుత్వాన్ని పెంచుతున్నారని ఆరోపిస్తూ గుజరాత్ పోలీసులు ప్రతాప్‌గర్హిపై కేసు నమోదు చేశారు. మార్చి 3 విచారణ సమయంలో ఈ కవిత అహింసను సూచిస్తుందని మహాత్మాగాంధీ స్వయంగా అనుసరించిన మార్గమని మార్చి 3న జరిగిన విచారణలో జస్టిస్ ఓకా పేర్కొన్న సంగతి తెలిసిందే.

## మయన్మార్‌లో 7.2 తీవ్రతతో భూకంపం

నేపిడా : మయన్మార్‌లో శుక్రవారం ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేల్‌పై భూకంప తీవ్రత 7.2గా నమోదైందని నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి (ఎన్‌సిఎస్) వెల్లడించింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. శుక్రవారం ఉదయం 11.50 గంటల సమయంలో మయన్మార్‌లో భూప్రకంపనలు సంభవించాయి. వెడల్పు : 21.93, పొడవు : 96.07, పది కిలోమీటర్ల లోతులో ఈ భూకంపం సంభవించినట్లు ఎన్‌సిఎస్ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో పేర్కొంది. ఈ ఘటనలో ఆస్తి, ప్రాణ నష్టాలకు సంబంధించిన సమాచారం తెలియాల్సి ఉంది.

## మా ఉద్యమం కొనసాగుతుంది

**: రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్**



పటియాలా : కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీకి చెందిన రైతు నేత సర్వన్ సింగ్ పాంధర్ పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు. రైతుల డిమాండ్లను పరిష్కరించకపోగా.. నిరసనలు చేస్తున్న రైతుల పట్ల కర్కశంగా వ్యవహరిస్తున్న సిఎం భగవంత్‌మాన్, ఆప్ ప్రభుత్వంపైనా ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరసనల్లో జరిగిన నష్టానికి రైతులకు నష్టపరిహారాన్ని ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. నేడు ఆయన ముక్త్‌సర్ సాహిబ్ జైలు నుండి విడుదలయ్యాడు. రైతుల ఉద్యమాన్ని అణిచివేస్తున్న ఆప్ ప్రభుత్వ చర్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.
కాగా, ఆయన జైలు నుంచి విడుదల అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. 'కేంద్ర ప్రభుత్వం రైతుల ఆందోళలను అణచివేస్తోంది. దీనికి వ్యతిరేకమని రైతుల నిరసనలకు మద్దతిస్తామని ఆప్, సిఎం భగవంత్ మాన్ చెబుతున్నారు. కానీ పంజాబ్‌లో వాస్తవానికి జరుగుతున్నదేంటి? ఆప్ ప్రభుత్వం కూడా రైతు ఉద్యమాన్ని అణచివేస్తోంది. వారి న్యాయమైన డిమాండ్ల కోసం నిరసనలు చేస్తున్న రైతులపై పంజాబ్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకుంటుంది? ప్రభుత్వ చర్యల వల్ల మా టెంట్లు, ట్రాక్టర్లు మొదలైన వాటికి నష్టం వాటిల్లింది. వీటికి నష్టపరిహారాన్ని ప్రభుత్వం ఇవ్వాలి. మా డిమాండ్లు నెరవేరే వరకు మా ఉద్యయమం కొనసాగుతుంది' అని ఆయన అన్నారు.

## ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో మమతా బెనర్జీకి నిరసన సెగ

లండన్ : ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి గురువారం నిరసన సెగ తగిలింది. ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీలో మమతా బెనర్జీ ప్రసంగిస్తున్న సమయంలో .. కోల్‌కతాలోని ఆర్‌జికార్ ఆస్పత్రిలో వైద్యురాలిపై జరిగిన అత్యాచారం, హత్య మరియు రాష్ట్రానికి సంబంధించిన ఇతర అంశాలపై నిరసనకారులు ప్రశ్నలు లేవనెత్తడంతో అంతరాయం ఏర్పడింది. 'సోషల్ డెవలప్‌మెంట్ గర్ల్, చైల్డ్ అండ్ వుమెన్ ఎంపవర్‌మెంట్ ఇన్ వెస్ట్‌బెంగాల్' అంశంపై మమతా బెనర్జీ ప్రసంగిస్తుండగా.. సుమారు ఆరుగురు పోస్టర్లు ప్రదర్శించారు. ఆర్‌జికార్ ఘటనపై వివరణనివ్వాలని నినాదాలు చేపట్టారు. "ఈ కేసు విచారణలో ఉందని మీకు తెలుసు, కేంద్ర ప్రభుత్వం ఆ కేసును స్వాధీనం చేసుకుంది. ఈ కేసు రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో లేదు. ఇక్కడ రాజకీయాలు చేయవద్దు. ఇది రాజకీయ వేదిక కాదు " అని అన్నారు.
నిరసనలపై యుకెలోని స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) యూనిట్ సోషల్ మీడియా ఎక్స్‌లో ఒక ప్రకటనను విడుదల చేసింది. మమతా బెనర్జీ బహిరంగంగా వెల్లడిస్తున్న అసత్యాలను వ్యతిరేకించామని పేర్కొంది. పశ్చిమబెంగాల్‌లో సామాజిక అభివృద్ధికి



తాను మార్గదర్శిగా పేర్కొన్నారని, దానికి ఆధారాలు ఏమిటని నిలదీశామని తెలిపింది. తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తీకరించడానికి అనుమతించడానికి బదులుగా పోలీసులతో అడ్డుకున్నారని పేర్కొంది. ఆర్‌జికార్ ఘటనపై బాధితులను నిందించడం, కేసు పట్ల ఉదాసీనంగా వ్యవహరిస్తూ చేసిన ప్రకటనలను ఎండగట్టామని పేర్కొంది. పశ్చిమబెంగాల్‌లోని విద్యార్థులు, శ్రామిక ప్రజలకు మద్దతుగా, యుకె–ఎస్ఎఫ్ఐ మమతా బెనర్జీ, ఆమె పార్టీ అవినీతి, అప్రజాస్వామిక పాలనకు వ్యతిరేకంగా తమ స్వరాన్ని లేవనెత్తిందని ఆ ప్రకటనలో తెలిపింది.



## బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్‌కు అస్వస్థత

బ్రిటన్ : బ్రిటన్ రాజు కింగ్ చార్లెస్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఇటీవల ఆయన క్యాన్సర్ బారినపడిన సంగతి విదితమే. క్యాన్సర్‌కు చికిత్స తీసుకుంటుండగా చార్లెస్‌కు కొన్ని సైడ్ ఎఫెక్ట్‌లు తలెత్తినట్లు ప్యాలెస్ వెల్లడించింది. దీంతో ఆయన్ను ఆస్పత్రిలో చేర్పించినట్లు తెలిపింది. వైద్యుల సూచన మేరకు గురు, శుక్రవారాల్లో జరగాల్సిన ఆయన కార్యక్రమాలను రద్దు చేసినట్లు ప్యాలెస్ పేర్కొంది.


## ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి ముగ్గురు మృతి



ఘజియాబాద్ : ఉత్తరప్రదేశ్ ఘజియాబాద్‌లోని మోడీనగర్ ప్రాంతంలో ఉన్న ఓ రోలర్ ఫ్యాక్టరీలో బాయిలర్ పేలి ముగ్గురు కార్మికులు మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం తెల్లవారుజామున జరిగినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి దర్యాప్తు ప్రారంభించినట్లు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ జ్ఞాన్ ప్రకాశ్ మీడియాకు వెల్లడించారు.

## వీసాల కష్టాలు షురూ !

**రెండు వేల అపాయింట్‌మెంట్ల రద్దు**
**అమెరికా ఎంబసీ ప్రకటన**



న్యూఢిల్లీ : భారత్ తమకు మిత్రదేశం అని పేర్కొంటూనే అమెరికా ఆంక్షల కొరడా ఝులిపిస్తోంది. వీసాలనూ తెగ్గోస్తోంది. వ్యవసాయ ఉత్పత్తులు, ఆటో, ఇంధన, ఐటి తదితర రంగాల్లో ఇప్పటికే టారీఫ్‌లు విధిస్తూ వచ్చిన ట్రంప్ సర్కార్.. ఇప్పుడు భారతీయ విద్యార్థులకు జారీ చేసే వీసాలనూ భారీగా కుదిస్తోంది. నకిలీ డాక్యుమెంట్లు, మోసాలను సాకుగా చూపుతూ పెద్ద మొత్తంలో వీసాల ఇంటర్వ్యూలను సైతం రద్దు చేస్తోంది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా దౌత్య కార్యాలయం గురువారం ఒక ప్రకటన చేసింది. మోసపూరిత విధానాలను, చర్యలను ఎదుర్కొంటామని,ఇలాంటి అవినీతి, మోసాలను సహించబోమని పేర్కొంది. 'బాట్‌ల (ఇంటర్నెట్ ఆధారిత చిన్న రోబోట్ సాంకేతికత) ద్వారా వీసాల అప్పాయింట్‌మెంట్ కోసం దరఖాస్తు చేసుకున్న రెండు వేల అప్పాయింట్‌మెంట్లను రద్దు చేస్తున్నాం. ఇవన్నీ కూడా తప్పుడు వ్యక్తుల ప్రమేయంతో చేసినట్లు భావిస్తున్నాం. విధానాల ఉల్లంఘనలను సహించే ప్రసక్తే లేదు. ఇలాంటి మోసాలకు పాల్పడిన సంబంధిత ఏజెన్సీల ఖాతాలపైనా చర్యలు తీసుకుంటాం' అని భారత్‌లో అమెరికా ఎంబసీ సామాజిక మాధ్యమాల్లో గురువారం పోస్టు చేసింది. ఈ చర్య తక్షణమే అమల్లోకి వస్తుందని ఆ పోస్టు పేర్కొంది. గతంలో కూడా వీసాలకు సంబంధించి మోసాలు జరిగిన కేసులు వున్నాయి. వాటిని భారత్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) దర్యాప్తు చేస్తోంది. నకిలీ పత్రాలను ఉపయోగించి, ఇతర అనుమానాస్పదమైన మార్గాల్లో అమెరికా వీసాలను ఏర్పాటు చేయడంలో ఏజెంట్ల పాత్ర వున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఇడి దర్యాప్తు చేపట్టింది. అమెరికాకు వీసా కావాలని దరఖాస్తు చేసుకునే వారి నుండి ఇటువంటి ఏజెంట్లు కమిషన్ పేరుతో పెద్ద మొత్తంలో డబ్బులు కూడా వసూలు చేస్తున్నారని వెల్లడైంది.



# చక్కని ఆరోగ్యం



## డాల్డా తింటే ఈ వ్యాధులు వచ్చే ప్రమాదం..?



మనలో చాలామందిని అనేక ఆరోగ్య సమస్యలు వేధిస్తూ ఉంటాయి. ఆ ఆరోగ్య సమస్యలలో ఎక్కువ సమస్యలు మన ఆహారపు అలవాట్ల వల్లే వస్తాయి. ముఖ్యంగా డాల్డాతో చేసిన వంటకాలు తింటే ఆరోగ్య సమస్యలు వేధించే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు చెబుతున్నారు. డాల్డాతో చేసిన వంటకాలను ఎక్కువగా తింటే బరువు పెరిగే అవకాశాలు ఉంటాయి. ఇందులో మంచి కొవ్వుల కంటే చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. వనస్పతిలో చెడు కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. మంచి కొవ్వులతో పోల్చినప్పుడు చెడు కొవ్వులు శరీరంపై ప్రతికూల ప్రభావం చూపిస్తాయి. వనస్పతిలో ఉండే ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్స్ వల్ల గుండె సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ఎల్‌డీఎల్ నిష్పత్తిని తగ్గించకుండా పెంచుతాయి. వీటి స్థాయి హెచ్‌డీఎల్ లేదా మంచి కొవ్వుల స్థాయికి చేరడంతో అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశముంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం ఆహారంలో ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు 4 శాతం కంటే తక్కువగా ఉండాలి. కానీ భారతదేశంలో ఉపయోగించే వనస్పతిలో సాధారణం కంటే 40-50 శాతం ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు ఎక్కువగా ఉంటున్నాయని ఓ అధ్యయనం ద్వారా స్పష్టమైంది.

శాట్యురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ శరీరానికి ఎంతో హానికరమైనవి. ఇవి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. సాధారణంగా కొబ్బరినూనెలో కనిపించే చిన్న, మధ్యతరహా లు సీరం లిపిడ్స్‌పై ప్రభావం చూపించవు. ఎందుకంటే అవి హానికరం కాదు కాబట్టి. కానీ వరస్పతిలో స్ఫా లు భారీగా ఉంటాయి కావున ఇవి సీరం లిపిడ్స్‌పై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయి. దీంతో చెడు కొవ్వులు పెరిగిపోవడం వల్ల గుండె జబ్బులతో పాటు రొమ్ము క్యాన్సర్ వంటివి వస్తాయి. ప్రీక్లాంప్సియా అనేది అధిక రక్తపోటు, మూత్రంలో అధిక ప్రొటీన్ విసర్జన లక్షణం. గర్భధారణ సమయంలో గర్భాశయ పిండం పరిమితి పెరగడం వల్ల, ప్రసూతి వల్ల కలిగే నష్టాల వల్ల ప్రీక్లాంప్సియా ఏర్పడుతుంది. ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్‌లలో వ్యాక్సినిక్ యాసిడ్, ఎలైడిక్ యాసిడ్ అనేవి ప్రముఖమైనవి. గర్భధారణ సమయంలో ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు ఉన్న ఆహారం ఎక్కువ తీసుకోవడం వల్ల శరీరంలో ఎలైడిక్ యాసిడ్ కంటెంట్ పెరుగుతుంది. దీంతో ప్రీ క్లాంప్సియా వంటి గర్భధారణ సంబంధమైన సమస్యలు తలెత్తుతాయి. ఇది అధిక రక్తపోటును పెంచడంతో పాటు శరీరంలోని అనేక అవయవాలను తీవ్రనష్టం చేకూరుస్తుంది. సాధారణంగా గర్భం దాల్చిన మహిళల్లో పాలీ అన్ సాచురేటెడ్ కొవ్వు పదార్థాలు కడుపులోని పిండానికి సంబంధించి దృష్టి కోణంతో పాటు నాడీ వ్యవస్థ పెరుగుదలపై ప్రభావం చూపిస్తాయి. ఒక అధ్యయనం ప్రకారం ట్రాన్స్ ఫ్యాటీ యాసిడ్లు లినోలిక్ ఆమ్లంను నిరోధిస్తాయి. దీంతో మంచి కొవ్వు ఆమ్లం కొరత ఏర్పడుతుంది. ఇది కడుపులోని పిండానికి సంబంధించి దృష్టి సమస్యలకు దారి తీస్తుంది. ట్రాన్స్ ఫ్యాట్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్టలో కొవ్వు నిల్వలు పెరిగి బరువు పెరుగుతారు. జంతువుల కళేబరాల నుంచి తయారైన వనస్పతి, పారిశ్రామికంగా ఉత్పత్తి అయ్యే వనస్పతిలో ఒకే మొత్తంలో క్యాలరీలు ఉంటాయి. ఇలాంటి కొవ్వులను తింటే శరీర బరువు త్వరగా పెరగడంతో పాటు పొత్తి కడుపులో కొవ్వు అధికమొత్తంలో పేరుకుపోతుంది. తద్వారా ఊబకాయం సమస్యలు దరిచేరుతాయి.

## బీట్రూట్‌తో కంటి చూపు మెరుగు పడుతుందా..?



అమ్మ ఎప్పుడైనా బీట్రూట్ వండితే ఆ రోజు ఇంట్లో ఓ చిన్న సైజు యుద్ధం జరిగిపోతుంది. 'ఈ కూర ఎందుకు వండావ్?' అంటూ రుసరుసలాడేవారు ఎక్కువ మందే ఉంటారు. బీట్రూట్ జ్యూస్ తాగమంటే ముఖం ఆముదం తాగమన్నట్లుగా పెట్టేవారు సైతం ఉంటారు. అసలు బీట్రూట్ తినడం వల్ల కలిగే ఆరోగ్యప్రయోజనాల గురించి తెలుసుకొంటే మనం ఇలా మాట్లాడం. రక్తహీనతతో బాధపడేవారికి ఆహారంలో బీట్రూట్ భాగం చేసుకోమని, బీట్రూట్ జ్యూస్ తాగమని సూచిస్తారు వైద్యులు. అసలు అంత గొప్ప పోషకాలు ఏముంటాయి బీట్రూట్‌లో అని అనిపిస్తోంది కదా? అంతేకాదు కంటి చూపును మెరుగుపరచడంలో కూడా బీట్‌రూట్ తర్వాతే మరేదైనా. అయితే, ఇది క్యారెట్‌లా రుచిగా ఉండదు. వగరుగా చప్పగా అనిపిస్తుంది.

కాబట్టి దీన్ని సలాడ్ రూపంలో తీసుకుంటే బెటర్. ఈ సలాడ్‌ను రోజూ తీసుకుంటే మరెన్నో ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయి. మరి సలాడ్‌ను ఎలా తయారు చేసుకోవాలో చూద్దామా!

బీట్ రూట్‌పై ఉండే తొక్కను తీసేసి నీళ్లలో వేసి ఉడికించాలి. అందులో కాస్త ఉప్పు వేయండి. ఆ తర్వాత వాటిని చిన్న చిన్న ముక్కలుగా కోసి గిన్నెలో వేయాలి. తర్వాత ఉల్లిపాయలను తరిగి బీట్ రూట్ ముక్కలతో కలిపేయాలి. తర్వాత ఆలివ్ ఆయిల్, వెనిగర్‌తో పాటు రుచి కోసం కొద్దిగా ఉప్పు వేయండి. చివర్లో ఈ సలాడ్ మీద కొంచెం వెనిగర్ చల్లి గంటపాటు పక్కన పెట్టండి. అంతే బీట్ రూట్ సిద్ధం. ఈ సలాడ్‌ను రోజూ తినడం వల్ల పెద్ద పేగు, కాలేయం శుద్ధి అవుతాయి. బీట్‌రూట్‌కు ఎరుపు రంగుని కలిగించే బీటాసైయానిన్‌కు పేద్దపేగుల్లో క్యాన్సర్‌తో పోరాడే లక్షణం ఉంది. బీట్‌రూట్ వల్ల కంటి చూపు కూడా మెరుగవుతుంది. అనీమియాతో బాధపడేవారు రోజూ ఒక కప్పు బీట్‌రూట్ రసం తాగితే త్వరగా సమస్య నుంచి బయటపడతారు. డయాబెటిక్ రోగులు బీట్‌రూట్ తీసుకుంటే లివర్ సంబంధ సమస్యలు తలెత్తవు. బీట్‌రూట్ కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది. బీట్‌రూట్ మలబద్ధకాన్ని నివారిస్తుంది. బీటర్‌రూట్ బోరాన్ లైంగిక హార్మోన్లను ఉత్పత్తి చేస్తుంది. బీట్‌రూట్ జ్యూస్ రక్తపోటును నియంత్రిస్తుంది. గర్భిణుల్లో ఆరోగ్యకరమైన కణజాలం వృద్ధి చెందేలా చేస్తుంది. బీట్‌రూట్ మెదడు భాగంలో రక్త ప్రసరణ వేగాన్ని పెంచి చురుగ్గా ఆలోచించే శక్తిని ఇస్తుంది. ఈ దుంపలోని నైట్రేట్లు రక్తంలో కలిసిన తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌ను ఉత్పత్తి చేస్తాయి. నైట్రేట్లతోపాటు విటమిన్లు,

ఖనిజాలు, అమైనో ఆమ్లాలూ బీట్‌రూట్‌లో పుష్కలంగా ఉంటాయి. కాల్షియాన్ని వినియోగించుకోవడానికి తోడ్పడే సైలీషియా సైతం బీట్‌రూట్‌లో ఉంది.

చర్మ సౌందర్యానికి అవసరమైన విటమిన్-%దీ% బీట్‌రూట్‌లో పుష్కలంగా ఉంటుంది. బీట్‌రూట్ చర్మం, గోళ్లు, వెంట్రుకలను ఆరోగ్యంగా ఉంచుతుంది. పెదవులు పొడిబారకుండా బీట్‌రూట్ కాపాడుతుంది. బీట్‌రూట్‌లోని బీటేన్ రక్తనాళాలు పెళుసుబారకుండా కాపాడుతుంది. రక్తనాళాలు, జ్ఞాపకశక్తి, కాలేయం పనితీరు మెరుగుపడటానికీ బీట్‌రూట్ తోడ్పడుతుంది.

## బోధిసత్త్వుని ఉపాయం



మనిషికి మరణభయం, మరణ దుఃఖం సహజం. ఈ భయం నుంచీ, ఈ దుఃఖం నుంచి బయటపడవేసే మార్గాల్లో మానవీయమైనది బౌద్ధం. కన్నవారు, తోడబుట్టినవారు, ఆలుబిడ్డలు, ప్రియమైన బంధుమిత్రులు... ఇలా సన్నిహితుల మరణాలు మనిషిని కుంగదీస్తాయి. కర్తవ్యం నుంచి దూరం చేస్తాయి. చిరకాలం దుఃఖంలో చిదిమేస్తాయి. కన్నబిడ్డ మరణం కలిగించే కడుపు కోత వర్ణనాతీతం. అలాంటి పుత్రశోకంలో పడి, కర్తవ్యాన్ని విస్మరించిన ఒక తండ్రికి... మరణ కారణాలను తెలిపి, దుఃఖం నుంచి దూరం చేసిన ఒక పండితుడి సందేశం ఇది. పూర్వం కేశవ మహారాజు మధురా నగరాన్ని రాజధానిగా చేసుకొని... సమస్త జంబూద్వీపాన్నీ పరిపాలిస్తున్నాడు. కేశవుడు మహా యోధుడు. మల్ల యుద్ధంలో మేటి. చక్రాయుధాన్ని సంధించి – శత్రువుల తలలు నరకడంలో సిద్ధహస్తుడు. తన భుజబలంతో జంబూ దీపాన్నంతటినీ జయించాడు. చిరకాలం పరిపాలించాడు. కేశవునికి పదిమంది సోదరులు. అందరూ అతనికి అండగా ఉండేవారు. వారిలో తొమ్మిదోవాడు గొప్ప పండితుడు. అతని పేరు ఘటుడు. అందరూ అతణ్ణి 'ఘట పండితుడు' అనేవారు.

కాలక్రమంలో వారందరికీ సంతానం కలిగింది. వంశాభివృద్ధిని చూసి కేశవుడు ఎంతో సంతోషంగా ఉన్న సమయంలో... అతని ప్రియమైన పెద్దకొడుకు అకాల మృత్యువాత పడ్డాడు.

ఎంతకాలమైనా కేశవుడు ఆ దుఃఖం నుంచి తేరుకోలేకపోయాడు. నిద్రాహారాలు మానేశాడు. చివరకు మంచం పట్టాడు. రాజ్య వ్యవహారాలు పూర్తిగా విస్మరించాడు. సోదరులు అతనికి ఎన్నో రకాలుగా చెప్పారు. మంత్రులు మొరలు పెట్టుకున్నారు. ఎవరు ఎన్నిరకాలుగా చెప్పినా అతని దుఃఖాగ్నిని చల్లార్చలేకపోయారు. పుత్రశోకం అతణ్ణి పట్టి పీడిస్తూనే ఉంది. తన అన్నను దుఃఖాగ్ని నుంచి దూరం చేయాలనుకున్నాడు ఘట పండితుడు. దానికోసం ఒక ఉపాయాన్ని ఆలోచించాడు. రోహిణీయుడు అనే మంత్రిని పిలిచి, తన ఆలోచన చెప్పాడు. మరునాడు ఘట పండితుడు పిచ్చిపట్టిన వాడిలా మారాడు. నగర వీధుల్లో గెంతుతూ, దుస్తులు చించుకుంటూ, పిచ్చిపిచ్చిగా మాట్లాడుతూ తిరగసాగాడు. "నాకు కుందేలు కావాలి. అదిగో... అల్లదిగో... ఆకాశంలోని చందమామలో కనిపించే కుందేలు కావాలి" అని కనిపించిన వారందరినీ అడుగుతూ, అరుస్తూ తిరగసాగాడు. ఈ విషయాన్ని మంత్రి రోహిణీయుడు వెళ్ళి, కేశవ మహారాజుకు చెప్పాడు.

"అయ్యో! అమాత్యా! ఇదేమి కాలవైచిత్రి? పుత్రశోకంతో అలమటించే నాకు ఈ సోదరుని దుఃఖం మరొకటా! వెంటనే వెళ్ళి, ఘటుణ్ణి తీసుకురా" అని పంపాడు రాజు. ఘటుడు వచ్చాక – "సోదరా! నీకు అడవిలో తిరిగే అందమైన కుందేళ్ళు వందలు, వేలు తెప్పించి ఇస్తాను. కాదంటే బంగారు కుందేలు... లేదంటే వజ్రాల కుందేలు చేయించి ఇస్తా" అన్నాడు."వద్దు, వద్దు. నాకు చంద్రునిలోని కుందేలే కావాలి" అన్నాడు ఘటుడు. "నీ పిచ్చి కాకపోతే... చంద్రుడిలో ఉండేది కుందేలు నీడ. దాన్నెలా తెస్తాం?" అన్నాడు కేశవుడు. "అన్నా! నీవు మంచి విషయం చెప్పావు. ఆ చెప్పే నీతులు మాకేనా? నీకు కూడానా?" అని అడిగాడు ఘటుడు. "నీవేమంటున్నావు ఘటా?" అని ప్రశ్నించాడు కేశవుడు. "అవును అన్నయ్యా! నేను చంద్రుడిలో నీడగా అయినా కనిపించే దాన్ని కోరుకుంటున్నాను. మరి నీవు? కనిపించని దాన్నే కోరుకుంటున్నావ్!" అన్నాడు ఘటుడు. "నేనా?" అన్నాడు కేశవుడు విస్మయంగా. "అవును అన్నయ్యా! చంద్రుడిలోని కుందేలును ఎలా తీసుకురాలేమో... పోయిన ప్రాణాలను కూడా అలాగే తీసుకురాలేం. ఎంత ధనాన్ని ధారపోసినా, ఎన్ని మంత్ర తంత్రాలు చేసినా, ఎన్నెన్ని ఔషధాలు ఉపయోగించినా తీరిన ఆయువులు తిరిగి వస్తాయా? పుట్టిన ప్రతి జీవికీ ఎప్పుడో ఒకప్పుడు మరణం తప్పదు. దానికోసం ఇంతగా శోకించడం తగదు. ఈ విషయం నీకు తెలియదా! నీవు నన్ను పిచ్చివాడని అంటున్నావు... కానీ..." అన్నాడు ఘట పండితుడు. దానితో... ఇంతకాలం తాను ఎంత పిచ్చిగా ప్రవర్తించినదీ కేశవుడు తెలుసుకున్నాడు. దుఃఖం నుంచి కోలుకున్నాడు. విముఖుణ్ణి సుముఖుడిగా చేసిన ఘట పండితుడి ఉపాయ కుశలతను అందరూ మెచ్చుకున్నారు. ఈ కథలో ఘట పండితుడే బోధిసత్త్వుడు.

## తల నొప్పితో బాధపడుతున్నారా ?

తల నొప్పి అనేది సాధారణమైన సమస్య అయినప్పటికీ దీనిపై కొంత అవగాహన కలిగి ఉండడం అనేది చాలా మంచిది. మనలో చాలా మందిని తరచూ వేధించే ఆనారోగ్య సమస్య 'తల నొప్పి'. ఇది ప్రధానంగా శారీరకంగా గానీ ,మానసికంగా గానీ కలిగే ఒత్తిడి,మానసిక ఆందోళన, ఒత్తిడి, నిద్ర లేమి,వంటి కారణాల వల్లే ఎక్కువగా తల నొప్పి వస్తుంటుంది. అయితే ఈ తలనొప్పి ఎక్కువసేపు ఉండదు. ఆహారం తీసుకున్నాక టాబ్లెట్ వేసుకుంటే తలనొప్పి తగ్గుతుంది. సాధారణంగా తల నొప్పులు హానికరం కాదు. కానీ అతి తక్కువ మందిలో ఈ తల నొప్పులు తీవ్ర అనారోగ్యానికి కూడా దారి తీస్తాయి. తీవ్రమైన తలనొప్పి కి డాక్టర్ని సంప్రదించడం ఉత్తమం. అయితే సాధారణంగా వచ్చే తలనొప్పినీ మన ఇంట్లో సహజసిద్ధంగా, కొన్ని చిట్కాల ద్వారా కూడా తగ్గించుకోవచ్చు అవేమిటో ఇప్పుడు చూద్దాం. సాధారణంగా మనిషికి 8 గంటల నిద్ర అవసరం



అలా కాకుండా రాత్రిళ్లు ఎక్కువగా మొబైల్ స్క్రీన్ ముందు గడిపితే తలనొప్పి రావడం ఖాయం అందుకే సాధ్యమైనంత వరకు తొందరగా పడుకోవడానికి ఉపక్రమించండి. తల నొప్పికి ప్రధాన కారణం డీహైడ్రేషన్ అందుకే నీటిని బాగా తాగాలి, అలాగే నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవడం ఉత్తమం. తలనొప్పిగా ఉన్నప్పుడు జీడిపప్పు, పిస్తా, బాదంపప్పులను తింటే వెంటనే తలనొప్పి తగ్గుతుంది. ఇవి పెయిన్ కిల్లర్స్‌గా పనిచేస్తాయి. కంప్యూటర్‌ను చూస్తూ వర్క్ చేసే వారికి తరచూ తల నొప్పి వస్తుంటుంది. అందుకే మధ్య మధ్యలో వర్క్‌కి విరామం ఇవ్వాలి. స్క్రీన్ బ్రైట్‌నెస్‌ని తక్కువగా పెట్టుకోవాలి. కొబ్బరి నూనెకు ఒంట్లో వేడిని తగ్గించే గుణం ఉంది కాబట్టి నూనెను నుదుటిపై 15 నుంచి 20 నిమిషాల పాటు మసాజ్ చేస్తే తలనొప్పి తగ్గుతుంది. మన వంటగదిలో అల్లం దివ్యౌషధం. ఒక గ్లాస్ వేడి నీటిలో ఒక టీస్పూన్ అల్లం రసం కలుపుకుని తాగినా తలనొప్పి నుంచి వెంటనే ఉపశమనం పొందవచ్చు. తలనొప్పి ఉన్న సమయంలో ప్రశాంతమైన వాతావరణంలో కాసేపు కలగడం ఉత్తమం. అలాగే మానసిక ప్రశాంతత కోసం వ్యాయామం, ధ్యానం, వాకింగ్ వంటివి కూడా పాటించవచ్చు. మరీ తీవ్రమైన తలనొప్పి తో బాధపడుతుంటే తప్పనిసరిగా వైద్యుల్ని సంప్రదించి తగిన సలహాలు తీసుకోవడం ఉత్తమం.

## ఎకో ప్లస్ ఎకనామిక్ ఫ్రెండ్లీ.. e -సైకిల్





సంక్షోభాలే కొత్త మార్పులకు వేదికలవుతాయని చెప్పేందుకు కొవిడ్ మహమ్మారే ఓ ఉదాహరణ. కరోనా వైరస్ వల్ల ప్రపంచవ్యాప్తంగా పని పరిస్థితులు, మానవ జీవన విధానంలో గుణాత్మక మార్పులు చోటుచేసుకోగా.. పర్యావరణ పరిరక్షణకు తమ వంతుగా పలు సంస్థలు ఎకో ఫ్రెండ్లీ ప్రొడక్ట్స్ రూపొందిస్తున్నాయి. ప్రజలు కూడా ఈ తరహా వాహనాల వైపు మొగ్గు చూపుతుండటంతో ఎలక్ట్రిక్ వెహికల్(ఈవీ) ఇండస్ట్రీకి నూతనోత్తేజం లభిస్తోంది. కాగా గతేడాది కరోనా ప్రభావం ఉన్నప్పటికీ %వ%-వెహికల్ సేల్స్ 20% పెరిగినట్లు సొసైటీ ఆఫ్ మ్యానుఫాక్చరర్స్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికల్స్ గణాంకాలు పేర్కొంటున్నాయి. అంతేకాదు సమీప భవిష్యత్తులోనే మరో 5 శాతం మేరకు ఈ వాహనాల సేల్స్ పెరుగుతాయని స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో స్పెషల్ ఫీచర్స్‌తో ఆకట్టుకుంటున్న పుణె స్టార్టప్ కంపెనీ రూపొందించిన సైకిల్ విశేషాలేంటో తెలుసుకుందాం.

సాధారణంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ మ్యానుఫాక్చరర్ కంపెనీలు రూపొందించే %వ%-సైకిల్స్ టెక్నాలజీపరంగా అడ్వాన్స్‌డ్ ఫీచర్స్‌తో కస్టమర్స్‌ను ఆకట్టుకునేలా ఉంటున్నాయి. రివర్స్ గేర్స్, థెఫ్ట్ అలారం, సైడ్ స్టాండ్ సెన్సార్స్, డబుల్ బ్యాటరీస్, డ్యూయల్ డిస్క్ బ్రేక్స్‌తో ఇండియన్ రోడ్స్‌కు సూటబుల్ అయ్యేలా, ధర కూడా తక్కువగా ఉండేలా మ్యానుఫాక్చర్ కంపెనీలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. పుణెకు చెందిన అలాంటి స్టార్టప్ కంపెనీయే నెక్స్‌జు మొబిలిటీ(%చీవఞఓబ వీశీఎఱశ్రీ‌ఱ‌ఎ%). ఎలక్ట్రిక్ వెహికల్స్, సైకిల్స్ ప్రొడక్షన్ కోసం హార్వర్డ్ బిజినెస్ స్కూల్ పూర్వ విద్యార్థి అతుల్య మిట్టల్ 2015లో ఈ కంపెనీని ప్రారంభించాడు. అసలు ఆయనకు ఈ ఆలోచన ఎలా వచ్చిందంటే..భారత్‌లో అతిపెద్ద పిజ్జా రెస్టారెంట్ ఫ్రాంచైజ్ 'పాపా జాన్స్ ఇండియా (%ఖఞఖఞ జీశీ‌ఫ్ర%'%ం ×అఇఞ%)'లో ఇన్వెస్టర్ అయిన అతుల్య.. పిజ్జా డెలివరికీ ఎలక్ట్రిక్ స్కూటర్స్ ఉపయోగిస్తే ఎలా ఉంటుందని ఆలోచించాడు. ఈ మేరకు వాటిపై రీసెర్చ్ చేసి, ఇందులో ఏయే చాలెంజెస్ ఉన్నాయో తెలుసుకున్నాడు. ఎలక్ట్రిక్ వెహికల్స్‌కు ఇండియన్ మార్కెట్ కూడా ఉంటుందని గ్రహించి మొత్తానికి స్టార్టప్ స్టార్ట్ చేశాడు. ఈ క్రమంలో తాము రూపొందించే %వ%-సైకిల్.. కస్టమర్లకు అతి తక్కువ ధరకు లభించడంతో పాటు ఎన్విరాన్‌మెంట్ ఫ్రెండ్లీగా ఉండాలని నిర్ణయించుకున్నాడు. అలా స్పెసిఫికేషన్స్ నిర్ధారించుకున్న తర్వాత ఎలక్ట్రిక్ సైకిల్స్ రూపొందించి 2018 మార్చిలో మార్కెట్‌లో విడుదల చేశాడు. కానీ కొవిడ్ కారణంగా ఊహించిన స్థాయిలో ఆదరణ లభించలేదు. ఆ తర్వాత గ్రాడ్యువల్‌గా అమ్మకాలు పెరిగాయి. రూ.50 ఖర్చుతో ఒక్కసారి చార్జ్ చేయించుకుంటే వీటిపై 1,000 కిలోమీటర్లు ప్రయాణించొచ్చని అతుల్య తెలిపారు. పైగా వీటికి మెయింటెనెన్స్ చార్జెస్ కూడా ఉండవు. బేసిక్ సాకెట్స్ ఫోన్లు, ల్యాప్ టాప్‌లకు వాడే చార్జర్లతో ఈ సైకిళ్లను ఎక్కడైనా చార్జ్ చేసుకోవచ్చు.

'నెక్స్‌జు సంస్థ ఇండియన్ ఎలక్ట్రిక్ మొబిలిటీ ఇండస్ట్రీకి బూస్టప్ ఇస్తోందని, మేక్ ఇన్ ఇండియాలో భాగంగా లోకల్ ప్లేసెస్‌లో త్వరలోనే మ్యానుఫాక్చరింగ్ ప్లాంట్స్ ఏర్పాటు చేయబోతున్నట్లు' ఆ సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాహుల్ షోనక్ తెలిపారు. ఈ %వ%-సైకిల్ ధర రూ.31,983/- నుంచి 42,317/- మధ్య ఉండగా, ఇందులో రెండు రకాలున్నాయి. ంాంప్ న్ (%=శీఎజూబం%), రోడ్‌లార్క్(%=ఖీఒశ్రీఖతీఎ%). 26 ఇంచుల నైలాన్ టైర్స్, 36 వోల్టులు, 250 వాట్ల డీసీ మోటార్లు ఈ సైకిల్స్‌కు అమర్చారు. ఈ రెండు రకాల %వ%-సైకిళ్లు పూర్తిస్థాయిలో చార్జ్ కావడానికి 3 నుంచి 4 గంటల సమయం పడుతుంది. రోడ్ లార్క్‌కు రెండు బ్యాటరీలుండగా, ఒకటి డిటాచబుల్ ఒకటి నాన్ డిటాచబుల్. సైకిళ్లలో అమర్చబడిన మోటార్, బ్యాటరీకి కంపెనీ 18 నెలల వారంటీ ఇస్తోంది. కాగా పెట్రోల్, డీజిల్ ధరలు రోజురోజుకూ ఆకాశాన్నంటుతున్న ఈ సందర్భంలో నెక్స్‌జు %వ%-సైకిళ్లు చాలా ఉపయోగపడతాయని, ఈ సైకిల్ రోడ్డు మీద నడుపుతూ ఎగ్జైట్‌గా ఫీలయ్యానని నొయిడాకు చెందిన రితూ సింగ్ అభిప్రాయపడ్డారు. త్వరలో తమ నెక్స్‌జు ప్రొడక్ట్స్ ఈ కామర్స్ ప్లాట్‌ఫామ్స్‌లో అందుబాటులోకి తీసుకొస్తామని సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.

## సర్వం ఆయనకు అర్పిద్దాం!

భౌతికమైన కొలతలకు అందని దివ్యమైన ప్రశాంతతను చేకూర్చేదే శివతత్త్వం. దానిలో విశ్రమించడమే శివరాత్రి. ప్రతి సంవత్సరంలోనూ మనిషి బుద్ధిని, ఆధ్యాత్మికతను పెంపొందించే కొన్ని ప్రత్యేకమైన రోజులు, సమయాలు ఉంటాయి. అటువంటి సమయాలలో మనం ఏం కోరుకున్నా అవన్నీ ఫలిస్తాయి. అటువంటి పవిత్ర దినాలలో శివరాత్రి ఒకటి. 'శివరాత్రి' అంటే శివునిలో ఆశ్రయం పొందడం. శివుడంటే శాంతి, అనంతత్వం, సౌందర్యం, అద్వైతం. సమస్త విశ్వంలో నిండిఉన్న 'ధ్యానం' అనే స్థితే శివుడు. మానవ సహజ స్వభావం కూడా శివతత్త్వమే. కాబట్టే మనం శివునిలో ఆశ్రయం పొందుతాం. 'శక్తి' అనేది జనించేదే తప్ప, నశించేది కాదని సుప్రసిద్ధ శాస్త్రవేత్త ఐన్‌స్టీన్ నిరూపించారు. శక్తిని కేవలం ఒక రూపం నుంచి మరొక రూపానికి మార్చవచ్చు. అలా మారే శక్తికే 'శివ' అని పేరు. సమస్త విశ్వంలోని ప్రతీ అణువులో, మనలో సైతం నిండి ఉన్న, పరమానందభరితమైన, అమాయకమైన చైతన్యమే శివతత్త్వం. మనలోని శివ తత్త్వాన్ని గుర్తించి ఉత్సవం జరుపుకోవడమే శివరాత్రి. రాత్రి అంటే విశ్రాంతి తీసుకొనే సమయం. ఆ సమయంలో చర్యలన్నీ ఆగిపోతాయి. అంతా నిశ్శబ్దంగా, ప్రశాంతంగా ఉంటుంది, శరీరం నిద్రలోకి వెళుతుంది. శివరాత్రి కేవలం శరీరానికి మాత్రమే కాక మనసు, బుద్ధి, అహంకారాలకు సైతం విశ్రాంతిని ఇస్తుంది. 'శివతత్త్వం' అంటే 'మెలకువగా ఉండడం' అనే అర్థం కూడా ఉంది. ఆ విధంగా చూస్తే, మనలో ఉన్న అన్ని రకాల జడత్వాల నుంచీ మనల్ని మనం మేలుకొలిపే సందర్భం శివరాత్రి. ఇది నిద్రపోయే రాత్రి కాదు, మెలకువగా ఉండే రాత్రి. జీవితంలో మనకు లభించిన




వాటిని గుర్తించి, లభించినందుకు కృతజ్ఞతతో ఉండడాన్ని ఇది సూచిస్తుంది. 'నీకు లభించిన సంతోషాలు నీ అభివృద్ధికి ఉపకరించాయి, వాటికి కృతజ్ఞుడవై ఉండు. నీకు లభించిన కష్టాలు నీ జీవితానికి ఒక గాఢతను, లోతును సమకూర్చాయి. కాబట్టి వాటికీ కృతజ్ఞుడవై ఉండు.' ఇదీ శివరాత్రిని ఆచరించే సరైన విధానం. శివుడు నివసించే ప్రదేశం కైలాసం.' కైలాసం' అనే మాటకు 'ఉత్సవం' అని అర్థం. సన్యాసయినా, సంసారయినా శివుడి నుంచి తప్పించుకోలేరు. ఎందుకంటే, ఎక్కడ ఉత్సవం ఉందో అక్కడ శివుడు ఉంటాడు. అతడి అస్థిత్వాన్ని ప్రతిక్షణం గుర్తుంచుకోవడమే శివరాత్రి సారాంశం. అదే నిజమైన సన్యాసం. దేవునికి ఏదో ఒకటి సమర్పిస్తే కానీ పూజ సంపూర్ణం కాదు. శివుడు చాలా సామాన్యమైన దేవుడు. అతడు అమాయకుడు – భోళానాథ్. ఆయనకు కేవలం బిల్వ పత్రాలు సమర్పిస్తే చాలు. ఇంత సామాన్యంగా ఉండడంలో సైతం లోతైన అర్థం ఉంది. బిల్వ పత్రానికి మూడు ఆకులు ఉంటాయి (త్రిదళం). మనం భగవంతునికి సమర్పించాల్సిన మూడు గుణాలను – సత్వ, రజో, తమో గుణాలను – ఇవి సూచిస్తాయి. మీ జీవితంలోని మంచి గుణాలను, చెడు గుణాలను కూడా... అంటే సర్వస్వాన్నీ శివుడికి సమర్పించి స్వేచ్ఛ పొందండి. విచారం ఎందుకు వస్తుంది? స్థూలంగా చెప్పాలంటే, జీవితంలో ఏదో సాధించలేకపోయినప్పుడు! అప్పుడేం చేయాలి? అన్నీ తెలిసిన భగవంతుడికి, మనలో ఉన్న మనవి అనుకొనే అన్నిటినీ సమర్పించాలి. దేవుని శరణాగతి పొందడంలో అద్భుతమైన శక్తి ఉంది. 'శివరాత్రి' అంటే ప్రగాఢమైన విశ్రాంతి. ఇది మనసు దైవంలో ప్రగాఢమైన విశ్రాంతిని పొందే సమయం. శివరాత్రి రోజున మనం చేసే ధ్యానం అనేక రెట్లు ప్రభావవంతంగా ఉంటుంది. ఎందుకంటే, ఈ రోజు ఆత్మ భూమిని స్పృశిస్తూ ఉంటుంది. శివరాత్రి నాడు ధ్యానం చేస్తే దాని శక్తి వందరెట్లు అధికంగా ఉంటుంది. ఏదైతే నిత్యమై, శాశ్వతంగా ఉంటుందో అదే శివతత్త్వం. 'నమామీశ మీశాన్ నిర్వాణ రూపమ్, విభుం వ్యాపకం బ్రహ్మ వేదస్వరూపమ్' అనే శ్లోకంలో దీన్ని అంతో అందంగా వివరిస్తోంది.

# సినిమా



## యాక్షన్ థ్రిల్లర్‌గా మమ్ముట్టి 'బజూక' ట్రైలర్



మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి చాలా రోజుల తర్వాత మళ్లీ కొత్త సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఆయన ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'బజూక' ఈ సినిమాకు దీనో డెన్నిస్ దర్శకత్వం వహిస్తుండగా.. థియేటర్ ఆఫ్ డ్రీమ్స్, వై నాట్ స్టూడియోస్ బ్యానర్‌లపై డేవిన్ కురియకోస్, జిను వి అబ్రహం, విక్రమ్ మెహ్రా, సిద్ధార్థ్ ఆనంద్ కుమార్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. గౌతమ్ వాసుదేవ్ మీనన్ ఇందులో కీలక పాత్రల్లో నటిస్తున్నాడు. యాక్షన్ థ్రిల్లర్‌గా రాబోతున్న ఈ చిత్రం ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్‌ను చూస్తే ఇది సీరియల్ కిల్లర్‌ను చేధించే కథాంశంతో రాబోతున్నట్లు తెలుస్తుంది. ట్రైలర్‌లో మమ్ముట్టి స్టైలిష్ లుక్‌లో, తీవ్రమైన యాక్షన్ సన్నివేశాలతో కనిపించారు.



## వ్యాపారవేత్త కూతురితో ప్రభాస్ పెళ్లి?

టాలీవుడ్ యంగ్ రెబల్ స్టార్ పెళ్లి గురించి ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. ఇప్పటికే ప్రభాస్ పెళ్లి గురించి చాలాసార్లు వార్తలొచ్చాయి. కానీ అవన్నీ కేవలం రూమర్స్‌గానే మిగిలిపోయాయి. కొన్ని నెలల గ్యాప్ తర్వాత మళ్లీ ప్రభాస్ పెళ్లి గురించి మొదలైంది. త్వరలోనే ఆయన ఓ ఇంటివాడు కాబోతున్నారని నెట్టింట తెగ వైరలవుతోంది. అంతేకాదు రెబల్ స్టార్ పెద్దమ్మ శ్యామలా దేవి అప్పుడే పెళ్లి పనులతో బిజీగా ఉన్నారని టాక్ వినిపిస్తోంది. దీంతో ప్రభాస్ అన్న పెళ్లి కోసం ఎంతోమంది ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయితే మరోసారి ప్రభాస్ పెళ్లి వార్తల నేపథ్యంలో తాజాగా ఆయన టీమ్ స్పందించింది. ప్రభాస్ మ్యారేజ్ గురించి వస్తున్న వార్తలన్నీ అవాస్తవాలేనని కొట్టి పారేశారు. ఓ బిజినెస్‌మెన్ కుమార్తెను పెళ్లి చేసుకోబోతున్నారంటూ వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. ఈ వార్తలపై ఆయన టీమ్‌ను సంప్రదించగా.. ఎలాంటి ఊహగానాలు నమ్మవద్దని రెబల్ స్టార్ అభిమానులకు సూచించారు. గతంలో ప్రభాస్ పెళ్లి గురించిన వచ్చిన రూమర్స్ అందరి దృష్టిని ఆకర్షించాయి. అతను తన బాహుబలి నటి అనుష్క శెట్టితో రిలేషన్‌షిప్‌లో ఉన్నాడని చాలాసార్లు రూమర్స్ వినిపించాయి. ఆ తర్వాత ఈ వార్తలను నటీనటులిద్దరూ ఖండించారు. తాము మంచి స్నేహితులమని క్లారిటీ ఇచ్చారు. ఇక సినిమాల విషయానికొస్తే ప్రభాస్ ప్రస్తుతం దర్శకుడు మారుతీ దర్శకత్వంలో ది రాజా సాబ్ సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా ఏప్రిల్ 10న థియేటర్లలో విడుదల కావాల్సి ఉండగా.. వాయిదా పడింది. ఆ తర్వాత దర్శకుడు హను రాఘవపూడి డైరెక్షన్‌లో ఫౌజీ, సందీప్ రెడ్డి వంగాతో స్పిరిట్, నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి – 2, ప్రశాంత్ నీల్‌తో సలార్ 2: శౌర్యంగ పర్వం సినిమాలను చేయనున్నారు.ఖ



## లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ వార్నింగ్స్‌పై 'సల్మాన్ ఖాన్' రియాక్షన్

తనకు వస్తున్న హత్య బెదిరింపుల గురించి బాలీవుడ్ సూపర్ స్టార్ సల్మాన్ ఖాన్ స్పందించారు. తను నటించిన కొత్త సినిమా సికిందర్ ప్రమోషన్స్‌లో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కొంత కాలంగా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి చంపేస్తామని సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్న విషయం తెలిసిందే. ఆయన ఇంటి ముందు వారు కాల్పులు కూడా జరిపారు. ఏదోరోజు ఆయనపై తప్పకుండా పగ తీర్చుకుంటామని వారు గట్టిగానే హెచ్చరించారు. అయితే, తాజాగా ఈ బెదిరింపులపై సల్మాన్ స్పందించారు. సినిమా షూటింగ్స్ వల్ల ఎప్పుడూ కూడా సల్మాన్ చాలా ప్రయాణాలు చేస్తుంటారు. ఈ క్రమంలో ఆయనకు ప్రభుత్వం కూడా గట్టిగానే భద్రత కల్పించింది. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ హెచ్చరికలపై ఆయన ఇలా స్పందించారు. 'నేను ఎక్కువగా దేవుడిని నమ్ముతాను. నా జీవితం ఆయన చేతుల్లోనే ఉంది. ఆయుష్షు ఎంత వరకు ఆ దేవుడు ఇచ్చాడో అంత వరకు మాత్రమే జీవిస్తాను. ఇదంతా దేవుడి ఇష్టం. గట్టి భద్రత కల్పించారు. ఒక్కోసారి ఇది కూడా పెను సవాలుగా అనిపిస్తుంది. ఏదేమైనా ఆందోళనగా ఉన్నప్పటికీ మన చేతిలో ఏమీ ఉండదు.' అని ఆయన అన్నారు. సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో సికిందర్ చిత్రాన్ని దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తెరకెక్కించారు. రష్మిక మందన్న హీరోయిన్‌గా నటించింది. రంజాన్, ఉగాది సందర్భంగా మార్చి 30న థియేటర్స్‌లోకి రానుంది. 2023లో విడుదలైన 'టైగర్ 3' తర్వాత సల్మాన్ నటించిన సినిమా ఇదే కావడంతో ఆయన ఫ్యాన్స్ సికిందర్ కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపులు వస్తోన్న తరుణంలో సికిందర్ పబ్లిక్ ఈవెంట్స్‌లలో ఆయన పాల్గొనడం లేదు.

# ప్రపంచం చూపు ఇక భారత్ వైపే

-మొదటిపేజీ తరువాయి

అనేక మార్పులు వచ్చాయి. ఒకప్పుడు బీఎస్ఎన్ఎల్, వీఎస్ఎన్ఎల్ ఆధిపత్యం ఉండేది. సంస్కరణలు రావడంతో ప్రైవేట్ సంస్థలు కూడా టెలికాం రంగంలోకి వచ్చాయి. ఇదొక గేమ్ ఛేంజర్ అయింది. ప్రస్తుతం ప్రపంచం చూపు భారతదేశం వైపు మళ్లింది. రాబోయే రోజులంతా భారతదేశానివే. ఐఐటీ మద్రాస్ చాలా విషయాల్లో మొదటి స్థానంలో ఉంది. వివిధ రకాల ఆన్లైన్ కోర్సులు కూడా అందిస్తోంది. ఐఐటీ మద్రాస్ కొత్త ఆవిష్కరణలు,స్టార్టప్ అగ్నికుల్ కోస్మోస్, మైండ్‌గ్రో టెక్నాలజీస్ వంటి స్టార్టప్‌ల్లో నూతన పరిశోధనలు భారతదేశాన్ని అంతరిక్షం, సెమీ కండక్టర్ రంగాల్లో ముందుండేలా చేస్తున్నాయి. ఇక్కడి స్టార్టప్‌లు దాదాపు 80 శాతం సక్సెస్ అయ్యాయి. ఈ ఐఐటీలో తెలుగు రాష్ట్రాల విద్యార్థులు 40 శాతం దాకా ఉన్నారు.' అని సీఎం అన్నారు.

**అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్**

'1995లో నేను ముఖ్యమంత్రి అయ్యాక తర్వాత బిల్ గేట్స్‌ను కలవాలని అడిగినప్పుడు రాజకీయ నేతలతో సత్సంబంధాలు లేవని, కలవడం కుదరదని అన్నారు. అయినప్పటికీ ఆయనతో సమావేశం కావాలని ఒప్పించి దాదాపు 45 నిమిషాలు మాట్లాడాను. హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ స్థాపించాలని బిల్ గేట్స్‌ను కోరాను. ఇప్పుడు మైక్రోసాఫ్ట్‌కు తెలుగువాడైన సత్య నాదెళ్ల సీఈఓగా ఉన్నారు. 2014లో భారత్ పదో ఆర్థిక వ్యవస్థగా ఉండేది. ఇప్పుడు ఐదవ స్థానానికి ఎగబాకింది. మనమంతా మరింత కృషి చేస్తే ప్రపంచంలోనే అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అగ్రస్థానానికి చేరుకుంటుంది.

**అక్కడ తెలుగు, తమిళులే ఎక్కువ**

భారతదేశానికి జనాభా గొప్పవరం లాంటిది. మన దేశానికి ఇంకో 40 ఏళ్ల దాకా జనాభా సమస్య ఉండదు. దక్షిణ భారతదేశంలో కూడా జనాభాను పెంచాల్సి ఉంది. అమెరికా దేశంలో అత్యధిక తలసరి ఆదాయం మన దేశీయులదే. అక్కడి ధనిక ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే తెలుగు, తమిళం వారే ఎక్కువ మంది ఉంటారు. భారతీయులు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో ముందుంటారు. సిలికాన్ వ్యాలీ, నాసా, వాల్ స్ట్రీట్‌లలో భారతీయుల ఆధిపత్యాన్ని సాధిస్తున్నారు.



**ఎనర్జీ రంగంలో ఏపీ ముందు**

ఆంధ్రప్రదేశ్ గ్రీన్ ఎనర్జీ రంగంలో అన్ని రాష్ట్రాల కంటే ముందుంది. భవిష్యత్తులో ఏపీ రూ.2 రూపాయలకే యూనిట్ విద్యుత్తు ఉత్పత్తి చేస్తుంది. భారతదేశం మొత్తం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం ఉంటే, ఇందులో 160 గిగావాట్లు ఒక్క ఏపీలోనే ఉత్పత్తి చేసేందుకు ప్రణాళిక రూపొందించుకున్నాం. ఎనర్జీలో రాష్ట్రానికి రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రాబట్టి 7.5 లక్షల ఉద్యోగాల సాధనే లక్ష్యంగా పెట్టుకున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ యూనిట్ స్థాపిస్తోంది. రిలయన్స్ బయోఎనర్జీ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెడుతోంది. రాబోయే రెండేళ్లలో 20 లక్షల ఇళ్లపై రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటు చేస్తున్నాం.

**ఏపీ ఐటీ పాలసీ దేశానికే మార్గదర్శి**

అభివృద్ధి సాధించాలంటే సుస్థిర పాలన అవసరం. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఐటీ విధానం దేశానికే మార్గదర్శకంగా నిలిచింది. ఏఐ వినియోగాన్ని మరింత ప్రోత్సహిస్తాం. భారతదేశం డేటా సేకరణలో ముందుంది. నేను చేతి వేలుకు పెట్టుకున్న రింగ్ నా ఆరోగ్యం ఎలా ఉందో కూడా ట్రాక్ చేస్తుంది. ఆంధ్రప్రదేశ్‌ను ఇన్నోవేషన్‌కు కేంద్రంగా మార్చేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రూఫ్-ఆఫ్-కాన్సెప్ట్ అవకాశాలను కల్పిస్తాం. భారతదేశ ఆధునిక టెక్నాలజీ, సరైన నాయకత్వంతో అభివృద్ధి చెందుతుంది.' అని సీఎం అన్నారు. ఐఐటీ మద్రాస్ డైరెక్టర్ ప్రొఫెసర్ వి.కామకోటి మాట్లాడుతూ... సైబరాబాద్ అభివృద్ధికి మార్గదర్శకుడు చంద్రబాబు నాయుడు అని ప్రశంసల వర్షం కురిపించారు.

# అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా పిఠాపురం

కాకినాడ : ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంపై పెద్దగా దృష్టి పెట్టడం లేదనిపిస్తుంది. అన్నీ తెలిసి మౌనంగా ఉంటున్నారా? లేక వాటంతట అవే సర్దుకుంటాయని భావిస్తున్నారో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ మౌనం మాత్రం పిఠాపురం టీడీపీ నేతలకు ఎక్కడో కాలుతున్నట్లే కనపడుతుంది. వరసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే పవన్ కళ్యాణ్ కు అన్నీ తెలిసి జరుగుతున్నాయని అనుకోవాలని తెలుగు తమ్ముళ్లు భావిస్తుంటే, పవన్ వస్తే అంతా సెట్ రైట్ అవుతుందని జనసైనికులు చెబుతున్నారు. అసలు పిఠాపురం నియోజకవర్గాన్ని ఎందుకు జనసేన నేతలు ఇంత కాంట్రవర్సీతో కొని తెచ్చుకుంటున్నారన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. పిఠాపురంలో జనసేన ఆవిర్భావ సభకు ముందు నుంచే టీడీపీ, జనసేనల మధ్య వార్ ప్రారంభమయినట్లు కనిపిస్తుంది. ఎలాగంటే మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మాట్లాడుతూ పిఠాపురం అంటే పవన్ కళ్యాణ్ అడ్డా అని అనడం, అక్కడ మరో నేతకు అవకాశం లేదని చెప్పడం వివాదంగా మారింది. నాదెండ్ల మనోహర్ అలాంటి వ్యాఖ్యలు చేశారంటే పవన్ కళ్యాణ్ కు తెలియకుండా చేశారని అనుకోలేం. అందులో పవన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గం కావడంతో ఏం మాట్లాడినా జనసేన నేతలు ఆచితూచి మాట్లాడతారు. నాదెండ్ల మనోహర్ పవన్ కళ్యాణ్ అడ్డా పిఠాపురం అనడంతో వర్మతో పాటు అనేక మంది టీడీపీ నేతలకు కొంత ఇబ్బందికరంగా మారింది. తర్వాత ఆవిర్భావ సభలోనూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు మరింత ఆజ్యాన్ని పోశాయి. పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలుపునకు పవన్ ఒక కారణమయితే, జనసేన క్యాడర్ మరో కారణమని, ఎవరైనా తామే పవన్ విజయానికి కారణమని భావిస్తే వారి ఖర్మ అని చేసిన వ్యాఖ్యలు వర్మతో పాటు టీడీపీ స్థానిక నేతల్లో గుసగుసలు దిగినట్లయింది. దీంతో పాటు అదే సభలో పవన్ కళ్యాణ్ కూడా టీడీపీని అధికారంలోకి తెచ్చామని చెప్పి మరింత వివాదానికి తావిచ్చారు. అప్పటి నుంచి పిఠాపురం నియోజకవర్గంలో ఇటు టీడీపీ, అటు జనసేన నేతలు, క్యాడర్ మధ్య పొసగడం లేదన్నది యదార్థం. కానీ రెండు పార్టీల అగ్రనేతలు పిఠాపురం లో జరుగుతున్నవిషయాలను పట్టించుకోకపోవడంతో రోజురోజుకూ ముదురుతున్నాయి. తాజాగా పిఠాపురం జనసేన ఇన్ ఛార్జి మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని టీడీపీ క్యాడర్ అడ్డుకుంది. నియోజకవర్గంలో ఆర్వో ప్లాంట్ ప్రారంభం సందర్భంగా ఇరు పార్టీల కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. తమ నేత వర్మకు ఈ కార్యక్రమానికి ఆహ్వానం అందకపోవడం వల్లనే టీడీపీ శ్రేణులు బరస్ట్ అయ్యారంటున్నారు. ఇలా పిఠాపురంలో రెండు పార్టీల మధ్య పచ్చ గడ్డి వేస్తే భగ్గుమంటుంది. కానీ పవన్ కళ్యాణ్ మాత్రం విభేదాలను మాపి ప్రయత్నం చేయకపోవడం టీడీపీ నేతలకు మరింత ఆగ్రహాన్ని తెప్పిస్తుంది. ఇంత జరుగుతున్నా తమ పార్టీ నేతలకు, క్యాడర్ కు సర్దిచెప్పాల్సిన పవన్ మౌనం పాటించడం వెనక వర్మను సైడ్ చేయాలన్న లక్ష్యమే కనపిస్తుందన్న అభిప్రాయం పిఠాపురం టీడీపీ నేతల్లో మరింత బలపడుతుంది. మరి ఈ వివాదం ఎటు దారి తీస్తుందన్నది చూడాలి.

వరుస సమీక్షలు

పిఠాపురం నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేయాలని, మౌలిక వసతుల కల్పన విషయంలో చురుగ్గా వ్యవహరించాలని అధికారులకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దిశానిర్దేశం చేశారు.



పిఠాపురం నియోజక వర్గంలో ఉప ముఖ్యమంత్రి కార్యాలయ అధికారులు, పిఠాపురం అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (పాడా) డైరెక్టర్ పర్యటించి అభివృద్ధి పనులపై సమీక్షించారు. తమ పర్యటన వివరాలను ఉప ముఖ్యమంత్రికి తెలియచేశారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో చేపడుతున్న రహదారి పనులు, ఉపాధి హామీ కార్యక్రమాల అమలుపై పురోగతి నివేదికలు సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. నియోజకవర్గంలోని గ్రామాలు, పిఠాపురం మున్సిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీల్లో తాగు నీటి సరఫరాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు. ఈ వేసవి సమయంలో నీటి సరఫరాకు ఎలాంటి అంతరాయాలు ఉండకూడదని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్స్ దగ్గర తనిఖీలు చేయాలన్నారు. నియోజకవర్గం అభివృద్ధికి వివిధ పథకాల ద్వారా నిధులు సమకూరుస్తున్నాము. వాటిని సద్వినియోగం చేసి ప్రజలకు మేలు చేసే బాధ్యత అధికార యంత్రాంగంపై ఉందని పవన్ తెలిపారు. అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలి. ప్రతి వారం ఈ పనులపై సమీక్ష చేపడతాను. అధికారులు క్షేత్ర స్థాయి పురోగతిని నిశితంగా పరిశీలించాలి. పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయబోతున్నామన్నారు. తన కార్యాలయ దృష్టికి వచ్చిన సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ పని చేస్తోందని.. విద్యుత్ అంతరాయ సమస్య ఉందని తెలియగానే టిడ్కో గృహాల దగ్గర రూ.3 కోట్లతో 5 ఎం.వి.ఎ సామర్థ్యంతో కొత్త సబ్ స్టేషన్ పనులు చేపట్టామన్నారు. అమృత్ 2.0 ద్వారా పిఠాపురం పట్టణంలో తాగు నీటి సమస్యలు పరిష్కరించేందుకు ఇప్పటికే పురపాలక శాఖ అధికారులతో సమీక్ష చేశామని పిఠాపురం ? ఉప్పాడ రైల్వే గేటు వద్ద ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపగలిగామన్నారు. రూ.59.7 కోట్లు నిధులు మంజూరయ్యాయి. ఉపాధి హామీ పథకంలో రూ.40.2 కోట్లతో 444 రోడ్డు పనులు చేపట్టాము. అదే విధంగా 431 గోకులాలు పిఠాపురం నియోజకవర్గానికి ఇచ్చాము. పిఠాపురంలో ప్రభుత్వ ఆసుపత్రిని సి.హెచ్.సి. నుంచి ఏరియా ఆసుపత్రి స్థాయికి పెంచాము. అందుకు అనుగుణంగా రూ.38.32 కోట్లు నిధులు వచ్చాయి. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంపై ప్రత్యేక శ్రద్ధ ఏ విధంగా చూపుతుందో తెలిపేందుకు ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన నిధులు సమకూరుస్తోంది. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు మార్గదర్శకత్వంలో వాటిని సద్వినియోగపరుస్తున్నాము. ఈ క్రమంలో అధికారులు, ఉద్యోగులు సానుకూల దృక్పథంతో పని చేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు.నియోజకవర్గంలో శాంతిభద్రతల అంశంపై ప్రత్యేక సూచనలు చేశారు. పిఠాపురం నియోజక వర్గ పరిధిలో పోలీసింగ్ వ్యవహారంపై పత్రికల్లో వచ్చిన కథనాలను ఉటంకిస్తూ, నాలుగు పోలీస్ స్టేషన్లలో ఉన్న పరిస్థితిపై ఇంటెలిజెన్స్ నివేదిక తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అవినీతికి పాల్పడుతున్న పోలీసు అధికారుల మూలంగా శాఖ చులకన అవుతోందన్నారు. ప్రజలను ఇబ్బందిపెట్టే నేరస్థులనే కాదు, వారికి అండగా ఉండే నాయకులను, పోలీసులను కూడా ఉపేక్షించకూడదన్నారు. ఈ దృష్టికి వచ్చిన కొన్ని అంశాలను వివరించి వాటిని సత్వరమే జిల్లా పోలీసు అధికారులకు తెలియచేయాలని తన కార్యాలయ అధికారులను ఆదేశించారు.

## పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ధికి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

దానిలో భాగంగా సోలార్,విండ్ విద్యుత్ ఉత్పత్తి, గ్రీన్ హైడ్రోజన్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించి పలు ప్రాజెక్టులు నెలకొల్పేందుకు కృషి చేస్తున్నట్టు సిఎస్ వివరించారు. ఇటీవల విశాఖపట్నం సమీపంలో ఎన్టిపిసి, ఎన్ఆర్ఇడిసిఎపి జెవి లచే ఇంటిగ్రేటెడ్ గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి ప్రాజెక్టుకు ప్రధానమంత్రి నరేంద్ర మోడి వారి చేతుల మీదగా శంకుస్థాపన చేసుకోవడం జరిగిందని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి వివరించారు. అలాగే కాకినాడలో గ్రీన్కో గ్రూప్ చే గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి %& ఎలక్ట్రోలైజర్ తయారీ, ఎపి జెన్కో సొంతంగా కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ తో జేవీ ద్వారా 6,000 ఎం.డబ్ల్యు సామర్ధ్యానికి మించి పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు, ఇతర పునరుత్పాదక విద్యుత్ ప్రాజెక్టులు అభివృద్ధిలో ఉన్నాయని సిఎస్ విజయానంద్ నీతి ఆయోగ్ బృందానికి తెలిపారు. ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వానికి నీతి ఆయోగ్ అందిస్తున్న సేవలు, ఆ రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది.ఇంధన పరివర్తన ప్రణాళిక కింద మహారాష్ట్ర ప్రభుత్వం ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రణాళిక కింద నికర సున్నా లక్ష్య సాధనకు తీసుకుంటున్న చర్యలను నీతి ఆయోగ్ బృందం సిఎస్ కు వివరించింది. ఖర్చు-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో ఆంధ్రప్రదేశ్‌కు ఉన్న అవకాశాలను అందుకు మద్దతు ఇవ్వడానికి ?నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. అదే విధంగా 2047 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నెట్ జీరో లక్ష్య సాధనకు చేరుకోవడానికి, వ్యయ-సమర్థవంతమైన ఇంధన పరివర్తనను సాధించడంలో రాష్ట్రానికి పూర్తి మద్దతు ఇచ్చేందుకు సంబంధించి నీతి ఆయోగ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందం(ఎంఓయు)?కుదుర్చుకునేందుకు నీతి ఆయోగ్ ముందుకు వచ్చింది. ఈ సమావేశంలో సిఎండి ఎపి ఇపిడిసిఎల్ ఐ పృథ్వీతేజ్, సిఎండి ఎస్పిడిసిఎల్ కె.సంతోషరావు, సిఎండి సిపిడిసిఎల్ ఎవి భాస్కర్ లతో పాటు నీతి ఆయోగ్ ప్రతినిధి బృందం అన్న భరద్వాజ్, శిరీష్ సాంభే, సుశ్రుత్ హెల్వాత్కర్, దీపక్ బవారీ,రోన్ని ఖన్నా, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన మిమ్మల్ని చూసి గర్వపడుతున్నా'

-మొదటిపేజీ తరువాయి

ధైర్యంగా నిలబడి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించుకున్నారు. బెదిరింపులకు, విశ్వసనీయతకు పట్టం కడుతూ ప్రజాస్వామ్య స్ఫూర్తిని నిలబెట్టిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, నాయకులను చూసి గర్వపడుతున్నాను. క్లిష్ట సమయంలో మీరు చూపించిన ధైర్యం పార్టీకి మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ ఎన్నికలను సమన్వయ పరుస్తూ గెలుపునకు బాటలు వేసిన వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలు, జిల్లా అధ్యక్షులు, రీజినల్ కో-ఆర్డినేటర్లు మరియు పార్టీ కేంద్ర కార్యాలయ సిబ్బంది అందర్నీ అభినందిస్తున్నాను. పార్టీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎల్లప్పుడూ వెన్నుముకలా నిలుస్తున్న కార్యకర్తలకు నా హ్యాట్సాఫ్' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు.

## ఏపీలో నామినేటెడ్ పదవుల జాతర

-మొదటిపేజీ తరువాయి

ఇక, అభ్యర్థుల ఎంపికకు ప్రజాభిప్రాయ సేకరణ సైతం చేయనుంది. ప్రకటించిన 47 ఏఎంసీ ఛైర్మన్ల పదవుల్లో 37 టీడీపీ, 8 జనసేన, 2 బీజేపీ నాయకులకు దక్కాయి. టీడీపీ త్వరలోనే మిగిలిన మార్కెట్ కమిటీల ఛైర్మన్లను ప్రకటించనుంది. టీడీపీ గత ఏడాది సెప్టెంబరులో నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. మహానాడు కంతా అన్ని పదవులు భర్తీ చేయాలని తెలుగు దేశం పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. ఈ క్రమంలో టీడీపీ నుంచి పెద్ద సంఖ్యలో ఆశావాహులు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఏకంగా 60 వేలకు పైగా దరఖాస్తులు వచ్చాయి. తొలి జాబితాలో 20 కార్పొరేషన్ల చైర్మన్లతోపాటు మొత్తం 99 మందికి అవకాశం కల్పించారు. రెండో జాబితాలో మొత్తం 59 మందికి అవకాశం కల్పించారు.

## ఇలా అయితే ఎలా..

## తమ్ముళ్ల మథనం

విజయవాడ : నాటి ప్రభుత్వంలో వైఎస్ జగన్ నా ఎస్.సిలు, నా బీసీలు, నాఎస్టీలంటూ ప్రతి చోట నినాదాలు చేసేవారు. పేదరికంతో సంబంధం లేకుండా జగన్ నాడు తీసుకున్న కొన్ని నిర్ణయాలతో మిగిలిన వర్గాలు దూరమయ్యాయి. ప్రధానంగా రెడ్డి సామాజికవర్గంతో పాటు అగ్రకులాలన్నీ దూరం కాగా, నా ఎస్సీ, నా ఎస్టీ, నా బీసీలన్నవారు కూడా జగన్ కు చేరువ కాలేదు. ఫలితంగా మొన్నటి ఎన్నికల్లో జగన్ దారుణంగా ఓడిపోయారన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. అన్ని వర్గాలను కలుపుకుని పోతూ, పేదరికంలో కులాలు, మతాలు చూడకుండా ఉండాలన్నది అందరి ఆలోచన. అలా చేయకపోబట్టే జగన్ తాను ఎన్ని సంక్షేమ పథకాలను అమలు చేసినా గెలుపును అందుకోలేకపోయారు. ఇప్పుడు చంద్రబాబు నాయుడు కూడా అదే తరహా రాజకీయాలు చేయడమేంటని టీడీపీలోని సోషల్ మీడియాలోనే ప్రశ్నిస్తున్నారు. చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయాలతో కొన్ని వర్గాలు దూరమయ్యే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి. సోషల్ మీడియాలో కూడా తెలుగుదేశం పార్టీకి చెందిన కార్యకర్తలు, నేతలు కూడా చంద్రబాబు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ పోస్టులు పెడుతున్నారంటే అందుకు జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెబుతున్నారు. లేకుంటే జగన్ కు పట్టిన గతే టీడీపీకి కూడా పడుతుందని తెలుగు తమ్ముళ్లు హెచ్చరిస్తున్నారు. అందుకే ఆచితూచి నిర్ణయాలు తీసుకోవాలంటూ చంద్రబాబుకు పరోక్షంగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఒక పోస్టింగ్ ఇలా కనపడుతుంది. "చంద్రబాబు చేసే పనులు ఇట్లాగే ఉంటాయి పవర్ హ్యాండ్ లూమ్ కి ఉచిత విద్యుత్ ఇవ్వచ్చు. కానీ చం నేతన్న ఇళ్లకు కూడా ఉచితంగా విద్యుత్తు ఇస్తానంటున్నారు. వాళ్ల ఓట్లు ఒక నాలుగు లక్షలు ఉంటాయి వీళ్లకిస్తే మిగతా బీసీ కులాలు కోటి పైన ఓట్లు పోగొట్టుకుంటారు. హ్యూమన్ సైకాలజీ చదివి రాజకీయాల్లోకి రావాలి. ఆ వర్గం నాలుగు ఐదు లక్షలు ఓట్లలో మనకు ఒక 65% పడి ఉంటే జగన్ కు 35% పడి ఉంటాయి . చంద్రబాబు ఇప్పుడు ఉచిత విద్యుత్ ఇస్తానంటున్నాడు. ఇక్కడి ఆయన ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఒక ఫైవ్ పర్సెంట్ మారుతాయి అంటే ఒక 25 వేల ఓట్లు మారుతాయి కానీ 30 నుంచి 40 లక్షల కోట్లు యాంటీ అవుతాయి. ఈ చిన్న లాజిక్ మర్చిపోతే ఎట్లా?" అని ప్రశ్నించారు. "మా ఊళ్లో కరుడుగట్టిన వైసిపి వాడికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చారు. అతనికి పని చేసి పెట్టారని 100 మంది కార్యకర్తలు యాంటీ అయిపోయారు" అంటూ పోస్టు వైరల్ గా మారింది.

## సజ్జల రామకృష్ణారెడ్డి, భార్గవరెడ్డిలకు ముందస్తు బెయిల్

విజయవాడ : సజ్జల రామకృష్ణారెడ్డి,ఆయన కుమారుడు సజ్జల భార్గవరెడ్డి ముందస్తు బెయిల్ పొందారు. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఇటీవల పోసాని కృష్ణమురళిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రైల్వే కోడూరు పోలీసులకు తను మాట్లాడిన మాటలు, ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై ఉపయోగించిన భాష అంతా సజ్జల రామకృష్ణారెడ్డి, ఆయన కుమారుడు భార్గవ్ రెడ్డి ప్రోద్బలం వల్లనే మాట్లాడానని నేరం అంగీకరిస్తూ వాంగ్మూలం ఇచ్చారు. దీంతో తమనూ అరెస్టు చేసే అవకాశం ఉందని భావించి వీరిద్దరూ కోర్టును ఆశ్రయించారు. తమకు ముందస్తు బెయిల్ మంజూరు చెయ్యాలని కోరారు. వారి పిటిషన్ ను విచారించిన హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెలో నమోదు చేసిన కేసులో అరెస్ట్ చేస్తారన్న ఆందోళన ఉందని వారు కోర్టులో వాదించారు. తాము అమాయకులమని, తమను అనవసరంగా ఈ కేసులో ఇరికిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోసాని తమ పేర్లను వాంగ్మూలంలో చెప్పారని, అది తప్ప ఇందులో తమ పాత్ర ఉందని చెప్పేందుకు ఎలాంటి ఆధారాలు లేవని కోర్టు దృష్టికితీసుకెళ్లారు. రాజకీయ ప్రతీకారంతో తప్పుడు కేసులో ఇరికించేందుకు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. గుంటూరు జిల్లాలో, పులివెందులలో తమకు శాశ్వత నివాసాలు ఉన్నాయని, తప్పించుకుపోయే ప్రశ్నే లేదని, అవసరమైనప్పుడు దర్యాప్తు అధికారి ముందు హాజరవుతామని అన్నారు. కాబట్టి తమను ఈ కేసులో అరెస్ట్ చేయకుండా ముందస్తు బెయిలు మంజూరు చేయాలని కోర్టులో కోరారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.